ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
5-4-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 64, పేజీలు : 10+4 వెల : 6.50

పెళ్లికానుకలో హోమ్ థియేటర్ బాంబు..
## వరుడు సహా ఇద్దరు మృతి
5లో
## ఇంగ్లీషు మాట్లాడితే రూ.89 లక్షల జరిమానా



మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యాల్ వాంగ్చుక్

# భారత్ భూటాన్ మధ్య పరస్పర ఆర్థిక సహకారం

## ప్రధాని మోడీతో వాంగ్చుక్ భేటీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** భారత్‌లో రెండురోజుల పర్యటనకు వచ్చిన భూటాన్‌రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యాల్ వాంగ్చుక్ ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. విభిన్న రంగాల్లో ఆర్థిక పరస్పరసహకారం కూడా పెంపొందించుకునేందుకు ఈ భేటీలో చర్చలు జరిగాయి. థింపుప్రాంతంలో చైనా తన పరిధిని విస్తరించు కోవడంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో భూటాన్‌రాజు రెండురోజుల భారత్ పర్యటన ఇపుడు ప్రాధాన్యతను సంతరించుకుంది. లోటే త్సేరింగ్ ఇటీవల డోక్లామ్ ట్రైజంక్షన్‌పై చేసిన వ్యాఖ్యలు కొంత వివాదాస్పదంగా మారిన సంగతితెలిసిందే. హిమాలయదేశంగా చెపుతున్న భూటాన్ ఇపుడు చైనాకు చేరువ అవుతున్నట్లుగా ఈ వ్యాఖ్యలు ఉన్నాయి. అయితే పైకి మాత్రం సరిహద్దు వివాదంపై తమ ≫2

# సాగుకు మరింత సాయం



## సేంద్రియ విధానాలకు ప్రోత్సాహం
## వ్యవసాయ అనుబంధ రంగాల్లో విప్లవాత్మక మార్పులు
## సహకార సంఘాల ద్వారా వ్యవసాయ పరికరాల కొనుగోలు: సీఎం జగన్

**విజయవాడ, ఏప్రిల్4 ,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వానికి కీలక ఆధాయ వనరుగా వ్యవసాయరంగం ఉందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వ్యవసాయరంగంలో విప్లవాత్మక ఫలితాలను సాధించాలన్నదే ప్రభుత్వ కీలక ఉద్దేశమని తెలిపారు.సాగు విధానాల్లో సేంద్రీయ పద్ధతులను ప్రోత్సహిస్తునే, యాంత్రిక సాగు పద్ధతులకు సహకారిస్తాన్నారు.రైతు భరోసా కేంద్రాల పరిధిలో వైఎస్సార్ యంత్రసేవ కింద ఇస్తున్న పరికరాలు,యంత్రాలు అన్ని కుడా రైతులకు అందుబాటులో ఉంచామన్నారు.రైతులకు దేశచరిత్రలో ఎన్నడులేని రీతిలో అనేక ప్రోత్సహకాలను,పథకాలను, సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయాన్ని రైతులకు అత్యంత లాభసాటి మార్చాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.సాగువిధానాల్లోను రైతులకు అవసరమైన సాంకేతిక, యాంత్రీక సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. సేంద్రీయ వ్యవసాయ విధానాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామన్నారు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ వ్యవసాయ ఉత్పత్తులను సాధించే దిశలో నూతన సాగుపద్ధతులను ప్రోత్సహిస్తామన్నారు.ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు ఆర్థిక సహకారంతో ఈ సంఘాలు పరికరాలను సమకూర్చుకునే వెసులుబాటు కలిపించామన్నారు.ఈ సదుపాయానికి సంబంధించిన మార్గదర్శకాలను రైతులకు వివరించే బాధ్యతలను క్షేత్రస్థాయి నుంచి అధికారులు బాధ్యతగా స్వీకరించాలన్నారు,రైతులకు యాంత్రీకరణకు సంబంధించి రైతులకు వ్యవసాయ పరికరాల కోసం కనిష్టంగా రూ.12 లక్షల నుంచి రూ.15లక్షలు,గరిష్టంగా రూ.1.20 కోట్లు నుంచి రూ. 1,30కోట్లును ఆప్కాబ్ రుణంగా మంజూరు చేస్తారు. గ్రూపులకు పరికరాలను సరఫరా చేసిన తరువాతనే, ఉత్పత్తిదారులకు రాయితీ మొత్తాలను ప్రభుత్వం జమచేస్తుంది.యంత్రిక పరికరాలను రాయితీపై పొందిన సంఘాలు,కస్టమ్ హైరింగ్ సెంటరును ఏర్పాటు చేసుకుని అక్కడి ఇతర రైతులకు ఆ పరికరాలను అద్దెకు ఇచ్చుకోవచ్చు,ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ఈ రైతు ప్రయోజిత సదుపాయంపై అధికారులకు మరి కొన్ని మార్గదర్శకాలను సీఎం జగన్ కీలక ఆదేశాలు జారీ చేసారు.వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను ప్రోత్సహించాలన్నారు.ఆ దిశలో అవస రమైన చేయూతను రైతులకు ప్రభుత్వం అందిస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు.వ్యవసాయంలో సెంద్రీయ విధానాలను ప్రోత్స హిస్తునే,ఆధునీకంగా వచ్చిన యంత్రాలను వినియోగిస్తామన్నారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు చేపడుతున్న క్రమంలో సాగుపద్ధతులకు సంబంధించి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు..ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వలన ఆయా వ్యవసాయ ఉపకరణ పనిముట్లను సహకార సంఘాల ద్వారా రైతులకు అందుబాటులోకి వస్తాయనే అంశంపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగించాలన్నారు.గత ప్రభుత్వాలు వ్యవసాయ పని ముట్లుకు సంబంధించి ఎటువంటి విధానాలు అవలంబిం చాయో, ఇప్పుడు మనం ఎలాంటి వెసులుబాటు కల్పించామో రైతులకు తెలియవలసి ఉందన్నారు.పంటలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాతావరణం ఎలా ఉంటుందని తెలియజెప్పే పరిస్థితులు ఏర్పడతాయన్నారు.వీటన్నింటి మీద నిరంతరం సమాచారం ఇచ్చే కార్యక్రమం ఈ చానెల్ అన్నారు. రాబోయే రోజుల్లో ఆర్బీకె కేంద్రాలను విప్లవాత్మకంగా రైతులకు ఇంకా దగ్గరగా, ఇంకా ఎక్కువగా ఉపయోగపడే విధంగా తీసుకుని వచ్చే ప్రక్రియలో భాగంగా అడుగులు ≫2

# లెక్కతప్పని 'సంక్షేమం'

## ముందుగా ప్రకటించినట్లే పథకాలు అమలు
## 2023-24 సంక్షేమ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సిఎం

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ఎక్కడా లేని విధంగా ముందుగానే ఫలనా నెలలో సంక్షేమ పథకాల లబ్దిని అందిస్తామని ప్రకటించి అమలు చేస్తున్న ఘనత ఆంధ్రప్రదేశ్‌కే దక్కిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఆయన సమాచార శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ(వేణు),సమాచార,పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్ రెడ్డితో కలిసి జగనన్న ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్ 2023-24ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత మన ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత 45 నెలల్లోనే సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ది (డీబీటీ,నాన్ డీబీటీ) రూ.2,96,148.09 కోట్లు అన్నారు.నెలలవారిగా ప్రభుత్వం అందజేయనున్న సంక్షేమ పథకాల వివరాలను సంక్షేమ క్యాలెండరులో పొందుపర్చటం జరిగిందన్నారు.ఏప్రిల్2023లో జగనన్న వసతి దీవెన,వైఎస్సార్ ఈబీసీ నేస్తం,మే2023లో వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ మొదటి విడుదల నిధుల విడుదల, ఉచిత పంటల బీమా, జగనన్న విద్యాదీవెన(మొదటివిడుత), వైఎస్సాఆర్ కల్యాణమస్తు, షాదీతోపా(మొదటి త్రైమాసికం), వైఎస్సార్ మత్సకార భరోసా, జూన్‌లో 2023లో జగనన్న విద్యాకానుక, జగనన్న అమ్మఒడి, వైఎస్సార్ లా నేస్తం(మొదటి విడుత), వివిధ సంక్షేమ పథకాల పరిధిలో మిగిలి పోయిన ప్రయోజనదారులకు లబ్ధి అందజేస్తారు.జూల్2023లో జగనన్న విదేశీవిద్యాదీవెన(మొదటి విడుత), వైఎస్సార్ నేతన్న నేస్తం,ఎంఎస్ఎంఈ ప్రోత్సహకాలు, జగనన్న తోడు(మొదటి విడుత),వైఎస్సార్ సున్నా వడ్డీచ, వైఎస్సార్ షాదీతోపా(రెండవ త్రైమాసికం) అందజేస్తారు.ఆగస్టు2023లో జగనన్న విద్యాదీవెన(రెండో విడుత), వైఎస్సార్ కాపు నేస్తం,వైఎస్సార్ వాహనమిత్ర, సెప్టెం బరు 2023లో వైఎస్సార్‌చేయూత. అక్టోబరు 2023లో వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్(రెండవ విడత),జగనన్న వసతిదీవెన(మొదటి విడుత), నవంబరు2023లో వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు,కల్యాణమస్తు- షాదీతోపా(మూడవ త్రైమాసికం),జగనన్న విద్యాదీవెన అందజేస్తారు. డిసెంబరులోజగనన్న విదేశీ దీవెన(రెండవ విడుత), జగనన్న చేదోడు,ఆయా సంక్షేమ పథకాల్లో మిగిలి పోయినలబ్దిదారులకు ఆయా మొత్తాలు డిబిటీ ద్వారా చెల్లింపు చేస్తారు.జనవరి ≫2



మంగళవారం సంక్షేమ క్యాలెండరును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్, మంత్రి వేణుగోపాలకృష్ణ, సమాచారశాఖ కమిషనర్ విజయకుమార్



# ట్రంప్ అరెస్టు

## పోర్న్‌స్టార్‌కు చెల్లింపుల కేసులో చిక్కుకొన్న అమెరికా మాజీ అధ్యక్షుడు
## న్యూయార్క్‌కోర్టు ఆవరణలోనే అదుపులోకి తీసుకొన్న పోలీసులు

**న్యూయార్క్, ఏప్రిల్ 4:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌జేమ్స్ ట్రంప్ మంగళవారం వ్యూహాత్మకంగా కోర్టులో లొంగిపోయారు. పోర్న్‌స్టార్ కేసులో లంచం ఇచ్చి ఎన్నికల్లో తనకు ప్రతికూల ప్రచారం లేకుండా చేసుకోవ ≫2



మంగళవారం విద్యుత్ కాంతులతో మెరిసి పోతున్న ఒంటిమిట్ట కోదండరామాలయం

# సీతారాముల కల్యాణం నేడే

## కనీవిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు
## విద్యుత్‌కాంతుల్లో మెరిసిపోతున్న కోదండరామాలయం

**ఒంటిమిట్ట, ఏప్రిల్4ప్రభాతవార్త:** ఒంటిమిట్ట కోదండరాముని కల్యాణనికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారంరాత్రి సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఆలయ పురవీదులు, కల్యాణ వేదిక చూస్తే వైకుంఠమే ఒంటిమిట్టకు దిగి వచ్చిందా అని అనిపిస్తోంది. ఈ ఏడాది ఆలయాన్ని అన్నిరకాలుగా అలంకరించారు.ఆలయంలోవివిధరకాలపూలతో సుందరంగా అలంకరించారు. ≫2

# అమృత్‌భారత్ కింద 72 రైల్వే స్టేషన్ల అభివృద్ధి

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అమృత్‌భారత్ పథకం కింద 72 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది.ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 1275 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తుండగా అందులో 72 ఏపీలో ఉన్నాయన్నారు. ఇప్పటికే వీటిలో 53 రైల్వేస్టేషనుల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఏపీలో వివిధ రైల్వే ప్రాజెక్టులపై రాజ్యసభలో బిజెపి ఎంపీ జివిఎల్ నరసింహరావు పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు రైల్వేశాఖమంత్రి అశ్విని ≫2

# మహిళలపై సైకో దాడి

## ఓ మహిళ మృతి
## ప్రాణాపాయ స్థితిలో మరో మహిళ

**అమలాపురం బ్యూరో, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలోని ఎఎంజి కాలనీలో ఒక ఉన్మాది ఇద్దరు మహిళలపై దాడి చెయ్యడంతో మన్నే శ్రీదేవి (28) అనేమహిళ అక్కడికక్కడే మృతిచెందగా కమ్మిడి వెంకటరమణ (45)అనే మహిళ తీవ్రగాయాలు పాలవ్వడంతో అమలాపురం ఏరియా ఆసు ≫2

# బిజెపితో కలిసి నడకకు సిద్ధమే

## మా విధానంపై ఆపార్టీ ఆలోచించుకోవాలి: పవన్
## ఢిల్లీలో కొనసాగుతున్న జనసేన అధినేత పర్యటన
## ఇద్దరు కేంద్రమంత్రులు, బిజెపి చీఫ్ నడ్డాతో భేటీ



మంగళవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్

**విజయవాడ,ఏప్రిల్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వైకాంగ్రెస్ పార్టీ విముక్త ప్రభుత్వం రావాలని కోరు కుంటున్నట్లు జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు.ఈ విషయంలో తమ స్ట్రాటజీ బిజెపి నేతలకు తెలిపామన్నారు.వారితో కలిసి నడవటానికి సిద్ధంగా ఉన్నాం, అయితే మా ఆలోచన విధానంపై ఆ పార్టీ చర్చించుకోవాలన్నారు.అధికార సాధన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. గత రెండు రోజులుగా బిజెపితో తమ చర్చలు భవిష్యత్తులో మంచి ఫలితాలను ఇస్తాయని భావిస్తున్నామన్నారు. తమ పార్టీ విధానాలపై ఆ పార్టీకి ఇంకా స్పష్టత రావాల్సి ఉందన్నారు. జనసేన పార్టీ వ్యవస్థాపకుడు, ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జీ నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఢిల్లీలో మంగళవారం రెండవరోజు పర్యటించారు.ఇప్పటికే ఆయన ఆంధ్రప్రదేశ్ బిజెపి వ్యవహారాల ఇన్‌చార్జ్జీ మురలీధరన్‌తోను, కేంద్రజలశక్తిశాఖమంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌ను కలు సు కున్నారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులపై వారితో పవన్ కల్యాణ్,నాదెండ్ల చర్చించినట్లు ≫2

# ఇది ట్రైలర్.. అసలు సినిమా త్వరలో

## జగన్ నాలుగేళ్లలో ప్రాజెక్టులకు ఖర్చు చేసింది 2700 కోట్లు మాత్రమే: అనంత బహిరంగ సభలో లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో :** మేము యువగళం పాదయాత్ర ప్రారంభించకముందు జగన్మోహన్‌రెడ్డి పొగరు పీక్స్‌లో ఉంది. పోటుగాడిలా యాత్రను అడ్డుకోవడానికి వచ్చారు. నేను అప్పుడే చెప్పా.. సాగనిస్తే పాదయాత్ర అడ్డుకుంటే దండయాత్ర అని అయినా వినలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూత్ కొట్టిన దెబ్బకు వైఎస్ జగన్ అహంకారం తగ్గిందని, అయ్యా మీ సీట్లు మీకే అని..నన్ను ఒంటరి చేసి పోకండని ఎమ్మెల్యేలను బ్రతిమిలాడుతున్నారు. ఇది ట్రైలర్ మాత్రమేనని అసలు సినిమా రాబోయే రోజుల్లో చూపిస్తామని టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి, యువనేత నారా లోకేష్ నిప్పులు చెరిగారు. మంగళవారం అనంతపురం నగరంలోని విజయనగర్ లా కాలేజీ వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడారు. టీడీపీ అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ ప్రభాకంచౌదరి ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో టీడీపీనేతలు కాలవ శ్రీనివాసులు, బిటి నాయుడు, ఉన్నం హనుమంతరాయచౌదరి, ఉమా మహేశ్వర నాయుడు,భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు జగన్ వేరు..తరువాత జగన్ వేరన్నారు. అన్ని రంగాల్లో సీఎం జగన్ ఫెయిల్ అయ్యారని, అప్పులు, గంజాయిసాగు, పెట్రోల్ డీజిల్‌ధరలు పెంచడంలో నెంబర్ వన్ అయ్యాడని ఆయన విమర్శించారు.



మంగళవారం ప్రభాకర్‌చౌదరితో కలిసి సభకు హాజరైన జనంతో సెల్ఫీ తీసుకుంటున్న నారా లోకేష్

వైసీపీ పాలనలో రైతులు పండించిన పంటలకు ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు కానీ గంజాయి పంటకు మాత్రం గిట్టుబాటు ధర ఇస్తున్నారన్నారు. రాయలసీమ రైతులకు టీడీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం మిగిలిన వారికి 90 శాతం సబ్సిడితో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. జగన్ సీఎం అయిన తర్వాత దానికి కూడా ఎగనామం పెట్టారని విమర్శించారు. హంద్రీనీవా గాలేరు నగరి తదితర ప్రాజెక్టులకు రాయలసీమలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 11వేల కోట్లు ఖర్చు చేస్తే సీఎం జగన్ నాలుగేళ్లలో ఖర్చు చేసింది 2700 కోట్లు మాత్రమేనని ఆయన విమర్శించారు. అన్నమయ్య ప్రాజెక్టుకు గేట్లు మరమ్మత్తు కూడా మర్చి పోయారని, దీంతో ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయి 61 మంది చనిపోయారని ఆయన విమర్శించారు.రైతులను ఆదుకోకపోగా ఇప్పుడు వ్యవసాయ విద్యుత్‌కనెక్షన్లకు మీటర్లు పెడతానని ప్రభుత్వం చెబుతోంది. రాయలసీమలో వెయ్యి అడుగుల వరకు బోర్లు వేస్తే.. నీళ్లు రాని పరిస్థితి నెలకొంది. మరి కరెంటు బిల్లుఎంత వస్తుందో మీరే ఆలోచించండి.ఈపరిస్థితుల్లో వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు బిగిస్తే రాయలసీమ రైతులకు ఉరితాళ్లుఅవుతాయని ఆయన విమర్శించారు. **యువత ఆశయాలను గాలిలో కలిపారు:** రాష్ట్రంలో ≫2

# 7నుంచి 20 దాకా 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు.వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన మంత్రులు మెరుగు నాగార్జున, చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణలతో కలిసి 'జగనన్నే మా భవిష్యత్తు' పోస్టరును ఆవి ≫2



మంగళవారం న్యూఢిల్లీలో మహావీర్ జయంతి ఉత్సవాలకు హాజరైన ప్రతినిధులతో కేంద్రమంత్రి అనురాగ్‌సింగ్

# లెక్క తప్పని 'సంక్షేమం'

>> 2024లో వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్(మూడవ విడత),వైఎస్సార్ ఆసరా, జగనన్నతోడు(రెండో విడత),లానేస్తం(రెండవ విడత),రూ.3000లకు పెంచిన పెన్షన్ల పంపిణీ ప్రారంభం కార్యక్రమాలుంటాయి.ఫిబ్రవరి2024లో జగనన్న విద్యా దీవెన(నాల్గవ విడత),కళ్యాణమస్తు - షాదీతోఫా(నాలుగవ త్రైమాసికం),మార్చి2024లో జగనన్న వసతి దీవెన(రెండవ విడత),ఎంఎస్‌ఎంఈలకు ప్రోత్సాహకాలు అందజేస్తారు. నిర్దేశిత నెలల్లో ఆయా సంక్షేమ కార్యక్రమాల లబ్ధి అర్హత కలిగిన వారికి అందుతుందని సీఎం జగన్ తెలిపారు. **ఇంటింటికి వెళ్లి సంక్షేమ కార్యక్రమాలు వివరించాలి:** రీజనల్ కోఆర్డినేటర్లు ప్రభుత్వ సంక్షేమాన్ని ఇంటింటికి వెళ్ళి సంక్షేమ కార్యక్రమాలను వివరించే దిశలో పార్టీ క్యాడర్‌ను సర్వసన్నద్ధం కలిగి ఉండాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. రీజనల్ కోఆర్డినేటర్లు తమ నిర్దేశిత బాధ్యతలను నిర్వర్తించడమంటే పార్టీని బలోపేతం చేయడమన్నారు.గడప,గడపకు మన ప్రభుత్వాన్ని విజయవంతంగా అమలు చేయడం,ఆగస్టు మాసాంతానికి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసే విధంగా ఉండాలన్నారు.ఆయా నియోజకవర్గాల్లో ప్రజలను గుర్తించిన సమస్యలు పరిష్కరించడం కీలకంగా తీసుకోవాలన్నారు. గృహసారథులు, సచివాలయాలు కన్వీనర్లు,జోనల్ కన్వీనర్లతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. సంక్షేమాభివృద్ధి పథకాల ప్రయోజనాలు పూర్తి స్థాయిలో అందించాల్సిన అంశాన్ని పూర్తి దృష్టి పెట్టాలన్నారు.విపక్షాల విమర్శలను గట్టిగా తిప్పి కొట్టడం,వారు చేసే విష ప్రచారాలను అవాస్తవాల ప్రజలకు వివరించడం చేయాలన్నారు.కోఆర్డినేటర్లు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.

# మహిళలపై సైకో దాడి

>> పత్రికి తరలించారు. నెల్లూరుకి చెందిన మత్తులో ఉన్న ఒక ఉన్మాది ఎంజి కాలనీలోని ఒక ఇంట్లోకి చొరబడి ఇద్దరు మహిళలపై కత్తితో విచక్షణ రహితంగా దాడి చేయడంతో మన్నే శ్రీదేవి అక్కడికక్కడే మృతిచెందగా, మరో మహిళకు తీవ్రంగా గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన కమ్మిడి వెంకటరమణ అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. డిఎస్పి ఎం. మాధవరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందుతున్ని స్థానికులు పోలీసులకు అప్పగించారు. సంఘటన వివరాలు తెలిసిన వెంటనే రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు చేరుకుని మృతి చెందిన శ్రీదేవి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. సైకో గురించి దర్యాప్తు జరుగుతుందని పోలీసులు అన్ని విషయాలు వెల్లడిస్తారని మంత్రి చెప్పారు. అదేవిధంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటరమణను మంత్రి విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల , ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డి, మంత్రి తనయుడు శ్రీకాంత్, ఎమ్మెల్యే కురసాల సూర్యనారాయణరావు, మున్సిపల్ చైర్మన్ రెడ్డి, సత్యనాగేంద్రమణి, వైఎస్సార్‌సిపి నేతలు చెల్లుబోయిన శ్రీను, వంటెద్దు వెంకన్నాయుడు, సంసాని బులినాని, కౌన్సిలర్లు తదితరులు పరామర్శించారు.

# సాగుకు మరింత సాయం

>> ముందుకు వేస్తున్నామన్నారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా,మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు.రైతు పండించిన పంట అమ్ముకునే విషయంలో దళారుల ప్రమేయం,పంటలకు తగిన గిటుబాటు ధర రాకపోవడం,ప్రకృతి వైపరీత్యాలతో కలిగే పంట నష్టం అని ముఖ్యమంత్రి జగన్ వివరించారు.తమ ప్రభుత్వ పాలనలో రైతుసమస్యల పరిష్కారం కోసమే అధికంగా కృషిచేసామన్నారు. రాష్ట్రంలో 19.70లక్షల పంపుసెట్లు ఉండగా, వ్యవసాయానికి పగటి పూటే తొమ్మిదిగంటల పాటు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయడం ద్వారా రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గాలని ఏటా రూ.8,800 కోట్లు చొప్పున రెండేళ్ళలో దాదాపు 17,600 కోట్లు ఖర్చు చేసామన్నారు. ఫీడర్ల నాణ్యత కోసం రూ.1700కోట్లు ఖర్చు చేసామన్నారు.రైతుకు వ్యవసాయ తరుణాల్లో మూడు పర్యాయాలుగా అందిస్తున్న ఈ పెట్టుబడి సాయం వారికి 80శాతం వరకు ఉపయోగపడుతుందన్నారు. ఏడాదికి రైతు భరోసా- పీఎం కిసాన్ సమ్మాన్ కింద రైతులకు రూ.13,500లు అందజేస్తున్నామని తెలిపారు.గత రెండేళ్ళ కాలంలో ఈ పథకం కింద 51.29లక్షల మంది రైతులకు రూ.13,101కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.రూపాయి కడితే చాలు రైతులకు బీమా సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించి అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఈ- క్రాప్ డేటా నమోదు చేసుకునే సదుపాయం ఉందన్నారు. వైఎస్సార్ ఉచిత పంటల బీమా కింద ఇప్పటి వరకు 15.67లక్షల రైతులకు ఇంచుమించు మూడేళ్ళ కాలంలో రూ.1,968 కోట్లుకు పైగా బీమా పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు,సున్నా వడ్డీ పథకం కింద రైతులకు గతంలో చెల్లించిన బకాయిలుకాక,ఖరీఫ్‌కు సంబంధించి రూ.289కోట్లు ఇచ్చినట్లు తెలిపారు.ఇవి కాక ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే రైతులకు అండగా నిల్చేందుకు ప్రకృతి వైపరీత్యాల సహాయనిధి రూ.2వేల కోట్లు ధరల స్థిరీకరణ నిధికి రూ.3వేల కోట్లు కేటాయించడమే కాకుండా, కనీస మద్దతు ధరలేని పంటలకు కుడా గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామన్నారు.ఆ దిశలో అక్షరాల రూ. 4,761 కోట్లు ఖర్చు చేసి పలు పంటలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు.ఇది కాకుండా ధాన్యం కొనుగోలు కోసం రూ.18,344 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.పాడి ద్వారా రైతులు బాగుపడాలని చర్యలు తీసుకున్నామన్నారు. ఇందులో భాగంగా ఏపీ అమూల్ పాలవెల్లువ ద్వారా నాలుగు జిల్లాలల్లోని దాదాపు 600 గ్రామాల్లో పాలసేకరణ, ఒక్కో లీటరుపై పాడి రైతులకు దాదాపు రూ.7 లీటరుపై మార్కెట్ ధరకన్నా ఎక్కువ గిట్టుబాటు అవుతుందన్నారు.జగనన్న జీవన క్రాంతి పథకంలో 1.20లక్షల అక్కచెల్లెమ్మలకు చేయూతలో పాడి గేదేలు ఇస్తున్నామన్నారు.ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్తును రూ.1.50కే అందిస్తున్నామన్నారు. ఇందు కోసం ఏటా దాదాపు రూ.780 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనుబంధసేద్యపు పథకాలను ప్రోత్సహిస్తుందన్నారు.ఈ క్రమంలో వ్యవసాయానికి సాగునీటి అవసరాలకు అనుగుణంగా బోరు బావుల ఏర్పాటుకు పూర్తి సహకారాన్ని అందిస్తోందన్నారు. వ్యవసాయఉత్పత్తిదారుల సంఘాలు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 40శాతం రాయితీలపై వ్యవసాయ పరికరాలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందిదన్నారు. వ్యవసాయ పనిముట్లు విలువలో 10శాతం నిధులను ఆయా సహకార సంఘాలు సమకూర్చుకుంటే,బ్యాంకులు 50శాతం రుణాన్ని అందజేస్తాయన్నారు.,మిగిలిన 40శాతం రాయితీని ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇప్పటికే రెండు విడుతల రైతులకు యాంత్రీక పరికరాలు అందించామన్నారు.గతంలో ఎన్నడులేని రీతిలో పంటల నష్టానికి ఎప్పటికప్పుడు ఇన్‌పుట్ సబ్సీడీ అందిస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

# అమృత్‌భారత్ కింద 72 రైల్వే స్టేషన్ల అభివృద్ధి

>> వైష్ణవ్ సమాధానం ఇచ్చారు.2022 ఏప్రిల్ నెల వరకు రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి సంబంధించి 16 కొత్త లైన్లు,15డబ్లింగ్ లైన్లు మొత్తం 31ప్రాజెక్టులు కేటాయించామన్నారు.వాటి దూరం 5,581 కిలో మీట ర్లు అన్నారు. రూ.70,594 కోట్లుతో ఈపనులు చేపట్టామన్నారు.ఈ నిర్మాణాలు వివిధదశల్లో ఉన్నా యన్నారు. మార్చి2022 వరకు 636 కిలో మీటర్లు దూరాన్ని రూ.19,414 కోట్లుతో నిర్మించినట్ల తెలిపారు.గత ప్రభుత్వ హాయంతో పోలిస్తే 2014-19మధ్య 219శాతానికిపైగా రైల్వేబడ్జెట్‌లో కేటాయింపులు పెంచడంజరిగిందని తెలిపారు.

# ఇది ట్రైలర్.. అసలు సినిమా త్వరలో

>> సీఎం జగన్‌మోహన్‌రెడ్డి యువతి, యువకుల ఆశలను గాల్లో కలిపివేశాడని, టిడిపి యువనేత నారా లోకేస్ ఆరోపించారు. **పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిన పాదయాత్ర : ప్రభాకర్ చౌదరి:** యువనేత నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర అనంతపురంలో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, మండుటెండను సైతం లెక్క చేయకుండా నారా లోకేష్ చేస్తున్న కఠోర దీక్ష తప్పకుండా ఫలిస్తుందని టీడీపీ అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి వెల్లడించారు. ఈ సభలో అనంతపురం మాజీ మేయర్ స్వరూప, మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, అనంతపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఆదినారాయణ, టీడీపీనాయకులు సరిపూటి రమణ, దేవళ్ల మురళీ, విజయశ్రీరెడ్డి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# 7నుంచి 20 దాకా 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం

>> ష్కరించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ నినాదాలు ప్రజల నుంచి వచ్చినవన్నారు.ప్రజల నుంచి వచ్చిన నినాదాన్నే కార్యక్రమం పేరుగా నిర్ణయించామన్నారు.ఈ నెల 7 నుంచి 20వరకు 14 రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ అన్ని వర్గాల అబివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన కొనసాగుతుందన్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకుని రావాలన్నదే జగన్ లక్ష్యమన్నారు. ప్రజలకు జవాబుదారీగా రాజకీయ పార్టీలు ఉండాలన్నారు.14 రోజుల్లో 1.60 కోట్ల కుటుంబాల వద్దకు గృహ సారథులు,తమ పార్టీ కార్యకర్తలు వెళ్తున్నారని చెప్పారు.ఆ కుటుంబాలకు వాలంటీర్లు లాగే,వైకాంగ్రెస్ పార్టీ నుంచి గృహసారథులుంటారని తెలిపారు. జగన్ సంక్షేమ రథానికి అడ్డు డాలనే ప్రతిపక్షాల పేరుతో కొన్ని శక్తులు చేస్తున్న కుట్రకు ఈ కార్యక్రమంతో చెక్‌పడుతుందన్నారు. ప్రజల అవసరాలు తీర్చడాన్ని బాధ్యతగా భావించే కార్యకర్తలున్న పార్టీగా ప్రజల సంతృప్తి రేటును ఎప్పటికప్పుడు ఎసెస్ చేసుకునే పార్టీగా వైకాంగ్రెస్ ఉందన్నారు.ప్రజల ఆకాంక్షలకు తగినట్లుగా పనిచేసే అధ్యక్షుడు ఉన్న పార్టీ తమదన్నారు. గృహసారథుల వ్యవస్థను ప్రారంభించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షల మంది వరకు కార్యకర్తలు, ఒక్కొక్కరు 100మందిని కవర్ చేస్తారని చెప్పారు. వలంటీర్ వ్యవస్థను ఆధారంగా చేసుకుని గృహసారథుల వ్యవస్థను ప్రారంభించామని తెలిపారు.గృహ సారథులపైన సచివాలయ కన్వీనర్లు వ్యవస్థ, ఆ పైన మండల ఇన్‌చార్జీల వ్యవస్థ, రాష్ట్ర స్థాయిలో జోనల్ కోఆర్డినేటర్లు ఉంటారన్నారు.మొత్తం యంత్రాంగం కదులుతుంది. ప్రజల్లోకి వెళ్తుందని వివరించారు.రాజకీయ పార్టీలకు జవాబుదారీతనం ఉండాలన్నారు.



మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన భూటాన్‌రాజు వాంగ్చుక్

# సీతారాముల కల్యాణం నేడే

>> ఆలయ మాఢవీదులు కూడా ప్రత్యేకంగా ఆలంకరించారు. కల్యాణ వేదికను వివిద రకాల పూలతో, పలురకాల పండ్లతో కూడా ఆలంకరించారు.కాల్యాన ం సందర్భంగా పోలీసులు బారీ భద్రతను ఏర్పాటు చేశారు. కాల్యాణ సందర్భంగా ఆలయానికి రాష్ట ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి రానున్నరు. బుధవారం మద్యాహ్నం 3 గంటలకు ఆలయానికి విచ్చేస్తున్నారు. కల్యాణనికి సూమారు లక్ష మంది భక్తులు విచ్చేస్తారని ఆదికారులు అంచానా. ఆందుకు తగినట్లు కల్యాన వేదిక వద్ద అన్ని ఏర్పటుచేశారు. భక్తులకు వివి ద రకాల గ్యాలరీలు ఏర్పాటు చేశారు. ఒక్కో గ్యాలరీకి ఒక్కో ఆదికారిని ఇన్‌చార్జగా నియమించారు. కాల్యాణనికి విచ్చేసే భక్తులకు గ్యాలరీలోమొదలులోనే వారికి ముత్యాలు, పసుపు కుంకుమ ప్యాకెట్‌లు, ఆలాగే అన్న ప్రసాదం బ్యాగ్ ఆందిస్తారు. కల్యాణ వేదిక వద్ద భక్తులకుతాగునీరు. మజ్జిగ ప్యాకెట్‌లను కూడా పంపిణ చేస్తారు. కల్యాణం సందర్భంగా గ్యాలరీలోని భక్తులకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు ఆదికారులు తెలిపారు.కాల్యాణం ఆనంతరం భక్తులు బయటికి వెళ్లేందుకు తగిన ఏర్పాటు చేశారు. ఆందరూ ఒక్కసారిగా కాకుండా ఒక్కో గ్యాలరీలోని భక్తులు బయటికి పోయేలా ఏర్పాటు చేస్తున్నారు. వేసవి కాలం కావడంతో గ్యాలరీల్లో కూలర్‌లను ఏర్పాటు చేశారు. కల్యాణానికి రాష్ట్ర గవర్నర్, రా ష్ట్రమంత్రులు రానున్నట్లు అధికారులు తెలిపారు.దీంతో ఒంటిమిట్టలో భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం కల్యాణ వేదిక, రామాలయంను సియం బస చేయనున్న గెస్టుహౌస్‌ను జిల్లా కలెక్టర్ విజయరామరాజు,ఎస్పీ అన్బురాజన్‌లు పరిశీలించారు. ముఖ్యమంత్రి బుధవారం మధ్యాహ్నం రామాలయానికి విచ్చేస్తున్నారు. ఆందుకు సంబందించిన ఏర్పాట్లును ఆలయంలో అధికారులతో చర్చించారు. గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.

# బిజెపితో కలిసి నడకకు సిద్ధమే

>> సమాచారం. బిజెపి అభ్యర్ధి మాధవ్ గెలిచేందుకు అవకాశం ఉనా ్న జనసేన పార్టీ ఉద్దేశపూర్వకంగా సహకరించలేదన అంశంప మురళీధరన్ పవన్ సూటిగా ప్రశ్నించినట్లు సమాచారం.బిజెపితో పొత్తు దిశలో ముందుకు సాగాలనుకుంటున్న మీరు రూట్‌మ్యాప్ సాకుగా చెప్పడం సరికాదని పవన్‌ను మురళీధరన్ వ్యాఖ్యానించారంటున్నారు.అయితే పవన్ టీడీపీతో మైత్రితో వ్యవహరిస్తూ అధికార పార్టీ వ్యతిరేక ఓటు చీలకుండా వ్యవహరించాలన్నదే పట్టభద్రుల ఎంఎల్‌సీ ఎన్నికల్లో తమ వ్యూహమని నచ్చచెప్పినట్లు చెబుతున్నారు.పోలవరం విషయంలో గజేంద్రసింగ్ షేకావత్‌తో పవన్ కల్యాణ్ మాట్లాడారంటున్నారు.ఈ సందర్భంలో పోలవరం పూర్తి సహకరించాలని కోరినట్లు చెబుతున్నారు.గత ప్రభుత్వ హాయంలో 75శాతం ప్రాజెక్టుపూర్తయితే,ఈ ప్రభుత్వ హాయంలో మూడుశాతం పనులే జరిగినట్లు షేకావత్ దృష్టికి పవన్ తెచ్చినట్లు సమాచారం. సాంకేతికంశాల్లో మీడియాపై ఆధారపడకూడదని గజేంద్రసింగ్ షేకావత్‌కు పవన్ తెలిపినట్లు సమాచారం.పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి పనులు పురోగతిలోనే ఉన్నాయని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ పవన్‌కు వివరించినట్లు చెబుతున్నారు.2019 తరువాతే పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కీలకనిర్మాణాలు జరిగాయనే విషయాన్ని పవన్ గుర్తించాలని కేంద్రమంత్రి పవన్‌కు వివరించినట్లు తెలిపారు. కేంద్రమంత్రులతో రాష్ట్ర పరిస్దితులు,తాము అనుసరించాలను కుంటున్న వ్యూహం తదితరంశాలపై పవన్ మాట్లాడినట్లు సమాచారం.పలు అంశాలపై వచ్చిన విమర్శలపై తన వివరణతో పవన్ వారికి నచ్చచెప్పినట్లు చెబుతున్నారు.పవన్ కేంద్రమంత్రులతో బేటీ అంశాలను మొదట మీడియాకు వెల్లడించలేదు.భారతీయ జనతాపార్టీ ముఖ్యనేతలందరినికలిసిన తరువాత అన్ని విషయాలు మాట్లాడతానని ఆయన తెలిపారు.,బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డాతో సమావేశమయ్యారు.ఆయనతో పలు అంశాలు చర్చించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇప్పుడు ఢిల్లీకి రావడంలో ప్రత్యేక ఏమీ లేదన్నారు.తాము రాజకీయాల్లో ఎటువంటి పరిణామాలు రావాలని మొదటి నుంచి చెబుతున్నామో అదే విషయాన్ని బిజెపి నేతలకు తెలిపామన్నారు.రాష్ట్రంలో మేము బలోపేతం అవుతున్నాం,చేసుకుంటున్నాం,భారతీయ జనతాపార్టీ సంస్ధాగతంగా బలోపేతం కావాలన్నారు.అయితే పవన్ అమిత్‌షాతో ఈ రాత్రికి కలుస్తారని ప్రచారం జరుగుతుంది.

# ట్రంప్ అరెస్టు

>> దంతో పాటు 1.30 లక్షల డాలర్లు ఇవ్వడంపై అభియోగాలను ఎదుర్కొన్న ట్రంప్ చివరకు న్యూయార్క్ సిటీకోర్టులో లొంగిపోయారు. ముందు తన నివాసంనుంచి కోర్టువరకూ వచ్చిన ట్రంప్‌ను పోలీసులు అరెస్టుచేసినట్లుప్రకటించారు. ట్రంప్ టవర్ ఫ్లోరిడానుంచి న్యూయార్క్ సిటీ కోర్టువరకూ పెద్ద ర్యాలీగా వచ్చినట్రంప్ చివరకు కోర్టులో లొంగిపోవడంతో జడ్జి ఆదేశాలమేరకు ట్రంప్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 2016 ఎన్నికల సందర్భంగా ఒక పోర్న్‌స్టార్‌తో లైంగిక వాంఛలు తీర్చుకున్నారని, ఆసందర్భంగా బయటికి పొక్కకుండా ఉండేందుకుగాను 1.30 లక్షల డాలర్లు మధ్యవర్తులద్వారా చెల్లించినట్లు కూడా బయటికి వచ్చింది. ఈ సమాచారం మొత్తం ఆ పోర్న్‌స్టార్ స్టార్మీ డేనియల్స్ తన స్వీయరచనలో వెల్లడించడంతో మొత్తం బయటకు వచ్చింది. అమెరికా సీక్రెట్‌సర్వీస్ రక్షణమధ్య ట్రంప్ మోటార్‌కేడ్ కోర్టుకు చేరుకుంది. నిఘా కెమేరాలు, గాలిలో హెలికాప్టర్లు కింద ఉన్న ట్రంప్ కాన్వాయ్‌కు రక్షణగా గస్తీ తిరిగాయి. ముందుప్రాథమికంగా వేలిముద్రలు తీసుకుని తర్వాత ఫోటోలు తీసారు. తాను ఎలాంటినేరంచేయలేదని, తనపై కుట్రపూరితంగా ఈ అభియోగాలునమోదుచేసారని వాదించిన ట్రంప్ చివరకు కోర్టులో లొంగిపోవడంతో పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ట్రంప్ మద్దతుదారులు, వ్యతిరేకులు అనేకమంది అక్కడకు చేరుకుని నినాదాలుచేసారు. వాస్తవానికి ట్రంప్ కొన్ని క్రిమినల్ విచారణలను ఎదుర్కొంటున్నారు. 2020 ఎన్నికల నష్టంతో జార్జియాలో రహస్యపత్రాలను ధ్వంసంచేసారని, అమెరికా పార్లమెంటు కాపిటల్‌పై 2021 జనవరి ఆరవ తేదీ దాడులకు పురిగొలిపారన్న ఆరోపణలు కూడా ఆయనపై నమోదయ్యాయి. వీటన్నిటంటితోపాటు ఇపుడు స్టార్మీడేనియల్స్ రూపంలో ట్రంప్‌ను వెంటాడిన ఈ పోర్న్‌స్టార్ చెల్లింపుల వ్యవహారం చివరకు కోర్టులో లొంగిపోవడం తర్వాత అరెస్టు వంటి అంశాలకు దారితీసాయి. దీనితో 2024 ఎన్నికల్లో తాను అధ్యక్ష ఎన్నికల రేసులో ఉన్నానన్న ట్రంప్ ఆశలకు నీళ్లుచల్లినట్లయింది. అభియోగాలు రుజువైతే ట్రంప్‌కు జైలుశిక్ష జరిమానా ఖాయం అన్న న్యాయ నిపుణుల నివేదికలతో ఇపుడు రిపబ్లికన్ అభ్యర్థిగా అధ్యక్షపదవి రేసునుంచి ట్రంప్ తప్పుకున్నట్లేనని భావించక తప్పదు.

# భారత్ భూటాన్ మధ్య పరస్పర ఆర్థిక సహకారం

>> వైఖరి మారేప్రశ్నేలేదని చెపుతూ వస్తోంది. భూటాన్‌రాజు, ప్రధానిమోడీ మధ్య ఇపుడు ద్వైపాక్షిక సంబంధాల పటిష్టతపైనే చర్చలు జరిగాయని విదేశాంగశాఖ వెల్లడించింది. కేంద్రమంత్రి జైశంకర్ ఢిల్లీ ఎయిర్‌పోర్టులో భూటాన్‌రాజుకు స్వాగతం పలికి తోడ్కొని వెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూటాన్ భారత్‌కు వ్యూహాత్మక మిత్రదేశమని రక్షణ, భద్రత సంబంధాల్లో రెండుదేశాలమధ్య మరింతశక్తివంతమైన సహకారం కొనసాగు తోందని, గడచిన కొన్నేళ్లలో రెండుదేశాలు ఈ దిశగానే పనిచేస్తున్నట్లు తెలిపారు. 2017లో డోక్లాం ట్రైజంక్షన్‌లో 73 రోజులపాటు జరిగిన సైనిక ప్రతి ష్టంభనే ఇందుకు కారణంగా తెలుస్తోంది. డోక్లాం పీఠభూమి భారత్‌కు ఇపుడు చైనా ప్రవేశించకుండా అడ్డుపడటం అత్యంత కీలకమైన అంశంగా భావి స్తోంది. భూటాన్ ప్రాదేశిక ప్రాంతంలో చైనా రోడ్డు నిర్మాణానికి ప్రయత్నించింది. 2017లో ఇందుకోసమే డోక్లాం ట్రైజంక్షన్‌లో రెండుదేశాల సైనిక స్థావరాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భద్రతాపరంగా ఈ రోడ్డు ఎంతో ముప్పు తెస్తుందని భారత్ ఇప్పటికే తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 2021లో భూటాన్ చైనా మూడంచెల సంప్రదింపులతో ఒక ఒప్పందానికి వచ్చింది. సుదీర్ఘకాలంగా ఉన్న తమ సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోవాలని నిర్ణయించింది.

## వారం - వర్జ్యం

5-4-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి రేవతి
చతుర్దశి ఉ.08-59; ఉత్తర ఉ.11-06
వర్జ్యం రా.07-59 ల 09-40
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆదాయం సంతృప్తినిస్తుంది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**వృషభం:** భాగస్వామ్య వ్యవహారాలు పరిష్కారమవుతాయి.

**మిథునం:** వృథా సంచారం చేస్తారు. ఒత్తిడికి లోనవుతారు.

**కర్కాటకం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. సమస్యలుంటాయి.

**సింహం:** స్త్రీల వల్ల సమస్యలు ఎదురవుతాయి. ఖర్చులు అధికం.

**కన్య:** మనోవేదనకు లోనవుతారు. ఉద్యోగులు సంయమనం పాటించండి.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులు అధికం. జాగ్రత్తలు పాటించండి.

**వృశ్చికం:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం.

**ధనస్సు:** సామాన్య ధన లాభాలుంటాయి. పనుల్లో ప్రతికూలతలుంటాయి.

**మకరం:** గృహ లాభం. సామాన్య ధన లాభం. శుభ వార్తలు వింటారు.

**కుంభం:** శత్రు బాధలు సమసిపోతాయి. చోర భయం పొంచి వుంది.

**మీనం:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. సామాన్య ధన లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:04/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 957285
2nd Prize Rs.7000/- 34293
3rd Prize Rs.3500/-
38598 41607 43146 43220 44443
58607 63926 83766 91999 93209
4th Prize Rs.200/-
4815 4882 5040 5529 6031 6915 7656
7971 8827 9371
5th Prize Rs.100/-
0112 1547 2411 4255 4374 4535 4823
5497 8028 9479
6th Prize Rs.50/-
0001 1750 3164 4821 6339 7571 8996
0064 1774 3165 4886 6638 7572 9166
0245 1952 3179 5002 6699 7647 9264
0353 2115 3285 5188 6709 7708 9276
0358 2224 3322 5310 6761 7804 9283
0731 2496 3680 5413 7013 7836 9377
0816 2550 3759 5769 7025 7967 9419
0887 2709 3889 5860 7085 7988 9755
1107 2910 3933 5877 7209 8004 9869
1210 2940 4122 5935 7311 8100 9932
1324 2945 4357 6030 7334 8113
1549 3066 4532 6108 7457 8500
1664 3137 4562 6151 7484 8567
1708 3157 4588 6212 7508 8755
1747 3159 4797 6229 7540 8816

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 174239
2nd Prize Rs.7000/- 42302
3rd Prize Rs.3500/-
12058 24511 27930 60204 65197
78363 87736 88439 92177 94594
4th Prize Rs.200/-
0695 1702 2751 3813 4698 4875 6407
8473 9283 9706
5th Prize Rs.100/-
0496 1190 2189 2868 6049 6869 7745
8722 8947 9610
6th Prize Rs.50/-
0049 1653 2704 4055 5101 7148 8927
0107 1689 2787 4100 5126 7352 8950
0285 1840 2817 4138 5235 7614 9139
0293 1888 2842 4193 5381 7809 9193
0572 2047 2895 4205 5558 7882 9195
0638 2103 3019 4208 5731 7931 9249
0641 2225 3148 4310 5738 7957 9516
0754 2234 3358 4401 5917 7986 9651
1113 2255 3377 4502 5940 8307 9862
1129 2307 3592 4542 6009 8539 9930
1150 2313 3614 4547 6321 8558
1176 2327 3642 4556 6815 8757
1245 2450 3666 4659 6872 8793
1488 2614 3696 4661 6943 8878
1559 2648 3763 4727 7147 8893

## ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:04/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 315728
2nd Prize Rs.7000/- 79052
3rd Prize Rs.3500/-
02964 26543 40851 42626 48738
50619 65741 71622 96500 99752
4th Prize Rs.200/-
0092 1560 1733 1967 4638 5246 5310
6094 8201 9012
5th Prize Rs.100/-
1832 2712 3937 4398 4792 4851 5143
8341 9822 9996
6th Prize Rs.50/-
0200 1664 2197 3750 5847 7418 8922
0210 1678 2223 3798 5912 7509 9028
0295 1784 2529 4078 5958 7548 9029
0463 1786 2599 4285 6021 7632 9113
0529 1791 2777 4343 6023 7799 9137
0693 1823 2900 4419 6306 7839 9400
0764 1824 2933 4429 6410 7858 9457
0772 1872 2976 4452 6485 7947 9780
0796 1880 3178 4460 6561 7949 9789
0883 1950 3258 4747 6816 8032 9871
1041 1971 3309 4863 6990 8235
1206 2076 3331 5174 7107 8283
1435 2107 3407 5548 7129 8569
1492 2119 3469 5643 7174 8650
1589 2189 3719 5730 7357 8890

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 243494
2nd Prize Rs.7000/- 34849
3rd Prize Rs.3500/-
03088 25283 28144 32269 48882
61522 68525 70772 73168 73665
4th Prize Rs.200/-
1314 1622 2815 3921 4132 4466 6699
7004 7941 8031
5th Prize Rs.100/-
0334 1910 2563 3892 4249 8371 8589
8846 9111 9908
6th Prize Rs.50/-
0027 1683 3336 4901 6276 7237 8506
0054 1759 3478 4930 6331 7425 8509
0094 2161 3536 4932 6460 7500 8673
0173 2256 3600 5228 6527 7666 9064
0366 2375 3602 5235 6620 7671 9379
0377 2457 3645 5269 6631 7673 9419
0677 2536 3732 5281 6757 7801 9439
0804 2783 3807 5601 6769 8014 9489
0892 2786 3826 5618 6886 8093 9593
0919 2803 3860 5661 7015 8191 9657
0965 2973 4312 5889 7089 8201
1041 3068 4342 5920 7162 8254
1412 3108 4548 6138 7223 8307
1466 3154 4683 6165 7233 8400
1487 3219 4791 6169 7236 8454

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:04/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 426137
2nd Prize Rs.7000/- 22235
3rd Prize Rs.3500/-
03229 07363 10479 13254 51348
51413 54512 73995 76359 77342
4th Prize Rs.200/-
1833 2608 3980 4852 4876 7094 7368
8248 8629 8902
5th Prize Rs.100/-
0722 2033 2059 2559 2715 4258 4348
6624 8843 9600
6th Prize Rs.50/-
0101 1531 3149 4477 5938 7266 8424
0146 1593 3161 4619 6039 7270 8510
0151 1698 3249 4702 6054 7283 8635
0368 1720 3305 4884 6178 7566 8719
0386 1744 3571 4945 6608 7581 8908
0400 1875 3785 5079 6681 7585 8996
0768 2315 3805 5080 6763 7668 9114
0782 2322 3893 5094 6766 7718 9262
0878 2353 3944 5212 6811 7750 9278
0911 2492 3976 5235 6954 7845 9345
0969 2503 4092 5368 6983 7918
0984 2522 4206 5731 7156 8026
1118 2795 4265 5761 7165 8237
1177 2893 4280 5838 7185 8240
1391 2966 4333 5894 7224 8333

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 375874
2nd Prize Rs.7000/- 18453
3rd Prize Rs.3500/-
03367 13718 30013 35137 51013
52027 60942 67749 73089 77126
4th Prize Rs.200/-
0689 0865 1213 4136 5429 5999 6126
6646 9253 9641
5th Prize Rs.100/-
0236 0763 1783 2208 2663 3044 4335
4510 5602 6807
6th Prize Rs.50/-
0131 1624 2954 4528 5761 7408 8829
0138 1822 3090 4613 5782 7423 8865
0151 1923 3118 4674 5820 7495 9196
0505 2005 3157 4801 5917 7595 9367
0527 2032 3230 4840 6099 7607 9490
0571 2050 3465 4901 6128 7704 9506
0584 2052 3526 5050 6164 7754 9647
0734 2068 3586 5095 6202 7916 9708
0885 2093 3847 5110 6585 7946 9984
0918 2106 3902 5153 6769 7957 9990
0953 2384 4002 5269 6987 8002
0976 2532 4150 5280 7236 8120
0993 2580 4157 5303 7263 8169
1094 2645 4390 5518 7278 8408
1124 2652 4507 5718 7336 8413

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:04/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 687369
2nd Prize Rs.7000/- 28928
3rd Prize Rs.3500/-
01101 05739 27683 36245 48135
56819 66113 71635 85579 92589
4th Prize Rs.200/-
0066 0130 2109 3036 3824 4366 4622
5406 8063 8632
5th Prize Rs.100/-
0024 0238 0534 1780 1847 2260 6460
7166 7277 8261
6th Prize Rs.50/-
0033 1604 2364 4165 6094 7081 8644
0075 1618 2390 4171 6161 7379 8850
0099 1727 2412 4194 6179 7461 8955
0106 1730 2999 4278 6295 7732 9196
0120 1953 3146 4581 6301 7745 9409
0290 1975 3160 4645 6372 7943 9521
0842 2055 3175 5112 6458 8002 9594
0856 2107 3194 5247 6595 8091 9616
0892 2118 3333 5275 6715 8214 9620
0920 2126 3507 5491 6718 8337 9834
1267 2167 3539 5681 6720 8406
1334 2174 3682 5743 6803 8517
1367 2189 3686 5879 6991 8570
1379 2282 3851 5933 7004 8602
1508 2326 4007 6066 7011 8628

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 381592
2nd Prize Rs.7000/- 60401
3rd Prize Rs.3500/-
09742 10915 38446 46851 51923
58075 72420 76473 81905 84683
4th Prize Rs.200/-
1019 1563 5189 5876 6705 7169 7561
8276 8713 9794
5th Prize Rs.100/-
0522 2263 3193 4564 4837 5662 5768
9009 9389 9517
6th Prize Rs.50/-
0158 1465 2949 4312 6231 7821 9243
0188 1571 2994 4329 6321 7896 9396
0223 1617 3153 4467 6351 8045 9419
0320 1795 3405 4738 6370 8091 9574
0388 1814 3454 4788 6384 8110 9616
0483 1841 3512 4799 6399 8250 9649
0543 1898 3607 4845 6573 8353 9672
0576 2047 3657 5332 6641 8440 9738
0649 2452 3754 5506 6677 8461 9756
0662 2523 3759 5552 6961 8587 9878
1079 2534 3910 5837 6990 8675
1091 2656 3984 5844 7187 8790
1180 2679 4055 5975 7491 8809
1237 2686 4076 6152 7706 8810
1411 2878 4194 6183 7771 9237

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:04/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 169484
2nd Prize Rs.7000/- 28769
3rd Prize Rs.3500/-
11564 38742 41788 49643 54533
59065 68017 86421 97646 99547
4th Prize Rs.200/-
0079 1957 4179 4453 5409 5820 6101
8230 8629 9110
5th Prize Rs.100/-
0177 2381 2948 2994 5359 5959 6599
8022 9452 9775
6th Prize Rs.50/-
0235 1805 2912 4527 5997 7315 8834
0286 1932 3103 4619 6029 7527 8878
0481 1976 3111 4958 6035 7690 8894
0491 1993 3139 4991 6119 7853 9018
0610 2045 3183 5050 6123 7877 9035
0620 2063 3353 5218 6324 7892 9122
0851 2101 3472 5237 6369 8164 9225
0900 2255 3660 5300 6618 8243 9427
1043 2332 3823 5402 6640 8264 9541
1257 2340 3864 5501 6847 8400 9900
1317 2393 3919 5560 6888 8407
1320 2505 4169 5661 6965 8443
1380 2806 4178 5709 7129 8489
1681 2860 4368 5848 7261 8500
1714 2909 4504 5968 7301 8705

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 465765
2nd Prize Rs.7000/- 32675
3rd Prize Rs.3500/-
04413 09641 34700 39327 40422
43191 46224 54391 69812 91189
4th Prize Rs.200/-
1167 2358 5625 8337 8343 8421 8609
9422 9684 9786
5th Prize Rs.100/-
0545 1893 2312 2785 4178 4287 4312
5784 7296 8108
6th Prize Rs.50/-
0022 1529 2828 5189 6549 8098 9566
0120 1608 2986 5220 6650 8290 9627
0533 1660 2992 5410 6756 8303 9661
0590 1688 3547 5468 6825 8368 9705
0627 1713 3668 5489 7047 8380 9879
0830 1779 3706 5711 7156 8429 9907
0831 1962 3751 5861 7375 8457 9959
0964 1989 3813 5894 7406 8509 9987
0987 2040 3985 5976 7407 8571 9988
1199 2088 4159 6063 7410 8883 9997
1236 2282 4643 6111 7441 8925
1363 2478 4781 6243 7478 8934
1380 2756 4905 6277 7494 8986
1386 2780 4939 6380 7906 9203
1474 2816 5099 6404 8048 9445

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:04/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 598625
2nd Prize Rs.7000/- 21116
3rd Prize Rs.3500/-
13960 18457 27536 33574 42474
57851 69402 75215 81364 95649
4th Prize Rs.200/-
0217 0477 0628 0898 1392 1598 3014
6161 6235 8401
5th Prize Rs.100/-
1742 3158 3461 3830 4099 4373 4538
8229 8501 9640
6th Prize Rs.50/-
0037 1749 3383 4812 6324 7883 9596
0148 1773 3558 5249 6398 7905 9605
0357 1815 3565 5487 6524 7944 9616
0393 2032 3603 5600 6528 8109 9641
0522 2065 3632 5634 6637 8663 9669
0728 2139 3684 5673 6670 8764 9741
0983 2236 3868 5677 6912 8772 9773
1036 2292 3932 5713 7079 9152 9788
1048 2307 3936 5738 7118 9190 9899
1058 2451 4017 5859 7240 9208 9922
1109 2727 4058 6030 7319 9223
1255 2737 4154 6082 7528 9287
1417 2804 4227 6136 7597 9325
1655 2894 4605 6171 7813 9413
1705 3171 4798 6258 7841 9510

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 218151
2nd Prize Rs.7000/- 86794
3rd Prize Rs.3500/-
17568 23857 34523 48382 57681
68358 78976 79633 84681 95755
4th Prize Rs.200/-
0985 1537 1782 2565 4521 4973 5501
5892 6539 7000
5th Prize Rs.100/-
0490 0700 3392 5059 5883 6483 7886
7970 8501 9453
6th Prize Rs.50/-
0227 1752 2554 4706 6609 7491 8934
0346 1778 2655 4972 6634 7494 8936
0497 2042 2678 5169 7006 7707 9119
0597 2069 2682 5174 7040 7876 9156
0604 2107 3055 5265 7076 7896 9539
0631 2115 3067 5272 7118 7969 9786
0654 2155 3133 5522 7214 8185 9845
0686 2204 3234 5748 7224 8387 9919
0900 2397 3326 5786 7253 8448 9946
1010 2400 3340 5863 7301 8555 9977
1122 2414 3494 6020 7308 8563
1348 2481 3684 6169 7330 8703
1349 2497 3762 6216 7409 8762
1427 2498 4398 6481 7451 8865
1492 2511 4475 6515 7467 8903

## సహాయకులు లేకుండా 10వ తరగతి పరీక్షలు రాసిన అంధ విద్యార్థులు

**అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో :** అంధ విద్యార్థులు పరీక్షలను సహాయకుల సాయంతో పరీక్షలు రాసేవారు. విద్యార్థులు చెప్పిన సమాధానాలను పరీక్షలలో సహాయకులు రాసేవారు. ఈ విధంగా అంధ విద్యార్థులు ఇంత వరకు పరీక్షలకు హాజరయ్యేవారు. కానీ, మొట్టమొదటి సారిగా సహాయకులు అవసరం లేకుండా సొంతంగా పరీక్షలు రాసేందుకు అంధ విద్యార్థులకు అవకాశం లభించింది. నూతనంగా ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అనంతపురం జిల్లాలోని రాప్తాడులో ప్రవేశ పెట్టారు. ఆర్డిటి అంధుల పాఠశాలలోని ఆరుగురు విద్యార్థినులు దివ్యశ్రీ, ఎం.శ్రీధాత్రి, పి.చైత్రిక, యు. నాగరత్నమ్మ, ఇ.సౌమ్య, సి.పావని సొంతంగా పదో తరగతి పరీక్షలు రాశారు. సోమవారం ప్రారంభమైన ఈ 10వ తరగతి పరీక్షలను, ల్యాప్ ట్యాప్ వినియోగించి రాశారు. ల్యాప్‌ట్యాప్‌లో ఉన్న ప్రశ్న పత్రాన్ని హెడ్ ఫోన్ ద్వారా విని, సమాధానాలను ల్యాప్‌టాప్‌లోనే టైప్ చేశారు. సాంకేతిక సమస్యల క ఆరణంగా ప్రశ్నలు వినిపించకపోతే సహాయంగా రీడర్లను సైతం ప్రభుత్వం సిద్ధం చేసింది. అంధుల కోసం ప్రత్యేకంగా ఎన్‌వీడిఏ సాఫ్ట్‌వేర్ రూపొందించి, వినియోగిస్తున్నారు. కేరళకు చెందిన సాఫ్ట్‌వేర్ నిపుణుడు రామ్ కమల్ వీరికి సాంకేతిక సలహాలు అందిస్తున్నారు. సోమవారం తెలుగు పరీక్ష రాయగా, ఆంగ్లం, గణితం, సాంఘీక శాస్త్రం, పరిసరాల విజ్ఞాన పరీక్షలను రాయనున్నారు. పలు కారణాలతో హిందీ పరీక్షను వీరికి మినామించారు. ల్యాప్‌ట్యాప్‌పై పరీక్షలు రాసేందుకు వీరు మూడు నెలలుగా సాధన చేశారు. ల్యాప్ ట్యాప్‌లో టైప్ చేసిన సమాధానాలను, పరీక్షలు ముగియగానే ప్రింట్ తీసి ఓఎంఆర్ షీట్‌కు జత చేశారు.

## నేను పార్టీ మారడమేమిటి! ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** నేను పార్టీ మారడమేమిటీ, ఎం దుకీ తప్పుడు ప్రచారమంటూ మండిపడ్డారు మంగళగిరి ఎంఎల్ఏ ఆళ్ళ రామ కృష్ణారెడ్డి. చిన్నపాటి అనారోగ్య సమస్యలు,ఇంట్లో శుభకార్యం ఉం డటంతోనే తాను సీఎం జగన్ నిన్న నిర్వహించిన గడప,గడపకు మన ప్రభు త్వం సంక్షేమ కార్యక్రమానికి హాజరు కాలేకపోయానన్నారు.తాను సీఎం జగన్‌కు అనుచరుణ్ని అని స్పష్టం చేసారు.ఆయన మాట జవదాటే పనే లేదని ఖరాఖండిగా తెల్చిచెప్పారు.వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేసినా,చేయక పోయినా జగన్ వెన్నంటి ఉంటానన్నారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దంత సమస్యలకు సంబంధించి చిన్న శస్త్రచికిత్స జరిగింది, ఇంట్లో శుభకార్యం పెట్టుకున్నామన్నారు.దాంతో వీలు కుదరక సీఎం జగన్ నిర్వహించిన సమావేశానికి వెళ్ళలేదన్నారు.ఆ మేరకు సమాచారం పంపించామన్నారు.తనకు ఎప్పటికి నాయకుడు జగన్మోహనరెడ్డే అన్నారు. అవస రమైతే పొలం దున్నుకుంటాను తప్పించి నాయకుడికి ఎదురు తిరిగే ప్రసక్తి లేదన్నారు. సీఎం జగన్ నిర్దేశిత పనులు నేను కచ్చితంగా చేస్తున్నానన్నారు. తాను అనివార్య కారణాలతో సమావేశానికి వెళ్ళక పోతే కొన్ని ప్రసార, ప్రచురణ మాధ్యమాలు కట్టుకథలు అల్లేసాయన్నారు. తాను పార్టీ మారుతున్నట్లు ప్రచారం చేసాయన్నారు. ఇది వాస్తవవిరుద్ధమన్నారు.తనకు సీఎం జగన్‌కు ఉన్న అనుబంధాన్ని చెడగొట్టడానికి ఈ కుట్ర అంతా అన్నారు. తమను సీఎం జగన్ విడదీయగలరా ? అని ప్రశ్నించారు. గడప,గడపకు మన ప్రభుత్వానికి నిన్న ఆళ్ల హాజరు కాలేదు.దాంతో ఆయన సీఎం జగన్‌పై అసంతృప్తితో ఉన్నారని,పార్టీ మారుతున్నారనే ప్రచారం జరిగింది.ఆళ్ళఈఅంశంపైస్పష్టతనివ్వడంతో ఆప్రచారాలకు తెర దింపినట్లయింది.

## కాంగ్రెస్ పార్టీకి నులుకుర్తి రాజీనామా

### త్వరలో ఏ పార్టీలోకి వెళ్లేది తెలియజేస్తా



**కాకినాడ బ్యూరో, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పదవికి, పార్టీ సభ్యత్వానికి తాను రాజీనామా చేస్తున్నట్టు కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామానికి చెందిన నులుకుర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. తాను సుమారు 26యేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీలో వివిధ స్థా యిలలో పనిచేస్తూ నేటితో ఆ పార్టీతో ఉన్న బంధంను తెంచుకుంటున్నట్లు ఆయన చెప్పారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన కాకినాడలోని ఓ హోటల్లో తన రాజీనామాకు సంబంధించిన విషయాలను వెంకటేశ్వరరావు వెల్లడించారు. ఈ సందర్భంగా నులుకుర్తి మాట్లాడుతూ 1998లో అప్పటి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. అప్పటి నుంచి తాను కాంగ్రెస్ పార్టీలో అంచ లంచెలుగా ఉన్నత పదవులలో చేసినట్లు చెప్పారు. 2001లో కాకినాడ రూరల్, 2006లో పెదపూడి నుండి జడ్పిటిసిగా రెండు మార్లు గెలుపొం దినట్లు చెప్పారు. అప్పుడు జిల్లా పరిషత్ చైర్మన్‌గా అవకాశం కొద్ది్దలో చేజారినట్లు తెలిపారు.2009, 2019లో కాకినాడ రూరల్ అసెంబ్లీ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానని కొద్ది ఓట్ల తేడాతో ఓటమి చెందానన్నారు. అప్పటి నుంచి పార్టీలో పని చేశానని రాష్ట్రంలో వైకాపా, టిడిపి, జనసేన వంటి ప్రాంతీయ పార్టీల ప్రభావం వల్ల కాంగ్రెస్‌లో ఉండి తనను నమ్ముకున్న పార్టీకి, కార్యకర్తలకు ఎటువంటి పనులు చేయ లేనని గ్రహించడంవల్ల తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.తన రాజీ నామా లేఖను రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిడిగు రుద్రరాజుకు పంపిం చానని తెలిపారు. త్వరలోనే తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణ ప్రకటి స్తానని వెల్లడించారు. సుమారు ఈ 26 ఏళ్ల కాలంలో సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలను నులుకుర్తి వెంకటేశ్వరరావు తెలిపారు.

## బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం

### ఇద్దరికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

**కాకినాడ, ఏప్రిల్4, ప్రభాతవార్త:** కాకినాడజిల్లా పెదపూడిలోని కృపా ఫైర్ వర్క్స బాణాసంచా తయారీదుకాణంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఇద్దరికి తీవ్రగాయాలు, అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పెదపూడి తహసీల్దార్ సుభాష్, ఎస్సై పి.వాసు తెలిపిన వివరాల ప్రకారం పెదపూడి గ్రామశివారున కృప ఫైర్ వర్క్ పేరుతో దూలపల్లి శ్రీను అనే వ్యక్తి ఫైర్‌వర్క్స నిర్వహిస్తున్నాడు.మంగళవారం మధ్యాహ్నం 1గంట ప్రాంతంలో విద్యుదాఘాతం కారణంగా ఫైర్ వర్క్సలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అక్కడ పనిచేస్తున్న డోకు బుర్రరాజు (45) పల్లంపాటి శేషరావు(35)లకు తీవ్ర గాయాలయ్యాయి.వీరిని పెదపూడి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స అనంతరం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. సామర్లకోటకు చెందిన డోకు బుర్రరాజు (45) పల్లంపాటి శేషరావు (35) వీరిద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఫైర్‌వర్క్స యజమాని దూలపల్లి శ్రీనుకు స్వల్ప గాయాలయ్యాయి. పెదపూడి ఎస్సై పి.వాసు, తహసీల్దార్ సుభాష్‌లు ప్రమాద స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాద ఘటనపై పెదపూడి గ్రామ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. మంటలను అదుపు చేసేందుకు కాకినాడ ఫైర్ స్టేషన్ సిబ బ్బంది శాయశక్తుల కృషిచేసి మంటలను అదుపు చేశారు.

## గురుకుల కాలేజీల్లో ఇంటర్ ప్రవేశ పరీక్ష

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ(ఏపీఆర్ఇఐఎస్) నిర్వహణలో ఉన్న జూనియర్ కళాశాలల్లోల ఇంటర్ ప్రవేశాల కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది.ఏపీఆర్‌జెసీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష(ఏపీఆర్‌జెసీ సెట్2023)కు మంగళవారం నుంచి ఈ నెల 24వ తేది వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు, ఏపీఆర్ ఇఐఎస్ కార్యదర్శి ఆర్.నరసింహారావు ఈ విషయాన్ని నేడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశ పరీక్ష హాల్ టిక్కెట్లును మే12నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.మే 20న మధ్యాహ్నం 2.30గంటలనుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్ష ఉంటుంది.ఈ పరీక్షాఫలితాలను జూన్ 8న ప్రకటిస్తారు.అపంతరం ఇంటర్ కోర్సుల వారిగా సీట్లు భర్తీ చేసేందుకు తొలివిడుత కౌన్సిలింగ్ జూన్ 12 నుంచి 16 వరకు నిర్వహిస్తారు.జూన్ 19నుంచి 21వరకు రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. జూన్ 26నుంచి 28 వరకు మూడో విడుత కౌన్సెలింగ్ జరుగనుంది.

## సీఎం జగన్ కార్యాలయంలో ఘనంగా మహావీర్ జయంతి



మంగళవారం మహావీరునికి నివాళి అర్పిస్తున్న సీఎం జగన్, తదితరులు

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** భగవాన్ మహావీర్ జయంతి సీఎం జగన్ వ్యక్తిగత కార్యాలయంలో ఘనంగా జరిగింది.భగవాన్ మహావీర్‌జైన్ చిత్రపటానికి సీఎం జగన్ పూలమాల వేసి, నివాళిని అర్పించారు.ఈ సందర్భంగా మహావీర్‌ను సీఎం జగన్ స్మరించారు. జైన మత విశిష్టతను గురించి ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో ఏపీ జైన్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి,రమేష్ జైన్, రవి కొఠారి,నిర్మల్ జైన్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి అనుసరణగా ఏపీ జైన్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ,ప్రతినిధులు సీఎం జగన్‌ను ఘనంగా సత్కరించారు. వారి సమస్యలను వారికి వివరించారు.వారి సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని సీఎం జగన్ వారికి తెలిపారు.రాష్ట్రంలో జైన్ ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రూ.380 కోట్లకు పెరిగిన అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ వ్యయం: మంత్రి నాగార్జున



**సచివాలయం, ఏప్రిల్4, ప్రభాతవార్త:** బీఆర్ అంబేద్కర్ స్మృతీవనం నిర్మాణ వ్యయం రూ.268 కోట్ల నుంచి రూ.380 కోట్లకు చేరిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ చైర్మన్ మేరుగు నాగార్జున వెల్లడించారు. నిర్మాణ వ్యయం ఎంతగా పెరిగినా నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా జరగుతున్న స్మృతీవనం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను జూలై నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో మంత్రి మేరుగు నాగార్జున అంబేద్కర్ స్మృతీవనం పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా మేరుగు నాగార్జున మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎక్కడో మారుమూలన రూ.100 కోట్ల వ్యయంతో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారని చెప్పారు. అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం జగన్ విజయవాడలో వేల కోట్ల రూపాయల విలువైన పీడబ్ల్యూడీ గ్రౌండ్స్ భూములను అంబేద్కర్ స్మృతీవనంకు కేటాయించడంతో పాటుగా రూ.286 కోట్లను మంజూరు చేశారని తెలిపారు. అయితే స్మృతీవనంలో చిరస్థాయిగా నిలిచిపోయేలా మరికొన్ని భవనాలను నిర్మించాలని నిర్ణయించడంతో అదనంగా మరో రూ. 106 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి నాటికి పనులను పూర్తి చేయాలనుకున్నా అనివార్యకారణాలతో జూలై నాటికి స్మృతీవనం పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో పురపాలక ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీలక్ష్మీ, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మీ, సోషల్ వెల్ఫేర్ డైరక్టర్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమరవాణాలో 8మంది నిందితులు జిల్లా బహిష్కరణ?

### తిరుపతి ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డి నిర్ణయం



**తిరుపతి,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాకు ప్రత్యేకత ఉందని...ఇక్కడ పుణ్యక్షేత్రాలు, విద్యాసంస్థలు, వైద్యశాలలు నెలకొని ఉండటంతో పవిత్రతను కాపాడటానికి జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు పనిచేస్తోంది. ఇప్పటికే తిరుపతి జిల్లాను మాదకద్రవ్యాలు,గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో పోలీసుయంత్రాంగంకూడా సెబ్ అధికారులతో కలసి సిద్ధమైంది. ఇదివరకే ప్రజాసంఘాలు, రాజకీయపార్టీల నాయకుల నుంచి వచ్చిన ఆరోపణలు, విమర్శలతో మరింత గట్టిగా గంజాయిపై నిఘా ఉంచారు. గత పదిరోజుల క్రిందట పుణ్యక్షేత్రమైన తిరుమలకొండపైనే ఏకంగా సులభకాంట్రాక్టు ఉద్యోగి వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లోనే 125గ్రాముల గంజాయి తీసుకువచ్చి పట్టుబడిన విషయం తెలిసిందే. తాజాగా తిరుపతి జిల్లాశ్రీకాళహస్తి సమీపంలో భారీ ఎత్తున గంజాయి కలిగిఉన్న, విక్రయాలకు సిద్ధంగా ఉన్న 22కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 20మంది నిందితులను అరెస్టు చేయడంతో సంచలనంగా మారింది .ఈ నేపథ్యంలో పట్టుబడిన వారిలో 8మంది గంజాయి అక్రమరవాణాలో గతంలోనూ ముద్దాయిలుగా ఉన్నారని, వారిపై పీడి యాక్ట్ నమోదు చేశామని ఎస్‌పి పరమేశ్వరరెడ్డి తెలిపారు. అవసరమైతే 8మందిని జిల్లా బహిష్కరణ కూడా చేయడానికి వెనుకాడబోమని తెలిపారు. తిరుపతి జిల్లా పరిధిలో గంజాయి రవాణా, విక్రయించే ప్రాంతాలు,గంజాయి సేవించే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ,పోలీసుశాఖ అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టిందన్నారు. యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. తిరుపతి జిల్లాలో గంజాయి అనే మాట వినిపించకుండా,అక్రమరవాణాతో ఇక్కడకు రాకుండా ప్రత్యేకబృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## విద్యావంతులే రాజకీయాల్లో ఉండాలి: ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్




ప్రసంగిస్తున్న ఎంఎల్‌సి డా॥అరుణ్‌కుమార్, వేదికపై వీసి ఆచార్య రాజశేఖర్, తదితరులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్4, ప్రభాతవార్త:** ఉత్తమ రాజకీయాలు కావాలంటే విద్యాధికులే రాజకీయాల్లో ఉండాలని ఎంఎల్‌సి డా॥ మొండితోక అరుణ్‌కుమార్ అన్నారు. వర్సిటీలోని బాబూ జగ్జీవన్‌రాం చైర్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రాం 115వ జయంతి వేడుకలు మంగళవారం జరిగాయి. వేడుకలకు చైర్ కోఆర్డినేటర్ ఆచార్య కె.మధుబాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా కీలకోపన్యాసం చేసిన డా॥అరుణ్‌కుమార్ మాట్లాడుతూ సమాజానికి కావల్సిన రాజకీయాలు ఉన్నత ఆలోచనలతో సంస్కరణలతో కూడినవై ఉండాలన్నారు. ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడేవారు యుగాంతం గుర్తుండిపోతారన్నారు. అటువంటి కోవలోకి వచ్చే వ్యక్తుల్లో బాబూ జగ్జీవన్‌రాం ఒకరని అన్నారు. సుదీర్ఘకాలం పాటు ఓటమి ఎరుగని నేతగా రాజకీయల్లో ఉండి అనేక మంత్రిపదవులను నిర్వహించారన్నారు. ఇందులో ప్రజలకు మేలుచేసేలా జగ్జీవన్‌రాం పాలన అందరి మన్ననలు పొందిందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా॥అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడిన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. తనకు ఉన్న అపార రాజకీయ అనుభవంతో దేశ రాజకీయాల్లో 3దశాబ్దాలపాటు చక్రం తిప్పారని కొనియాడారు. ఇదంతా చేయడానికి ఒకేఒక్క కారణం అధిక విద్యావంతుడు కావడమే అన్నారు. విద్య ద్వారా అనేక సామాజిక రుగ్మతలు రూపుమాపవచ్చునన్నారు. నాయకుల ఎంపిక మన చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. నేడు రాజకీయాలు కూడా వృత్తిగా మారిపోయాయన్నారు. తనను ప్రభావితం చేసిన వారిలో డా॥బి.ఆర్.అంబేద్కర్, బాబూ జగ్జీగవన్‌రాం ఆశయాలే అని అన్నారు. నేటితరం పరిశోధకులు సమాజంలో ఉన్న లోటుపాట్లను పూడ్చేలా అధ్యయనాలు చేయాలని అందుకు తన ఎంఎల్‌సి వేతనంలో ఈఏడాది నుంచి ప్రతీ ఏడాది రెండు నెలలు వర్సిటీలోని అంబేద్కర్ చైర్, పూలే చైర్, జగజ్జీవన్‌రాం చైర్‌లకు అందిస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ వర్సిటీలోని ఉన్న అంబేద్కర్ చైర్, పూలే చైర్, జగజ్జీవన్‌రాం చైర్‌లు కలిసి ఒకేవిభాగంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ముఖ్యంగా పరిశోధకులు యూనివర్సిటీ స్థాయి నుంచి గ్లోబల్ స్థాయికి ఎదిగేలా అధ్యయనాలు చేయాలన్నారరు. దేశవిదేశాల్లో ఉన్న దళితులు అక్కడ రాణిస్తున్నారని ఇది కేవలం విద్య ద్వారా మాత్రమేసాధ్యమన్నారు. వర్సిటీలో ఉన్న ఈ అధ్యయన కేంద్రాల్లో డిప్లమో కోర్సులను ఏర్పాటుచేయాలని కమ్యూనికేటివ్ ఇంగ్లీష్‌పై తరగతులు నిర్వహించాలన్నారు. నేటి రోజుల్లో మేధోసంపత్తి రూపాంతరం చెందాలన్నారు. అది విశ్వవ్యాప్తం కావాలని సూచించారు. సభాధ్యక్షుడు మధుబాబు మాట్లాడుతూ వర్సిటీలోని జగ్జీవన్‌రాం చైర్ ఆధ్వర్యంలో నిరంతరం పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. ఆయన ఆలోచనా విధానంను సమాజంలోకి తీసుకెళ్ళాలా అకడమిక్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ కరుణ, ప్రిన్సిపాల్స్, డీన్స్, డైరెక్టర్లు, కోఆర్డినేటర్లు, ఉద్యోగ సంఘ నాయకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో పని చేయటానికి అధికారులు పోటీ పడతారు!

### ఆర్‌డిఓ కార్యాలయ వార్షికోత్సవ సభలో ఎంఎల్ఏ

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో పని చేయటానికి అధికారులు పోటీ పడుతున్నారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.సోమవారం శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కార్యాలయ వార్షికోత్సవ అభినందన సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఆర్‌డిఓ కెయస్ రామారావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆర్‌డిఓ రామారావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక దివ్య క్షేత్రమైన శ్రీకాళహస్తిలో పని చేయటం అదృష్టమన్నారు. ఇక్కడ సమస్యలు న్నాయని అన్ని సమాలోచనలు, సమీక్షలతో పరిష్కరిస్తున్నామన్నారు. అయితే నిత్యం అభివృద్ధికి సంబంధించి ఆలోచించే శాసనసభ్యుని బియ్యపు మధుసూధనరెడ్డి పరిపాలనలో పని చేయటం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి అభివృద్ధి గురించి ఆలోచించే ఒకే ఒక్క అధికారి ఆర్‌డిఓ రామారావు అన్నారు. శ్రీకాళహస్తికి సంబంధించి ఏ పథకం కోరినా ఏ అభివృద్ధి కోరినా లేదనకుండా మంజూరు చేసే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఆర్‌డిఓ కార్యాలయానికి సంబంధించి ఎందరో పోటీ పడ్డారు. అయితే ముఖ్యమంత్రి శ్రీకాళహస్తిని ఖరారు చేసి తనకు చెప్పారన్నారు. తాను ఏది తీసుకెళ్ళినా లేదనకుండా మంజూరు చేస్తున్నారన్నారు.ఈ సభలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మరో సంచలన ప్రకటన చేసారు. త్వరలో శ్రీకాళహస్తిలోని కలెక్టరేట్ వస్తుందని ప్రకటించారు. అందుకు పది ఎకరాల స్థలం కోరారని దానిని కేటాయిస్తామన్నారు. ఇక్కడ ఉంటే పారిశ్రామికంగా గణనీయ అభివృద్ధి జరుగుతుందని ఎంఎల్ఏ అన్నారు. ఇది ప్రకటనలు కాదు. సాధించే ప్రగతి అని వివరించారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తెచ్చామన్నారు.

**13 వేల మంది పూజారులతో యాగాలు:** శ్రీకాళహస్తి ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రపంచంలో ఏ ప్రాంతంలోనూ జరపని విధంగా 13వేల మంది పూజారులతో యాగం నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. మనం ఎంత కాలం పని చేసామన్నది కాదు. పని చేసినపుడు నిరుపేదలకు, ప్రజలకు ఏం అందించామన్నది ప్రధానం అన్నారు.ఈ సభలో శ్రీకాళహస్తీశ్వరాలయధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,గుమ్మడి బాలకృష్ణయ్య,ఎంవి ఇన్స్పెక్టర్ దామోదరం నాయుడు తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండల తహశీల్దార్‌లు జరీనా,సుధీర్‌రెడ్డి, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది,అన్ని మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.



ఆర్‌డిఓ కార్యాలయం వార్షికోత్సవంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ మధుసూదన రెడ్డి

## వసంతోత్సవాల వేళ ఉభయదేవేరులతో స్వర్ణరథంపై మలయప్ప



**తిరుమల,ఏప్రిల్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** వసంతరుతువులో ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి జరిపిస్తున్న వసంతోత్సవాల్లో రెండవరోజు మంగళవారం ఉదయం ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామి స్వర్ణరథంపై ఊరేగారు. వేంకటేశ్వరునికి శ్రీదేవిభూదేవులు ఇరువైపులా ఉంటారు. శ్రీదేవి(లక్ష్మి)బంగారు. స్వామికి బంగారు రథంలో ఊరేగడం ఎంతో ఆనందం. బంగారం శరీరాన్ని తాకుతుంటే శరీరంలో రక్తప్రసరణ చక్కగా జరుగుతుంది. బంగారం మహాశక్తివంతమైన లోహం. వెంకన్నకు ఇల్లు, ఇల్లాలు బంగారం. ఇంటపాత్రలు బంగారం. సింహాసనము బంగారమే. స్వర్ణరథం శ్రీనివాసునకి అత్యంత ప్రీతిపాత్రమైంది. స్వర్ణరథాన్ని దర్శించడం వల్ల లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలు, భూదేవి కరుణతో సమస్తధాన్యాలు, స్వామివారి కరుణతో సర్వశుభాలు, సుఖాలు కలుగుతాయని విశ్వాసం. ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడు భక్తుల కొంగుబంగారం శ్రీవేంకటేశ్వరస్వామి మంగళవారం ఉదయం తనకెంతో ఇష్టమైన స్వర్ణరథంపై ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు ఉభయదేవేరులతో కలసి ఆలయమాఢవీధుల్లో ఊరేగారు. స్వర్ణాభూషిత అలం కృతుడై ధగధగమెరిసే ఆభరణాలతో బంగారు రథంపై భక్తులకు దర్శనమిచ్చాడు. భగవంతుడు శైల్య,సుగ్రీవ, మేఘ,పుష్ప, పలహాకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన రథమెక్కి విహరించాడు. దారుకుడు ఆయన సారధి. ఈ రథంమీద పయమినిస్తూన్న శ్రీమలయప్పస్వామిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీ తులయ్యారు. స్వర్ణరథాన్ని మహిళా భక్తులు లాగారు. స్వర్ణరథంలో పెద్దజీయర్ స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి చైర్మన్ సతీ మణి స్వర్ణలతరెడ్డి, టిటిడి బోర్డుసభ్యుడు మారుతీప్రసాద్, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఎస్ఇ 2 జగ దీశ్వర్‌రెడ్డి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## రెండవరోజూ మలయప్ప ఉత్సవర్లకు విశేష స్నపనతిరుమంజనం



**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార ప్రతినిధి:** ఏడుకొండల్లో ఆనందనిలయానికి పశ్చిమాన వసంతోత్సవ మండపంలో మలయప్పస్వామి ఉత్సవర్లకు ఆగమోక్తంగా నిర్వహి స్తున్న వసంతోత్సవాల్లో రెండవరోజు మంగళవారం మధ్యాహ్నం విశేష స్నపన తిరుమంజనం జరిపించారు. వసంతరుతువులో వేసవి వేడి నుంచి ఉపశమనం కోసం చైత్ర శుద్ధ పౌర్ణమికి ముగిసేలాగా మూడురోజులు జరిపే వసంతోత్సవాల్లో మంగళవారం మధ్యాహ్నం శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామికి పాలు,తేనె, పెరుగు, చందనం, పసుపు, కొబ్బరిజలంతో ఆలయ అర్చకులు స్నపనతిరు మంజనం వేదోక్తంగా చేపట్టారు. అనంతరం అక్కడ నుంచి స్వామివారు మం గళమేళ వాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకున్నారు. సాయంత్రం 6గంటల నుంచి 6.30గంటల వరకు ఆస్థానం నిర్వహించారు. మూడురోజుల వేడుకకు వసంతమండపాన్ని సహజప్రకృతిసిద్ధంగా పలు రకాల జంతువులు, చెట్ల ప్రతిరూపాలతో తీర్చిదిద్దారు.250కిలోల వట్టివేర్లు, 500కిలోల సంప్రదా యపుష్పాలు, 10వేలు కట్‌ఫ్లవర్స్‌తో సుందరంగా రూపొందించారు. పచ్చనిచెట్లు, పుష్పాలతో జంతవులు పులి, చిరుత, కోతులు, పునుగుపిల్లి, కొండచిలువ,కోబ్రా, నెమలి, హంసలు,బాతులు, హమ్మింగ్‌బర్డ్స్, మైనా,చిలుకలు ఉన్నాయి. ఈ వేదోక్త కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, చైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఆలయ ఏవిఎస్ఒ అల్లం సురేంద్ర, అర్చకులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు. ఆలయంలో స్వామివారికి జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.

**నేడు ముగ్గురు ఉత్సవర్లకు స్నపనం:** ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టు చెంత సన్నిధిలో కొలువై ఉన్న ఉత్సవమూర్తులు వసంతోత్సవాల్లో చివరిరోజు బుధవారం పూజలందుకోవడం విశేషం. చివరిరోజు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామితో బాటు సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, రుక్మిణీ సమేత కృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగిసాయంత్రం ఆలయానికి చేరుకుంటారు.



## వేదవిశ్వవిద్యాలయంలో ఔషధీవనం అభివృద్ధిపనులు మరింతగా చేపట్టండి: గవర్నర్ అబ్దుల్ నజీర్

**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయంలో ఔషధీవనం ఏర్పాటు, పలు అభివృద్ధి పనులు దిశగా విశ్వవిద్యాలయం అధికారులు చర్యలు తీసుకోవడం మంచిదని కులాధిపతి, రాష్ట్రగవర్నర్ అబ్దుల్‌నజీర్ తెలిపారు. ప్రపంచానికి వేదవిద్య ప్రధానమని, వేదాలను కాపాడుకోవాల్సిన బాధ్యత,అవసరం ఉందనిఅన్నారు. సనాతన హిందూ ధర్మంలో వేదాలకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. రాష్ట్రగవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన అబ్దుల్‌నజీర్‌ను ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణీ సదాశివమూర్తి , కులసచివులు డాక్టర్ ఏవి రాధేశ్యామ్‌తో బాటు విజయవాడలోని రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వ కంగా మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో జరగనున్న వేదవిశ్వవిద్యాలయం ఏడవ స్నాతకోత్సవానికి గవర్నర్‌ను ఆహ్వానించారు. విశ్వవిద్యాలయం ప్రగతిని, విద్యావిధానాన్ని వివరించారు.

## తిరుపతి ఎస్‌జిఎస్ ఆర్ట్సుకళాశాలకు న్యాక్ ఎ గ్రేడ్

**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి::** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థల్లో తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆర్ట్సుకళాశాలలో ఉత్తమవిద్యాబోధనకుగాను న్యాక్ ఏ ప్లస్‌గ్రేడ్ గుర్తింపు లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత గోవిందరాజస్వామి ఆర్ట్సు కళాశాలలో ఉత్తమ విద్యాబోధన, కళాశాల నిర్వహణ, గ్రంధాలయం, వసతి గృహాలు, కళాశాల ఆవరణలో పచ్చదనం పెంపొందించి పర్యావ రణం పరిరక్షణ, ఇతర అన్ని అంశాల్లో ఉత్తమ విధానాలు అమలు చేస్తున్నందుకు న్యాక్ సంస్థ ఈ సర్టిఫికెట్ అందించింది. టిటిడి పరిపాలన భవనంలో మంగళవారం ఉదయం జరిగిన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమీక్షలో టిటిడి జెఇఒ సదా భార్గవి, డిఇఒ భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి న్యాక్ ఏ ప్లస్‌గ్రేడ్ సర్టిఫికెట్ అందుకున్నారు. తొలిప్రయత్నంలోనే ఈ గుర్తింపు లభించడంతో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పనితీరును ఇఒ ధర్మారెడ్డి అభినందించారు. ఇప్పటికే టిటిడిలోని అన్ని కళాశాలలకు ఏప్లస్ గ్రేడ్ వచ్చిన విషయం విదితమే.



వార్త


ప్రభుత్వ పదవిని చేపట్టిన ప్రతివ్యక్తి తనను తాను ప్రజల ఆస్తిగా భావించుకోవాలి.

-థామస్ జఫర్సన్

# అవినీతి పాపం ఎవరి పుణ్యం?

చేసింది చెప్పుకోవడం చాలా సులభం. కానీ చెప్పింది చేయడం ఎంతో కష్టతరం. అది అందరి వల్ల సాధ్యమయ్యే పని కాదు. అందులో రాజకీయాల్లో మరింత కష్టం. ఎన్నికల్లో ఓట్లు దండుకొని అధికార పీఠం ఎక్కేందుకు ఎన్నో ఆపదమొక్కులు, వాగ్దానాలు చేస్తుంటారు. అవన్నీ అమలు చేయలేరని, చేయరని అటు చెప్పేవారికి ఇటు వినేవారికి స్పష్టంగా తెలుసు. అయినా వారు చెప్తూనే వుంటారు, వీరు వింటూనే వుంటారు. దేశంలో మహావృక్షంలా పెరిగి పట్టిపీడిస్తున్న అవినీతి అంతమొందించే విషయంలో స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచీ తిరుగులేని పోరాటం చేస్తున్నామని, కూకటివేళ్లతో సహా పెకిలించి వేస్తామని, ఉక్కుపాదంతో అణచివేస్తామని పెద్దపెద్ద ప్రకటనలు చేస్తూనే వున్నారు. సందర్భం వచ్చినా రాకపోయినా అవినీతి గురించి అధికారంలో వున్న నాయకులుగానీ, ప్రతిపక్ష నాయకులుగానీ అందరూ మాట్లాడే మాటలే ఇవి. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అవినీతిపై యుద్ధమే ప్రకటించారు. సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో ఏర్పాటు చేసిన కేంద్ర దర్యాప్తుసంస్థ (సిబిఐ) వజ్రోత్సవాల్లో పాల్గొన్న సందర్భంగా ప్రసంగిస్తూ అవినీతి పరులు ఎంతటి శక్తివంతులైనా కర్తవ్య దీక్షలో ముందడుగు వేసి తిరుగులేని పోరాటం చేయాలని సిబిఐ అధికారులకు కర్తవ్యబోధ చేసారు. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో అవినీతిని ఎదుర్కొనేందుకు రాజకీయ సంకల్పానికి కొదవ లేదని ప్రభుత్వం నుంచి పూర్తి సహకారాలు అందుతాయని సిబిఐ అధికారులు చేయాల్సిందల్లా అవినీతిపై పోరాటం చేయడమొక్కటేనని స్పష్టం చేసారు. ప్రజాస్వామ్య న్యాయాలకు అవినీతి పెద్ద అవరోధంగా మారిందని దాన్నించి దేశాన్ని విముక్తి చేయాల్సిన బాధ్యత సిబిఐ అధికారులపైనే ఉందని స్పష్టం చేసారు. ప్రభుత్వం ద్వారా నిజమైన లబ్ధిదారులకు దక్కాల్సిన రేషన్, ఇళ్లు, పింఛన్, స్కాలర్‌షిప్పులను లూటీ చేస్తున్నారని ప్రధాని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రధాని వ్యక్తం చేసిన అభిప్రాయాల్లో ఎంతో వాస్తవం ఉంది. అందులో మరో వాదనకు చోటు లేదు. దేశవ్యాప్తంగా నిరుపేద సంక్షేమం కోసం లక్షలాది కోట్ల రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న అనేక పథకాలు దళారుల ప్రమేయంతో నీరుగారిపోతున్నాయి. ప్రాజెక్టు నిర్మాణాలు, ఇతర నిర్మాణాత్మక పథకాలు కూడా ఈ అవినీతి నుంచి బయట పడలేకపోతున్నాయి. ఇక అవినీతిపరులైన అధికారులను అటు కేంద్ర స్థాయిలో సిబిఐ, ఇటు రాష్ట్రాల స్థాయిలో అవినీతి నిరోధక శాఖలు(ఎసిబి) వలపన్ని పట్టుకుంటున్నారు. ఆదాయానికి మించిన ఆస్తులున్న అక్రమార్కులపై దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారు. సంఖ్యాపరంగా తక్కువేమీ కాదు. ఒక్కొక్కరి దగ్గర కోట్లాది రూపాయల విలువైన ఆదాయానికి మించిన ఆస్తులను కనుగొంటున్నారు. మరికొందరు లక్షలాది రూపాయలు లంచాలు తీసుకొంటూ రెడ్‌హాండెడ్‌గా పట్టుపడుతున్నారు. కేసు నమోదు చేసి జైళ్లకు పంపుతున్నారు. ఇవన్నీ పత్రికల్లో, టీవీల్లో విస్తారంగా ప్రచారం అవుతున్నాయి. ఇంత పెద్ద ఎత్తునదాడులు జరుగుతున్నా అవినీతిపరులుగా ప్రచారం చేస్తున్న ఈ అవినీతిపరుల్లో ఏమాత్రం జంకూబొంకూ లేకుండాపోతున్నది. లంచాలు తీసుకునేందుకు వెనుకాడ్డం లేదు. సిబిఐ, ఎసిబి దాడులను పెద్దగా పట్టించుకోవడం లేదు. గతంలో సిబిఐ,ఎసిబి దాడులంటే భయభక్తులుండేవి. పట్టుబడి అరెస్ట్ అయితే సమాజంలో విలువవుండదనే భయం ఉండేది. ఇప్పుడవేమీ లేవు. జైలుకు వెళ్లి శిక్ష అనుభవించి వచ్చినవారు కూడా మళ్లీ అదేబాటలో పయనిస్తున్నారు. ఇందుకు కారణాలుఏమిటి, కారకులెవరు తదితర కోణాల్లో ఆలోచించాల్సిన తరుణమిది. అన్నిటికంటే మించి చట్టాల్లో వున్న లొసుగులు, రాజకీయ అండదండలుంటే ఎంతటి అవినీతికి పాల్పడినా తమను ఎవరూ ఏమీ చేయలేరని ధైర్యం అంతకంతకూ పెరిగిపోతున్నది. దీనికి తగినట్లు కొందరు రాజకీయ నాయకులు ఈ అవినీతిపరులకు రక్షణగా నిలబడుతున్నారు. వీటన్నింటికంటే మించి దేశంలో రాజకీయ అవినీతి ప్రబలిపోతున్నది. పరాకాష్టకు చేరిందన్నా తప్పులేదు. రాజకీయ అవినీతిని కట్టడి చేయడంలో పాలకులు విఫలమవుతున్నారేమోనని అనిపిస్తున్నది. నేతలే చట్టానికి చుట్టాలై చక్రం తిప్పుతున్నారు. మొన్నామధ్య పశ్చిమ బెంగాల్ మంత్రి ఒకరు ఉపాధ్యాయ నియామక కుంభకోణంలో భారీఎత్తున లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. కోట్లాది రూపాయలు తీసుకువెళ్లి తన ఆప్తమిత్రురాలి ఇంట్లో భద్రపరిచారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈ గుట్టును రట్టుచేసి ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఆయనను మంత్రివర్గం నుంచి తొలగించారు. టెండర్లు, వస్తువుల కొనుగోళ్లలో ఒక శాతాన్ని మంత్రి అడుగుతున్నారని చెప్తూ తన మంత్రివర్గ సహచరుడు విజయ్‌సింగ్లాపై పంజాబ్ సిఎం భగవత్ సింగ్ మాన్ ఆ మధ్యవేటు వేసారు. ఇంకోమంత్రి తన చావుకు కారణమని స్పష్టంగా రాసి ఆ మధ్య కర్ణాటక ఓ యువకాంట్రాక్టర్ ఆత్మహత్య చేసుకన్నాడు. దాంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆ మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ రాష్ట్రాన్ని గతంలో కాంగ్రెస్ అధికారంలో వున్న కాలంలో "పది శాతం కమీషన్ సర్కార్" అని ప్రతిపక్షంలో వున్న బిజెపి పెద్ద ఎత్తున విమర్శలు చేసింది. కానీ బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ లంచాల శాతం ముప్పైనుంచి నలభైశాతానికి ఎగబాకిందని స్థానిక కాంట్రాక్టుల సంఘం బహిరంగంగా ఆరోపించింది. ఇలా చెప్పుకుంటూపోతే దేశంలో ఎక్కడెక్కడ అవినీతి జరుగుతున్నదో రాజకీయ అవినీతి పరాకాష్టకు చేరుకున్నదో నిఘాఏజెన్సీలకు తెలియందికాదు. ఉన్నతస్థాయిలో రాజకీయ అవినీతికి ఫుల్‌స్టాప్ పెట్టించగలిగితే కింది స్థాయిలో కొంతవరకైనా ఈఅవినీతికి మంగళం పాడగలుగుతాం.

ధనికులను నిర్మూలించినంత మాత్రాన పేదలు అభివృద్ధి చెందుతారనేది ఒట్టిమాట.



అబ్రహాం లింకన్

దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు నిర్మించడం కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి.



గాంధీజీ

# కర్షక జీవితాలు కన్నీటి జలపాతాలు!

**దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ అందించాలి. మరో సంవత్సరంలో జరగ బోయే పార్లమెంటు వివిధరాష్ట్రాల ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీ లు ఉచిత విద్యుత్ విషయంలో,రైతు రుణమాఫీవిషయంలో తమ మేనిఫెస్టోల్లో స్పష్టత ఇవ్వాలి. రైతులను ఇబ్బంది పెట్టబోమని ప్రస్తుత ప్రభుత్వాలు చట్టబద్ధమైన హామీ ఇవ్వాలి. అధికారంలోకి వస్తామని భావిస్తున్న పార్టీలు కూడా రైతు సమస్యల విషయంలో తమ నిర్ణయాలను స్పష్టం చేయాలి. ఉద్యోగులకు ఇస్తున్న సదుపా యాలు రైతులకు కూడా వర్తింపచేయాలి. రైతుల జీవితాలకు భద్రత కల్పించాలి. మూడెకరాలలోపు వ్యవసాయ భూములు గల రైతులకు పెన్షన్ సదుపాయం కలుగ చేయాలి.**



సుంకవల్లి సత్తిరాజు

వర్తమాన పరిస్థితుల్లో వ్యవసాయరంగం మనుగడ అత్యంత ఆందోళనకరంగా మారింది. వ్యవసాయరంగంలో పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రతిసంవత్సరం పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులు రైతులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. ఎరువులు, పురుగుమందుల ధరల పెరుగుదలకు అంతం లేకుండాపోయింది. వ్యవసాయరంగానికి సంబంధించిన అన్నిరకాల ఖర్చులు పెరిగిపోయాయి. పెట్టుబడులకు, రాబడికి హస్తిమశకాంత మంత వ్యత్యాసముంది. తిండిపెట్టే రైతన్న తిండిలేక అలమటిస్తున్నాడు. ఆరుగాలం శ్రమించి దేశానికే కాదు ప్రపంచంలోని ఇతర దేశాల ప్రజల కడుపు నింపుతున్న కర్షకుల కడుపులు ఆకలితో అలమటిస్తున్నాయి. రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదు. పండించిన పంటలను అమ్ముకోవడానికి ఎన్నో నిబంధనలు అడ్డొస్తున్నాయి. ఒక్కోసారి కొనే నాథుడే లేక పంటలు కారుచౌకగా అమ్ముకోవడం జరుగుతున్నది. రైతు జీవితం నిరంతరం కష్టాలకు గురవుతున్నది. అప్పుల బాధలు అధికమవుతున్నాయి. అనుకూలమైన పరిస్థితులు రైతన్నలను నిండా ముంచుతున్నాయి. వాతావరణం మీద ఆధారపడి నిరంతరం ఆందోళనతో జీవించే అన్నదాతల కష్టాలను అవగతం చేసుకోవడంలో దాదాపుగా అన్ని ప్రభుత్వాలు విఫలమైనాయి. వ్యవసాయం తీవ్రమైన అన్యాయానికి గురవుతున్న వాస్తవం విస్మరించలేం. రైతుల జీవితాలు అప్పుల కుప్పలుగా మారిపోతున్నాయి. బ్యాంకు అప్పులు, ప్రైవేట్ అప్పులు తీర్చలేక రైతులు దిగాలు పడుతున్నారు. అధిక వడ్డీలకు బయట అప్పులు తెచ్చి వాటిని తీర్చలేక, ఒత్తిళ్లు భరించలేక అవమానాలు సహించలేక పంట చేలో చల్లే పురుగు మందులతో జీవితాలను ముగిస్తున్నారు. మరికొంత మంది రైతులు ఉరితాళ్లతో ఊపిరిని తీసుకుంటున్నారు. రైతులపై అప్పుల భారం విపరీతంగా పెరిగిపోయింది. రైతులకు జరుగుతున్న అన్యాయం అంతా ఇంతా కాదు. అన్నదాతల జీవితాలు విషాదాంతంగా ముగియడానికి కారణమేమిటి? ఇందుకు బాధ్యులెవరు? వ్యవసాయ రంగంపై ఎందుకింత నిర్లక్ష్యం? ఎందుకింత వివక్షత? వ్యవసాయరంగం లేకపోతే పెరుగుతున్న జనాభాకు ఆహారం ఎక్కడ నుంచి లభిస్తుంది? ప్రపంచంలో సంభవించిన ఆర్థిక మాంద్యం ప్రభావం వలన చాలా దేశాల్లో ప్రజలకు తినడానికి తిండిలేక ఆకలిచావులు సంభవిస్తున్నాయి. పెరిగిన చమురు ధరలు కూడా వ్యవసాయరంగంపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. అరకొరగా ఉపయోగించే యంత్ర పరికరాలు కూడా పెరిగిన ఇంధన ధరలు భరించలేక, రైతులకు భారంగా తయారైనాయి. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు చేపట్టాలని, యాంత్రీకరణ ముమ్మరం చేయాలనే సలహాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇవి కేవలం ఉచిత సలహాలు మాత్రమే. ప్రస్తుతం వినియోగిస్తున్న ట్రాక్టర్లు, వరికోత యంత్రాల ఖర్చులకే కుదేలైపోతున్న పరిస్థితుల నేపథ్యంలో రైతులకు వ్యవసాయరంగంలో యాంత్రీకరణ తలకు మించిన భారం కాగలదు. దీనిపై విస్తృత మేథోమథనం జరగాలి. ప్రపంచం 2020 సంవత్సరం నుండి ఆర్థికంగా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. కొవిడ్ విలయతాండవం ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. కొవిడ్ సంక్షోభం సుమారు రెండు సంవత్సరాలు అత్యంత తీవ్రంగా కొనసాగి జన జీవితాలను అనేక అష్టకష్టాలకు గురిచేసింది. సరఫరా వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. సామాన్య ప్రజలపై తీవ్రప్రభావం చూపింది. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా సుమారు 67 లక్షల మంది కొవిడ్ వలన మరణించారు. కరోనా సంక్షోభం నుండి కుదుటపడి, ప్రపంచ జనజీవనం సాధారణస్థితికి వచ్చి, ఊపిరిపీల్చుకుంటున్న తరుణంలో పుండుమీద కారం చల్లినట్లు రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య సంవత్సరకాలంపైగా కొనసాగుతున్న యుద్ధం ప్రపంచ దేశాలను ఆర్థికంగా అధఃపాతాళానికి దిగజార్చింది. ప్రపంచ ప్రజల బతుకులను చిద్రం చేసింది. చమురుపై ఆధారపడిన ప్రపంచ రష్యా,




ఉక్రెయిన్ మధ్య యుద్ధంతో కకావికలమై ఆర్థిక మాంద్యంలోకి జారిపోయింది. పలు దేశాలు ఆకలికేకలతో అలమటిస్తున్నాయి. ఆకలి కేకలు ప్రతిధ్వనులతో మారుమోగుతున్న ప్రపంచాన్ని ఆదుకోవాలి. ఆకలితో అలమటిస్తున్న వివిధ దేశాల పరిస్థితిని అవగాహన చేసుకుని, ప్రపంచ జనాభా ఆకలి తీర్చగల శక్తి కేవలం వ్యవసాయరంగానికే ఉందన్న వాస్తవాన్ని గ్రహించాలి. వ్యవసాయ రంగం ప్రాధాన్యతను గుర్తించాలి. దురదృష్టవశాత్తు వ్యవసాయ రంగం తీవ్రమైన నిర్లక్ష్యానికి గురవుతున్నది. భారతదేశంలో సగం మందికి జీవనాధారం వ్యవసాయం. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఎంతో మందికి జీవనోపాధి కలిగిస్తున్న వ్యవసాయం రంగం తీవ్ర సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటున్నది. వ్యవసాయరంగమంటే నష్టాలకు, కష్టాలకు నిలయమన్న అభిప్రాయం ప్రబలిపోయింది. పండించే పంటలు చేతికొచ్చేవరకు గ్యారంటీ లేదు. పంటలకు గిట్టుబాటు ధరలేక సొంత భూములున్న రైతులే అప్పుల ఊబిలో కూరుకుపోతున్న నేపథ్యంలో ఇక కౌలు రైతుల పరిస్థితి చెప్పనక్కర్లేదు. అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అన్న చందంగా తయారైన పరిస్థితుల్లో రైతాంగం ఇక వ్యవసాయం చేసే స్థితిలో లేదు. ఇప్పటికే హాలాలను వదిలేసి పొలాలను అమ్ముకుని నగరాలకు వలసపోయి, ఏదో ఒక వ్యాపారంతో భద్రంగా జీవిస్తున్న వారిని స్ఫూర్తిగా తీసుకుని, కాడెద్దులను వదిలేస్తున్న రైతు కుటుంబాలను చూస్తున్నాం. ఇప్పటికే రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారెవరూ వ్యవసాయం చేయడం లేదు. భవిష్యతరాలకు వ్యవసాయం అంటే ఏమిటో తెలియని రోజులు సమీపించాయి.

ఇలాంటి అస్తవ్యస్తమైన స్థితిలో వ్యవసాయం కనుమరుగైపోయే దుర్దినాలు దాపురిస్తున్నాయి. అనేక ఉపాధి రంగాలు ముందుకు దూసుకు వస్తున్నాయి. అయితే వెన్నెముక లాంటి వ్యవసాయం అంపశయ్య మీద పడితే మిగిలిన రంగాలు మనగలుగునా? ప్రజల క్షుద్బాధను తీర్చే ఆహారం లేకపోతే ఇక మిగిలిన రంగాలు ఆహార సమస్యను తీర్చగలవా? ప్రపంచం ప్రస్తుతం ఆహారకొరతను ఎదుర్కొంటున్నది. యూరప్ దేశాల్లో ఉక్రెయిన్, యుద్ధ ప్రభావం వలన ఆహార కొరత ఏర్పడింది. ఆహార సరఫరాలో ఏర్పడిన ఆటంకాలు నీటికొరత వలన ప్రజలు ఎన్నోఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను అధిగమించిన భారత్ ప్రపంచంలో ఐదో బలమైన ఆర్థిక శక్తిగా ఆవిర్భవించినట్లు బ్లూంబర్గ్ నివేదిక చెబుతున్నప్పటికీ బ్రిటన్ తలసరి ఆదాయంతో పోల్చిచూస్తే భారత్ తలసరి ఆదాయం చాలా తక్కువ. భారతదేశంలో కూడా పౌష్టికాహార సమస్య పెరిగింది. వ్యవసాయిక దేశమైన భారత్‌లో ఇబ్బడి ముబ్బడిగా ఆహార ధాన్యాలు పండుతున్నాయి. అయినా చాలా మంది ప్రజలు ఇంకా ఆహారం లేక అలమటిస్తున్నారు. ప్రజల్లో కొనుగోలు శక్తి సన్నగిల్లుతున్నది. ద్రవ్యోల్బణం స్థాయి పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నా ప్రజలు ఆకలి బాధలు అనుభవిస్తున్నారు. ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీ ఆహార పదార్థాల కోసం ఎదురుచూస్తున్నారు. పంటలు పండిస్తున్న రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. మార్కెట్లో మాత్రం ఆహార ధాన్యాల ధరలు చుక్కలనంటుతున్నాయి. ఒకదానికొకటి పొంతనలేని పరిస్థితుల మధ్య దగాపడుతూ దిక్కుదోచని రైతులు రుణమాఫీల కోసం ప్రభుత్వాలను అర్థిస్తున్నాయి. ఎన్నో రంగాలకు ఉదారంగా రాయితీలిస్తూ వారి అప్పులను మాఫీ చేస్తున్న ప్రభుత్వాలు రైతుల రుణాలను మాఫీ చేయడానికి ఎందుకు వెనుకడుగు వేస్తున్నాయో అర్థంకావడం లేదు. ప్రభుత్వరంగ సంస్థలు నష్టాల పాలయితే వాటిని ఆదుకోవడంలో అలసత్వంవహిస్తూ, ప్రైవేటీకరణ ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ వ్యవస్థలు నష్టపోతే, వాటిని ఆదుకోవడానికి ముందుకు రావడంలో గల ఔచిత్యం అర్థం కావడం లేదు. దశాబ్దాల తరబడి సాగుతున్న ప్రహసనానికి స్వస్తి చెప్పాలి. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఆందోళన కలిగిస్తున్నది. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే రైతాంగం వ్యవసాయానికి పూర్తిగా స్వస్తిచెప్పక తప్పదు. ఈ విషయంలో కేంద్రం పెద్ద మనసుతో ఆలోచించాలి. దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ అందించాలి. మరో సంవత్సరంలో జరగబోయే పార్లమెంటు వివిధరాష్ట్రాల ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీలు ఉచిత విద్యుత్ విషయంలో, రైతు రుణమాఫీవిషయంలో తమ మేనిఫెస్టోల్లో స్పష్టత ఇవ్వాలి. రైతులను ఇబ్బంది పెట్టబోమని ప్రస్తుత ప్రభుత్వాలు చట్టబద్ధమైన హామీ ఇవ్వాలి. అధికారంలోకి వస్తామని భావిస్తున్న పార్టీలు కూడా రైతు సమస్యల విషయంలో తమ నిర్ణయాలను స్పష్టం చేయాలి. ఉద్యోగులకు ఇస్తున్న సదుపాయాలు రైతులకు కూడా వర్తింపచేయాలి. రైతుల జీవితాలకు భద్రత కల్పించాలి. మూడెకరాలలోపు వ్యవసాయ భూములు గల రైతులకు పెన్షన్ సదుపాయం కలుగ చేయాలి. ●

# ఆర్థికాభివృద్ధిలో జలరవాణా కీలకం

యేచన్ చంద్రశేఖర్

భారతదేశంలో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న జాతీయ సముద్రయాన దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇది ప్రతి సంవత్సరం డిసెంబర్‌లో జరుపుకునే జాతీయ నేవీ దినోత్సవంలా కాక ప్రధానంగా పౌర షిప్పింగ్‌కు సంబంధించి జరుపుకునే వేడుక. ప్రపంచంలోని ఒక మూల నుండి మరొక మూలకు వస్తువులను రవాణా చేయడంలో అత్యంత చక్కటి వ్యవస్థీకృత, సురక్షితమై, బలమైన పర్యావరణహితంగా ఖండాంతర వాణిజ్యం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో అవగాహనను విస్తరించడానికి జాతీయ సముద్ర దినోత్సవం ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. భారతదేశానికి సంబంధించినంత వరకు మొట్టమొదటిసారి 5 ఏప్రిల్ 1919న సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ వారి నౌక ఎస్ఎస్ లాయల్టీ ముంబై నుండి లండన్ వరకు జరిపిన ప్రయాణం జ్ఞాపకార్థం. జాతీయ సముద్రయాన దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5వ తేదీన జరుపుకుంటారు. ఈ సందర్భంగా 30మార్చి నుండి 5 ఏప్రిల్ వరకు మర్చంట్ నేవీ వీక్‌గా భారత ప్రభుత్వం హోం వ్యవహారాలు, ఓడరేవుల మంత్రిత్వశాఖలు ప్రకటించాయి. భారతీయ సముద్ర పరిశ్రమ అభివృద్ధికి మరింత దోహదపడాలనే లక్ష్యంతో 22 ఫిబ్రవరి 2021న ప్రధాన మంత్రి మారిటైమ్ ఇండియా విజన్ 2030ని ప్రకటించారు. గత సంవత్సరం జాతీయ సముద్రయాన దినోత్సవం సందర్భంగా కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ సహాయమంత్రి ఈ దృక్పథాన్ని నెరవేర్చడానికి ప్రపంచ భాగస్వామ్యాలను ప్రోత్సహించాల్సిన అవసరం గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రపంచ వాణిజ్యం సముద్ర పరిశ్రమకు జీవనాధారం. అది లేకపోతే ఈ పరిశ్రమకు ఉనికే లేదు. ప్రపంచవాణిజ్యంలో



భాగంగా 95 శాతం కంటే ఎక్కువ సరుకు రవాణా అంటే సాలీనా దాదాపు 11 బిలియన్ టన్నులు జలమార్గం ద్వారానే జరుగుతుంది. ఒకింత నమ్మశక్యం కానప్పటికీ ఇదంతా కూడా కేవలం 50వేల వాణిజ్య నౌకల ద్వారా జరుగుతుంది. వాణిజ్య నౌకల నిర్మాణం, పటిష్టత, ఓడరేవుల సామర్థ్యం ప్రపంచ వాణిజ్యంపై ఎంతో ప్రభావాన్ని చూపుతాయి. ఇందుకు ఉదా హారణంగా 2020లో సుజాయ్ కెనాల్‌లో ఎవర్ గివెన్ వాణిజ్య నౌక మునక గురించి ప్రస్తావించవచ్చు. సముద్ర గర్భం నుండి ఈ నౌక విడుదలయ్యే వరకు 60బిలియన్ డాలర్ల విలువైన ప్రపంచ వాణిజ్యం స్తంభించిపోయింది. మిగతావాటితోపాటు ఈనౌకలో ప్రత్యేకించి టాయిలెట్ కాగితం తయారీకి కావలసిన కలప గుజ్జు ఉండడంతో టాయిలెట్ పేపర్‌కు తీవ్ర కొరత ఏర్పడింది. ఈ కొరత కొవిడ్-19మహమ్మారి కారణంగాకాక జలరవాణాలో ఉత్పన్నమైన సంక్షోభం కారణంగా ఏర్పడిన ప్రత్యక్ష ప్రభావం. పర్యావరణ పరిరక్షణకు సముద్ర పరిశ్రమ అత్యంత కీలకమైనది. 90 శాతం ప్రపంచ వాణిజ్యం జలరవాణా ద్వారా జరుగుతున్నప్పటికీ ప్రపంచ జిహెచ్‌జి ఉద్గారాలలో షిప్పింగ్ పరిశ్రమ నుండి వెలువడేది కేవలం 1.7 శాతం మాత్రమే. దీని అర్థం టన్ను కిలోమీటర్‌కు జిహెచ్‌జి ఉద్గారాల విషయానికి వస్తే షిప్పింగ్ అత్యంత సమర్థవంతమైన రవాణా విధానం అన్ని స్పష్టమవుతోంది. పర్యావరణ ప్రభావాన్ని మరింత తగ్గించేందుకు పరిశ్రమ తీవ్రంగా కృషి చేస్తోంది. 2008 స్థాయిలతో పోలిస్తే 2050 నాటికి షిప్పింగ్ నుండి జిహెచ్‌జి ఉద్గారాలను కనీసం 50శాతం తగ్గించాలని 2015లో ఐఎంఒ లక్ష్యంగాపెట్టుకుంది. 2008-2018మధ్య ఉద్గారాలు 3.2శాతం తగ్గడంతో ఈ లక్ష్య సాధనలో విజయం సాధిస్తుందని ఆశిద్దాం. ప్రస్తుతం భారతదేశ తీర భద్రత మూడుఅంచెల నిర్మాణం ద్వారా నిర్వహించబడుతుంది. ఇండియన్ నేవీ ఇంటర్నేషనల్ మారిటైమ్ బౌండరీ లైన్‌లో గస్తీ నిర్వహిస్తుంది. అయితే ఇండియన్ కోస్ట్‌గార్డ్ 200 నాటికల్ మైళ్ల వరకు పెట్రోలింగ్ నిఘాను నిర్వహిస్తుంది. ●

# కోర్టులు ప్రజాస్వామ్యానికి గొడుగులు!

పూసాల సత్యనారాయణ

కంచే చేను మేస్తే దిక్కెవ్వరు? పాలకులే అవినీతికి పాల్పడితే ఇంకెక్కడిది ప్రజాస్వామ్యం? కరుడుగట్టిన నేరస్తులే ముఖ్యమంత్రులు, మంత్రులుగా ఎన్నికై రాజ్యాంగం కాపాడుదామని ప్రజాస్వామ్యాన్ని రక్షించే ప్రజలకు నిస్వార్థ నిష్పక్షపాత సేవ చేస్తామని త్రికరణశుద్ధిగా చేసిన ప్రమాణాలు నిలిస్తే ఒట్టు. భారత రాజ్యాంగం తెలిసిన ప్రజాప్రతినిధులు ఎంత మంది ఉన్నారు? వారిలో పరిపాలన దక్షత ఉందా? న్యాయవ్యవస్థపై కనీస పరిజ్ఞానం ఉన్న రాజకీయ నాయకులు అసలు ఉన్నారా? కేంద్రమంత్రి కిరణ్‌రిజిజూ చేసిన వ్యాఖ్యలపై 320 మంది న్యాయవాదులు ఎందుకు తీవ్ర నిరసన తెలియచేస్తున్నారు. అత్యున్నత కార్యాలయంలో న్యాయశాఖ మంత్రిగా ఉండి న్యాయవాదులను యాంటీ ఇండియా గ్యాంగ్ అని సంబోధించి వారిని కించపరచడం ఎంతవరకు సమంజసం? చట్టాలను పరిరక్షించుటకు జీవితాలను అంకితం చేస్తున్నవారిపై బాహాటంగా విమర్శించడం ఎట్టి పరిస్థితిలోనూ సహించేది లేదని న్యాయవాదులు మూకుమ్మడిగా గళం ఎత్తారు. అర్హత లేని వారిని అందలం ఎక్కిస్తే ఇలాగే ఉంటుంది. దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ అయి తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనిష్ సిసోడియాకు ఎందుకు ఎదురుదెబ్బ తగిలింది? తనకు బెయిల్ మంజూరీ చేయాలని వేసిన పిటిషన్ రోస్ అవెన్యూకోర్టు ఎందుకు నిరాకరించింది? ఆయనపై అభియోగాలు చాలా తీవ్రమైనవని బెయిల్ ఇస్తే సాక్ష్యాలను తారుమారు చేసే ప్రమాదం ఉందని సాక్షులను బెదిరించే అవకాశం కూడా ఉందని ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించడం సరైనదని విశ్లేషకుల అభిప్రాయం. ఉన్నతమైన పదవిలో ఉండి ఢిల్లీ లిక్కర్ స్కాంలో అభియోగాలు ఎదుర్కోవడం ప్రజాస్వామ్యం నవ్వుల పాలవుతుంది. వార్త ఆగదు నిజం దాగదు. దానికి ఎంతటి వారైనా మూల్యం చెల్లించుకోకతప్పదు. నీతివంతమై నిజాయితీకి నిలువెత్తుగా ఉండే ఆమ్ ఆద్మీ పార్టీకి ఢిల్లీ ప్రజలు అధికారం కట్టబెడితే చేసే నిర్వాకంఇదేనా? ఇటువంటి గడ్డు కాలంలో ప్రజాస్వామ్యం ఎక్కిఎక్కి ఏడుస్తుంటే కన్నీరు తుడిచి తల్లిలా అక్కున చేర్చుకొని రక్షించేది కోర్టులు మాత్రమే. తెలంగాణ కొరకు తెగించి కొట్లాడి సాధించింది. అంతటి చరిత్ర ఉన్న బిఆర్ఎస్ తక్కువ కాలంలో ఎక్కువ ప్రగతి సాధించి రికార్డులు బద్దలుకొట్టింది అనడంలో అతిశయోక్తి లేదు. హైదరాబాద్‌కు ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చింది బిఆర్ఎస్ మాత్రమేనని ఘంటాపథంగా చెబుతున్న తరుణంలో ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ముఖ్య



మంత్రి కుమార్తె కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పలుమార్లు ప్రశ్నించడం తెలంగాణ రాజకీయాలలో గాలిదుమారం సృష్టించింది. నిప్పు లేనిది పొగరాదు అన్నట్లు కవిత నీతి నిజాయితీని సంకోచిస్తున్నారు. ఈ తీవ్రమైన ఆరోపణలు తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బిజెపి ప్రయత్నించదని ఒక్కొక్క ఎమ్మెల్యేకు వంద కోట్లతో పాటు పదవులు కాంట్రాక్టులతో బేరంకుదిర్చే ప్రయత్నం చేశారని, అడ్వాన్స్ డబ్బుతో మొయినాబాద్‌లోని ఫైలెట్ రోహిత్‌రెడ్డి హౌస్‌కు వచ్చారని బిఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ఇది దేశవ్యాప్తంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి గట్టి ఎదురుదెబ్బతగిలింది. ఈ ఆరోపణలపై విచారణలు పూర్తి అయి కోర్టులో తేలేవరకు ఏది నిజమో ఏది అబద్ధమో చెప్పలేని పరిస్థితి ఉంది. స్వామీజీలకు ఆధ్యాత్మికవేత్తలకు రాజకీయాలతో సంబంధం ఎందుకు? పరిపాలకులకు మతాధికారులతో చేతులు కలపడం ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడమే. అటువంటి ప్రభుత్వం పేకమేడల్లా కూలిపోక తప్పదు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడగట్టుకొని కేంద్ర ప్రభుత్వంపై యుద్ధాలు ప్రకటించడంతో అభివృద్ధి కుంటుపడుతుంది. ఆవులు ఆవులు కుమ్ములాడితే మధ్యన లేగల కాళ్లు విరిగినట్లుగా ఉంది. నేటిరాజకీయ పరిస్థితి. ఇటీవల చోటు చేసుకున్న టిపిఎస్‌సి ప్రశ్నపత్రం లీకేజి రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. ఒక వైపు విచారణలు మరోవైపు అరెస్టులు కొనసాగుతున్నాయి. రోజురోజుకు అనేక కొత్త విషయాలు వెలుగులోనికి వస్తున్నాయి. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు ఉంది నేటి భారతదేశ రాజకీయాలు. ఉన్నతాధికారులు మంత్రులు నీతి నిజాయితీగా ఉంటే అవినీతికి అర్రులు చాచకుండా ఉంటే దర్యాప్తు సంస్థలకు పోలీసు వారికి కోర్టువారికి చేతి నిండా పనిఉండేనా? పరిపాలకుల నీతి నిజాయితీ ఏ పాటి ఉందో తేటతెల్లం అవుతుంది. ప్రశ్నపత్రాల లీకేజీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. ప్రతిభ ఉన్నవారికి అన్యాయం జరగకుండా చూడాలి. దీనికి రాష్ట్రప్రభుత్వం బాధ్యత వహించాలి. డబ్బున్న అనర్హత వ్యక్తి అధికారంలోనికి వస్తే దొంగకు తాళపు చెవి ఇచ్చినట్లే అవుతుంది. దేశం గురించి లెక్చర్ ఇచ్చేవారు తన సొంత రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వంపై ఉంది. ఉట్టి కెగురనమ్మ స్వర్గానికి ఎలా ఎగురుతుంది. అధికారం పీఠం కొరకు అహర్నిశలు కొట్లాడుకునే రాజకీయ పార్టీలు ప్రజాక్షేమాన్ని పట్టించుకునేదెక్కడా? ఆర్థిక సంక్షోభం ఒకవైపు, సామూహిక హత్యాచారాలు మరోవైపు, కొమ్ముకాస్తున్న కాలుష్యం ఇంకొక వైపు, సందట్లో సడేమియాలా విజృంభిస్తున్న కరోనా మనిషి ఊపిరి తీస్తుంది. కోట్లు కుమ్మరించి నిర్వహించుతున్న ఉప ఎన్నికలు దేశాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని రక్షించేది అవినీతిపరులను శిక్షించేది న్యాయస్థానాలు మాత్రమే. ప్రజలు చైతన్యవంతులై ఓటునే ఆయుధంగా చేసుకొని ప్రజాస్వామ్యాన్ని పట్టాలపై ఎక్కించే సమయం ఆసన్నమయింది. ●

# ప్రజావాక్కు



## విద్యాహక్కు చట్టంలో లొసుగులు

పదమూడేళ్లక్రితం ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు చట్టం తీసుకురావడం వెనుక ముఖ్యోద్దేశ్యం అందరుపిల్లలు స్కూళ్లకు వెళ్లడం, చేరినవారు కనీసం 10వ తరగతి వరకు కొనసాగడం, వారందరూఅర్థవంతంగా చదువునేర్చుకోవడానికి అనువైన, ప్రోత్సాహకరమైన, స్వేచ్ఛాపూరిత వాతావరణం పాఠశాలల్లో కల్పించడం. 6-14వయస్సు ఉన్న పిల్లలందరికీ ప్రాథమిక విద్యను హక్కుగా మారుస్తూ సమున్నత ఆదర్శాలతో పట్టాలెక్కిన ఈచట్టం ఆచరణలో చతికిలపడింది. దేశంలోని ప్రైవేట్ స్కూళ్లన్నీ 25శాతంసీట్లను నిరుపేద విద్యార్థులకు కేటాయించాలనే నిబంధనను బేఖాతరు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలను నియంత్రించే సరైన పర్యవేక్షణ లేకపోవడంవల్ల క్షేత్రస్థాయిలో చట్టం అమలు అభాసుపాలు అవుతున్నది. విద్యాహక్కు చట్టం సక్రమంగా అమలు కాకపోవడం వల్ల దేశంలో ఆరు కోట్లమంది పిల్లలు పాఠశాల ముఖమే చూడటం లేదని, 25 శాతం బాలబాలికలు ఐదో తరగతిలోనే బడి మానివేస్తున్నట్లు జాతీయ సాక్షరమిషన్ వార్షికనివేదిక తెలియచేస్తోంది. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక వసతుల, సిబ్బందిలేమి ఇందుకు ముఖ్య కారణం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి!

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్రమంత్రి కెటిఆర్ కేంద్రానికి బహిరంగ లేఖ రాయడం అందరూ స్వాగతించాలి. మన రాష్ట్ర ముఖ్యమంత్రి తరచూ ఢిల్లీ వెళ్లినా ప్రైవేటీకరణ వద్దని కేంద్రాన్ని కోరడం లేదు. ప్రైవేటీకరణ తమకు ఆమోదయోగ్యమైతే అదే విషయం ప్రజలకు చెప్పాలి. ఇది తెలుగుప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం. ఇప్పటికే ఆంధ్రా బ్యాంక్ కనుమరుగైపోయింది. తెలుగు ప్రజలంతా ముక్తకంఠంతో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అందరినీ కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయండి

రాష్ట్రంలో 11యూనివర్సిటీలలో బోధన, పరిశోధన తగినంత మంది ప్రొఫెసర్లులేక ఉన్నత విద్యారంగం యూనివర్సిటీలలో కుంటుపడుతుంది. నియామకాలు జరగక చాలా సంవత్సరాలు అవుతుంది. పి.హెచ్.డి పట్టాలు పొందిన డాక్టరేట్ అర్హత కలిగిన నిరుద్యోగులు ప్రొఫెసర్ నియామకం కోసం సంవత్సరాల కొద్దీ ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో అన్ని పోస్టులు నింపుతున్నారు కానీ ప్రొఫెసర్ పోస్టులను నింపకపోవడం బాధాకరం.

-రాపాక రవీందర్, జనగాం

## మరో పెద్ద స్కాం?

అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో పాలకులు మరో మోసానికి తెరలేపారు. నిన్ననే మంత్రిగారు అమరావతిలో గోతులు పూడ్చడానికి రూ.లక్షల కోట్లు గుమ్మరించాలా అని ప్రశ్నించారు. సామాన్యులకు దీని వెనుక దాగున్న కుతంత్రం అర్థం కాదు. కానీఇప్పుడు ఆఇళ్లస్థలాల గోతులు పూడ్చేనెపంతో ప్రజల సొమ్ము కైంకర్యం చేయడానికి వేసిన ఎత్తుగడ మాత్రమే. ఇప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా ఇలా స్థలాలు ఇచ్చిన ప్రతిచోటా భారీగా దోచుకున్నారు. కొండలు, గుట్టలు, అడ్డంగా తవ్వుకుపోయి ప్రజాధనం కొల్లగొట్టారు. ప్రతి సంక్షేమపథకం వెనుక భారీ కుంభకోణాలుదాగి ఉంటున్నాయి. కేంద్రపెద్దల అండదండలు ఉన్నంత వరకు ఈ కార్యక్రమాలు నిరంతరం, నిర్విఘ్నంగా కొనసాగుతాయనడంలో ఎటువంటి సందేహంలేదు. ఢిల్లీ పర్యటనల చిదంబర రహస్యంకూడా ఇదే. అప్పుతెచ్చుకోవడం, అక్కడి వారికి కావలసిన ఎన్నికల నిధులు సమకూర్చడం? ప్రజలందరూ ఇప్పుడిప్పుడే ఈ వాస్తవాలను గ్రహిస్తున్నారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ఎవరొచ్చినా చేసేదేమీ ఉండదు

తెలంగాణలో బి.ఆర్.ఎస్ పాలనముగియడానికి మరో తొమ్మిది నెలలు మిగిలి ఉంది. అధికారంలో ఉన్న ఈ తొమ్మిదేళ్లలోను బి.ఆర్.ఎస్ నాయకులు రాష్ట్రానికిమంచి చేయాలని తపించారు. ప్రజలకు చేయగలిగిదంతా చేశారు. తమపాలనలో వినూత్న పథకాలన్నింటినీ ప్రవేశపెట్టారు. దేశమంతా తెలంగాణవైపు చూసేలా చేశారు. మెట్రో సర్వీసులు, ఫ్లైఓవర్లు ఎటువైపు చూసినా కనబడుతున్నాయి. బి.ఆర్.ఎస్ నాయకులు గతంలో ఎన్నడూలేని విధంగా విద్య, వైద్య, సాంకేతిక రంగాలను అభివృద్ధి చేశారు. అయితే ఇవేమీ చూడలేక కళ్లు మూసుకున్న బిజెపి కాంగ్రెస్‌లు సాధారణ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి మేము వస్తామంటే మేము వస్తామని కొట్లాడుకుంటున్నారు. ఈ రెండు పార్టీల్లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా జరిగేవి కొట్లాటలు. మతకలహాలేకానీ అభివృద్ధి కాదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి

ఈ నెలలో ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ ప్రారంభం అయింది. ఈ సమయంలో ప్రభుత్వ యంత్రాంగం సహిరి, ఇఫ్తార్ వేళలలోకరెంట్ కోతలేకుండా చూడాలి. అలాగే ప్రార్థనా మందిరాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. అలాగే ముస్లింలకు అవసరమయ్యే వస్తువులు మార్కెట్లో విరివిగా దొరికే విధంగా చూడాలి. రంజాన్ నెలలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చూడాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

# జడ్జీల కొరతవల్లనే కోర్టుల్లో పెరుగుతున్న పెండింగ్ కేసులు

## ఇండియా జస్టిస్ 2022 నివేదిక స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** దేశంలోని వివిధ కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్య కేసులకు అనుగుణంగా లేకపోవడంవల్లనే దఖలయిన వ్యాజ్యాలు పెండింగ్‌లో పేరుకుపోతున్నట్లు తెలుస్తోంది. ఇండియా జస్టిస్ రిపోర్టులో కొన్ని కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. మంజూరయిన పోస్టులు భర్తీకాక జడ్జిపోస్టులు ఖాళీలవల్లనే కేసుల పెండింగ్ పెరుగుతున్నట్లు తేలింది. 2022 డిసెంబరునాటికి మంజూరయిన పోస్టులు 1108 మంది వరకూ హైకోర్టుల్లో ఉండాల్సి ఉంటే ప్రస్తుతం 778 మంది మాత్రమే హైకోర్టుల్లో పని చేస్తున్నారు. ఇక దేశవ్యాప్తంగా సబార్డినేట్ కోర్టుల్లో 24,631 మంది న్యాయమూర్తుల పోస్టులకు అనుమతులుంటే 19,288 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అందువల్లనే కేసులు పెండింగ్ పెరిగిపోతున్నట్లు తేలింది. ఎక్కువ రాష్ట్రాల్లో ఐదేళ్లకుమించి జడ్జిల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మరి కొన్నింట ఐదేళలోపుగా భర్తీకాని రాష్ట్రాలుకూడా ఉన్నాయని నివేదికలో వెల్లడి అయింది. హైకోర్టుస్థాయిలో ఉత్తరప్రదేశ్‌లో అత్యధికకేసులు పెండింగ్‌లో ఉన్నాయి. 11.34 సంవత్సరాలనుంచి కేసులు పెండింగ్‌లో ఉంటే బెంగాల్‌లో 9.9 ఏళ్లనుంచి పెండింగ్‌లో ఉంటున్నాయి. హైకోర్టుల్లో అతితక్కువకాలం కేసులు పెండింగ్‌లో ఉన్న రాష్ట్రం త్రిపుర ఒక్కటే చేడాదికిమించి కకేసులుపెండింగ్‌లో లేవు. సిక్కింలో 1.9 ఏళ్ల మేఘాలయలో 2.1 ఏళ్ల పెండింగ్‌లో ఉంటున్నట్లు ఐజెఆర్‌నివేదిక వెల్లడించింది. అలాగే ఒక్కో న్యాయమూర్తి సగటున విచారించాల్సిన కేసులు కూడా పెరుగుతున్నాయి. 22 రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లోకూడా ఇదే పరిస్థితి నెలకొంది. 2018:19నుంచి 2022వరకూ చూస్తే జాతీయ సగటు ఆరు శాతం పాయింట్లు మెరుగుపడ్డాయి. 88.5 శాతం నుంచి 94.6 శాతంగా హైకోర్టుల్లో ఉంది. దిగువకోర్టుల్లో 3.6 పాయింట్లు తక్కువ ఉన్నాయి. 93శాతంనుంచి 89.4శాతానికి మెరుగుపడింది. త్రిపురలో జిల్లాకోర్టుల్లో వందశాతం లక్ష్యాలుసాధించింది. 2018:19లో నాలుగు హై కోర్టులు మాత్రమే కేస్‌క్లియరెన్స్ రేట్‌లో నూరుశాతం లక్ష్యాలతో ఉన్నాయి. అదే 2022లో 12 హై కోర్టులకు పెరిగింది. కేరళ, ఒడిశా రాష్ట్రాల్లో అత్య ధిక క్లియరెన్స్ రేటింగ్‌తో ఉన్నాయి. 156 శాతం, 131శాతం ఈరాష్ట్రాల్లో కేసుల క్లియరెన్స్ ఉంది. రాజస్థాన్ 65శాతం, బాంబే 72శాతం కేసుల క్లియరెన్స్‌తో తక్కువ రేటింగ్‌లో ఉన్నాయి. అలాగే కోర్టు ల్లో కొత్త జడ్జిలు వచ్చినా తగినంత విస్తీర్ణం కూడా లేదు. భవ నాల సమస్యకూడా వెంటాడుతోంది. 20 22లో 24,631 మంది మంజూరయిన న్యాయమూర్తులకు 21,014 కోర్టుహాళ్లు ఉన్నాయి. 14.7శాతం కొరత ఉంది. ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, ఉత్తరా ఖండ్‌లలో ముగ్గురు న్యాయమూర్తులకు కోర్టుహాళ్లే లేవు. కేవలం నాలుగు రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలితప్రాంతాల్లో మాత్రమే న్యా య మూర్తుల సంఖ్యకు సరిపడా కోర్టుహాళ్లు ఉన్నాయి.



# ఇంతకీ ఆ 20వేల కోట్ల పెట్టుబడులు ఎవరివి?

## మరోసారి గళం విప్పిన ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** ఆదాని కంపెనీల్లో 20 వేల కోట్లు ఎవరు పెట్టుబడిపెట్టారని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మరోసారి ప్రశ్నించారు. డొల్లకంపెనీల సాయంతో ఆదానిగ్రూప్‌కంపెనీల్లో పెట్టుబడులు ఎవరుపెట్టారో ప్రధానిమోడీ స్పష్టంచేయాలని, తన వాణిజ్యమిత్రుడికి సహకరించడంవల్లనే ప్రధాని నోరుమెదపలేకపోతున్నారని ధ్వజమెత్తారు. అంతేకాకుండా గౌతమ్ ఆదానికి ప్రధానిమోడీకి ఉన్న సంబంధాలు వెల్లడించాలని పట్టుబట్టారు. పార్లమెంటులో తాను ఒకే ఒక్కప్రశ్నవేసానని, 20 వేల కోట్లు డొల్లకంపెనీల్లో ఎవరుపెట్టుబడులుపెట్టారని ప్రశ్నించానని, ఆయన ఇంతమొత్తం సమీకరించలేరని ఆయన మౌలి కవనరుల వ్యాపారానికి వచ్చారని, ఈ సొమ్ములు ఎక్కడినుంచి వచ్చాయి. ఎవరిసొమ్ము ఈ పెట్టుబడులు అని ప్రశ్నించినా సమాధానం రాలేదన్నారు. ఈకంపెనీలు ఇపుడు రక్షణరంగంలోపనిచేస్తున్నాయని, ఒక చైనా దేశీయుడికి కూడా ఇందులోప్రమేయం ఉందని, ఈ చైనీయుడు ఎవరని ఎవ్వరూ ఎందుకు ప్రశ్నించడంలేదని రాహుల్ పేర్కొన్నారు. ఒక ప్రైవేటు విమానంలో ఆదానితో రిలాక్స్ అవుతున్న ఫోటోలను కూడా రాహుల్‌పార్లమెంటులోప్రదర్శించారు. ఎయిర్‌పోర్టులు, రక్షణరంగంపరంగా శ్రీలంక బంగ్లాదేశ్‌లలో చేసిన ప్రకటనలు కూడా ఆయన గుర్తుచేసారు. ఆస్ట్రేలియాలో స్టేట్‌బ్యాంకు ఛైర్మన్‌తో కలిసి ఉన్న ఫోటోలు ప్రదర్శించారు. ఈ ప్రశ్నలు వేసిన వెంటనే తన వ్యాఖ్యలను పార్లమెంటు రికార్డులనుంచి తొలగించారని, మైకులు బంద్‌చేసారన్నారు. స్పీకర్‌కు తాను ఇదే విషయమై లేఖను కూడా రాసానని, రక్షణరంగం, ఎయిర్‌పోర్టులపై వచ్చిన ప్రెస్ క్లిప్పింగ్‌లతో పంపించానని, ఇందుకు ఆధారంగా ఉన్న పత్రాలు, న్యాయపరమైన పత్రాలను కూడాప్రస్తావించానన్నారు. తన ప్రసంగానికి ఇవేమూలం అని కూడా స్పష్టంచేసానని, నేనేమీ సొంతంగా ఈ ప్రసంగంచేయలేదని, సుదీర్ఘంగా జరిపిన సమీకరణ తర్వాతనే సాధించినట్లు తెలిపారు. లండన్‌లో భారత ప్రజాస్వామ్యంపై వ్యాఖ్యలుచేసి కించపరిచానని బిజెపి ఎంపిలు ఆరోపించారని, ఇదేవిషయమై ఒక ఎంపిగా పార్లమెంటులో తన వివరణ ఇచ్చే హక్కు తనకు ఉందని లేఖరాసానని అయినా కూడ ఆసమాధానం లేదని అన్నారు. స్పీకర్ ఛాంబర్‌కు కూడా వెళ్లానని, వివరంగా చెప్పినతర్వాత స్పీకర్ చిరునవ్వు నవ్వి తాను అనుమతించలేనని చెప్పారన్నారు. ఆదాని డొల్లకంపెనీలకు వెళ్లిన 20 వేల కోట్లు ఎవరివన్న ప్రశ్నలపై ప్రధాని మోడీని రక్షించేందుకు ఇదంతా కుట్ర పూరితంగా ఆడుతున్న నాటకమని రాహుల్ ధ్వజమెత్తారు.

# ప్రపంచదేశాల్లో 68.41 కోట్ల వైరస్ బాధితులు

## 68.32 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 4:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మంగళవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.41 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 68.32 లక్షలమందిచనిపోయారు. మరో 39,904 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.72కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.01 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.79 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.31 లక్షలమంది చనిపోయారు. మరో 6422 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.17 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.57 కోట్లకుపైగా కరోనా కేసులు వెలుగులోకిరాగా 16.22 లక్షలమందిచనిపోయారు. మరో 7150 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 12.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.77 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియాదేశాల్లో మొత్తం 21.53 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 15.41 లక్షలమందిచనిపోయారు. మరో 15,551 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 19.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.83 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,70,903 మందిపరిస్థితి మరింత విషమించింది. ఆఫ్రికా దేశాల్లో 1.28 కోట్లకుపైగా బాధితులువెలుగులోకిరాగా వారిలో ఇప్పటివరకూ 2,58,664 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,72,498 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,715 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,52,651 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెలువరించాయి.

# ఆపదలో ఉన్న వారికి సేవ చేయాలి

## ప్రపంచ దేశాలకు ప్రధాని మోడీ పిలుపు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** విపత్తులను తట్టుకోగలిగే మౌలిక సదుపాయాలకు సంబంధించిన పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పునరుద్ఘాటించారు. రవాణా మౌలిక సదుపాయాలు ఎంత ముఖ్యమైనవో సామాజిక, డిజిటల్ మౌలిక సదుపాయాలు కూడా అంతే ముఖ్యమైనవంటూ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. విపత్తు తట్టుకునే మౌలిక సదుపాయాలపై కూటమి కోసం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సదస్సులో ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. ప్రకృతి వైపరీత్యాలను, వాటిని ఎలా ఉత్తమంగా నిర్వహించవచ్చు అనే విషయాల గురించి ప్రధాని మోడీ ఈ సందర్భంగా పలు సూచనలను చేశారు. ప్రధాని మోడీ మాట్లాడుతూ, మిత్రులారా, ప్రతి దేశం ఇటీవల కాలంలో వివిధ రకాల విపత్తులను ఎదుర్కొంటుంది. విపత్తులను తట్టుకోగలిగే మౌలిక సదుపాయాలకు సంబంధించిన స్థానిక పరిజ్ఞానాన్ని సమాజం తప్పనిసరిగా అభివృద్ధి చేయాలి. మౌలిక సదుపాయాలను ఆధునీకరించేటప్పుడు అటువంటి పరిజ్ఞానాన్ని తెలివిగా ఉపయోగించాల్సిన అవసరం ఉంది. స్థానిక పరిజ్ఞానంతో కూడిన ఆధునిక సాంకేతికతలు స్థితిస్థాపకతకు, నిర్వహణకు గొప్పవిగా ఉంటాయి అని ప్రధాని మోడీ అన్నారు. విపత్తు నిర్వహణ వేదిక ప్రాముఖ్యత గురించి ప్రధాని మోడీ మాట్లాడుతూ, కేవలం నాలుగు సంవత్సరాలలో 40 దేశాలు సిడిఆర్‌ఐలో భాగమయ్యాయి. గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్, చిన్న, పెద్ద దేశాలు దీని ద్వారా ఏకతాటిపైకి రావడంతో ప్రాధాన్యతలను గుర్తుంచుకోవాలి. ఈ సంవత్సరం థీమ్ స్థితిస్థాపకత, సమగ్ర మౌలిక సదుపాయాలను అందించడం. ఆపద సమయంలో కూడా మౌలిక సదుపాయాలు ఎవరినీ వదిలిపెట్టకుండా ప్రజలకు సేవ చేయాలి. ఇంకా, మౌలిక సదుపాయాలపై సమగ్ర దృక్పథం అవసరం. రవాణా మౌలిక సదుపాయాలతో పాటు సామాజిక, డిజిటల్ మౌలిక సదుపాయాలు కూడా ముఖ్యమైనవి ని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు.

# మోడీని గెలిపించింది డిగ్రీ కాదు:

## ఎన్సిపి నేత అజిత్ పవార్ ఆసక్తికర వ్యాఖ్యలు



**ముంబై, ఏప్రిల్ 4:** ప్రధాని మోడీ డిగ్రీపై ఆమ్ ఆద్మీ పార్టీ వ్యక్తం చేస్తోన్న అనుమానాలను ఎన్సీపీ నేత అజిత్ పవార్ తప్పుపట్టారు. మంత్రుల డిగ్రీల గురించి ప్రశ్నించడం సరికాదని, ఆ మంత్రి ప్రజల కోసం ఏం చేశాడనేది చూడాలని సూచించారు. 2014లో ప్రజలు మోడీ డిగ్రీలు చూసి ఆయనకు ఓటేశారా? అప్పటికే ఆయనకున్న ప్రజాకర్షణే గెలిపించింది. నాటి నుంచి తొమ్మిదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్నారు. ఈ సమయంలో ఆయన డిగ్రీ గురించి ప్రశ్నించడం సరికాదు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి అంశాల్లో ఆయన్ను మనం ప్రశ్నించాలి. డిగ్రీ అనేది ఇక్కడ ముఖ్యం కాదు. ఆయన డిగ్రీపై స్పష్టత వస్తే, ద్రవ్యోల్బణం తగ్గిపోతుందా? ప్రజలకు ఉద్యోగాలు వస్తాయా? అని పవార్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో భాగంగా ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. మోడీ డిగ్రీకి సంబంధించిన సమాచారాన్ని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు అందించాలంటూ గుజరాత్ యూనివర్సిటీని ఆదేశిస్తూ ఏడేళ్ల క్రితం కేంద్ర సమాచార కమిషన్ ఇచ్చిన ఆదేశాలను గుజరాత్ హైకోర్టు కొట్టేసిన విషయం విదితమే. అయితే ఆ తీర్పుతో మోడీ విద్యార్హత విషయంలో మరంత అనుమానం పెరిగిందని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. మోడీ విద్యావంతుడైతే పెద్ద నోట్ల రద్దు వంటి నిర్ణయాలు తీసుకుని ఉండకపోయేవారన్నారు. ఈ విమర్శలను బిజెపి తిప్పికొడుతోంది. తన ప్రభుత్వ అవినీతిని దర్యాప్తు సంస్థలు క్రమంగా రుజువులతో వెలికితీస్తున్న నేపథ్యంలో కేజ్రీవాల్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నట్లు ఉందని బిజెపి ఆక్షేపించింది.

# భారత్ అడ్డాలో చైనా పాగా!



**చైనా, ఏప్రిల్ 4:** భారత్‌తో సత్సంబంధాల కోసం పశ్చిమ దేశాలు ఉవ్విళ్లూరుతున్న ప్రధాన కారణాల్లో హిందూ మహా సముద్రం ఒకటి. భౌగోళికంగా ఈ సముద్రంలో భారత్ అత్యంత వ్యూహాత్మక స్థానంలో ఉంది. దీనిలో పసిఫిక్-హిందూ మహాసముద్రాల్లోకి పరస్పరం ప్రయాణించేందుకు ఉన్న షార్ట్‌కట్ మార్గమైన మలక్కా జలసంధి ఇక్కడే ఉంది. దీని నుంచి యేటా 90వేల నౌకలు ప్రయాణిస్తాయి. వీటిల్లో సుమారు 9.4 బిలియన్ టన్నుల సరుకులు రవాణా అవుతాయి. ప్రపంచ వాణిజ్యంలో 40శాతం ఇక్కడి నుంచే జరుగుతోంది. దీనికి కొన్ని కిలోమీటర్ల దూరంలోనే భారత్‌కు చెందిన అండమాన్ దీవులు ఉన్నాయి. ఇక్కడ భారత త్రివిధ దళాల సంయుక్త కమాండ్ ఉంది. బ్రూకింగ్స్ ఇన్‌స్టిట్యూట్ అంచనాల ప్రకారం భారత్ అభివృద్ధిని అత్యంత వేగవంతం చేసే శక్తి ఈ సముద్రానికి ఉంది. ఇది మన పొరుగు దేశం చైనాకు తలనొప్పిగా మారింది. ఇక్కడ భారత్ శక్తిని దెబ్బతీసేలా వ్యూహాలకు పదును పెడుతోంది. దక్షిణ చైనా సముద్రం, హిందూ మహాసముద్రంలోని 33 కీలక ప్రదేశాల వద్దకు ఇక నుంచి క్రమం తప్పకుండా చైనాసర్వే నౌకలను పంపించాలని డ్రాగన్ నిర్ణయించింది. ఈ విషయాన్ని నేషనల్ నేచురల్ సైన్స్ ఫౌండేషన్ ఆఫ్ చైనా అధికారికంగా ప్రకటించింది. వీటిల్లో ఆరు సర్వేపాయింట్లు పసిఫిక్ సముద్రంలోని అమెరికా సైనిక స్థావరాల సమీపంలో ఉన్నాయి. చైనాను కట్టడి చేయడానికి పసిఫిక్‌లో అమెరికా ఏర్పాటు చేసుకొన్న సైనిక స్థావరాలు ఇవి. చైనా సర్వే నౌకలు ప్రయాణించనున్న మార్గాల్లో, తైవాన్-ఫిలిప్పీన్స్ మధ్యలోని లోతైన ప్రదేశం కూడా ఉంది. ఇది జలాంతర్గాముల ప్రయాణానికి అత్యంత కీలకమైన మార్గం. హిందూ మహా సముద్రంలో కూడా చైనాను కట్టడి చేయడానికి అమెరికా పలు స్థావరాలు ఏర్పాటు చేసుకోవాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని చైనా ఈ సముద్రంలో కూడా అడుగుపెట్టింది. చైనా నిర్ణయించిన సర్వే పాయింట్లలో రెండు భారత్ సమీపంలోనూ ఉన్నాయి. దాదాపు ప్రతి నెలా ఈ పాయింట్ల వద్దకు చైనా నౌకలు రావచ్చు. అవి ఏం సర్వేలు చేస్తాయో మాత్రం వెల్లడించలేదు. భారత్ గత కొన్నేళ్లుగా బంగాళాఖాతంలో పలు క్షిపణులను పరీక్షిస్తోంది. తాజాగా చైనా ప్రకటించిన సర్వే పాయింట్లు, క్షిపణి పరీక్షల రేంజిలో ఉన్నాయి. అంటే భారత్‌చేపట్టే పరీక్షలను విశ్లేషించడానికి డ్రాగన్‌కు అవకాశం లభించనుంది. గతేడాది డిసెంబర్‌లో భారత్ ఒడిశాలోని అబ్దుల్ కలామ్ ద్వీపం నొంచి 5000 కిలోమీటర్ల రేంజి అగ్ని-5 పరీక్షను నిర్వహించే నోటమ్ జారీచేసిన సమయంలో చైనా సర్వే నౌక యువాన్‌వాంగ్-5 హిందూ మహాసముద్రంలోకి వచ్చింది. అగ్ని-5 తొలి యూజర్ ట్రయల్. ఈ క్షిపణి పరిధిలోకి చైనా ఉత్తర ప్రాంతాలు కూడా వస్తాయి. ఇంత ముఖ్యమైన పరీక్ష సమయంలో చైనా నౌక శ్రీలంకలోని హంబన్‌టోట రేవు వద్ద ఉండడం భారత్-శ్రీలంక మధ్య దౌత్య వివాదానికి కారణమైంది. అంతకుముందు నెలలో కూడా అగ్ని-3 క్షిపణి పరీక్షకు నిర్ణయించిన తేదీల్లో చైనా నౌక యువాన్‌వాంగ్-6 హిందూ మహాసముద్రంలో ఉంది. దీంతో అప్పట్లో పరీక్ష తేదీలను మార్చారు. ప్రపంచంలో మరే దేశం వద్దా లేనంత స్థాయిలో చైనా దగ్గరద 60 సర్వే నౌకలు ఉన్నాయి. కాకపోతే ఈ నౌకలు చేపట్టే మిషన్లలో ఎటువంటి పారదర్శకత ఉండదు. పైకి సర్వే నౌకలని చెబుతున్నా, ఇవి నిఘా కార్యక్రమాలు నిర్వహిస్తాయి.

చాలా సర్వే నౌకలు చైనా పిఎల్‌ఎ స్ట్రాటజిక్ సపోర్ట్ ఫోర్స్ పరిధిలో పనిచేస్తాయనే ఆరోపణలు ఉన్నాయి. భారత్‌కు వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన అండమాన్ దీవుల సమీపంలోకి చైనా సైనిక పరికరాలు చేరుతున్నాయి.

ఈ దీవులకు అత్యంత సమీపంలోని మయన్మార్‌కు చెందిన కోకో దీవుల్లోకి సైనిక పరికరాల ఆధునీకరణ జరుగుతున్నట్లు ఉపగ్రహ చిత్రాలు వెల్లడిస్తున్నాయి. కోకోదీవులను లైజనింగ్ పోస్ట్‌గా చైనా వాడుకుంటోందనే అనుమానాలు ఉన్నాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 3036, మృతి ఏడుగురు

## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,47,29,284

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్4:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 3036 కేసులు నమోద య్యాయి. మృతి ఏడుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,29,284కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడ ించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,77,204 మంది కోలుకోగా 21,179 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,901కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,45,590కి చేరగా,79,93,613 మంది వరకు కోలుకున్నారు.

# అరుణాచల్‌లో 11 ప్రాంతాలకు చైనా పేర్లు

## తీవ్రంగా వ్యతిరేకించిన భారత్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** అరుణాచల్‌ప్రదేశ్‌లోని 11 ప్రాంతాలపేర్లను చైనా మార్చివేయడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. చైనా ఇప్పటికీ అరుణాచల్‌ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్‌గా పేర్కొంటూ ఈప్రాంతం మాదేనని వాదిస్తున్న సంగతి తెలిసిందే. భారత్ తొలినుంచి కూడా అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమేనని విదేశీ జోక్యం ఎంతమాత్రం సిహించేదిలేదని స్పష్టంచేసింది. మంగళవారం విదేశాంగశాఖప్రతినిధి అరిందమ్ బాగ్చి మాట్లాడుతూ పేర్లను మార్చినంతమాత్రాన వాస్తవాలను మార్చలేరని అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమేనని పేర్కొన్నారు. చైనా ఇలా వ్యవహరించడం ఇదేమీ కొత్తకాదని, నిర్మొహమాటంగా వ్యతిరేకించామని చెప్పారు. చైనా అరుణాచల్‌ప్రదేశ్‌లోని 11 ప్రాంతాలకు పేర్లను పేర్కొంటూ మూడోసెట్ విడుదలచేసింది. ఈప్రాంతం మొత్తం టిబెట్‌లోని దక్షిణప్రాంతం జంగ్నన్‌గా పేర్కొంది. చైనా పౌర వ్యవహారాలశాఖ ఇందుకు సంబంధించి చైనాభాషలో పేర్లు విడుదలచేసింది. టిబెటన్, పిన్యిన్ అక్షరాలతో ఉన్న పేర్లు భగోళిక పేర్లను చైనా కేబినెట్ ఆమోదించినట్లు వెల్లడించింది. రెండు ప్రాంతాలపేర్లు, రెండు నివాసిత ప్రాంతాలు, ఐదు పర్వతశ్రేణులు, రెండు నదులు రెండు పరిపాలనా జిల్లాల సబ్‌డివిజన్‌ప్రాంతాలను చైనా తమవిగ ఆపేర్కొంటున్నది. మొదటి బ్యాచ్‌లో ఆరు ప్రాంతాలను తమవిగా పేర్కొంటూ 2017లో జాబితా విడుదలచేస్తే రెండో జాబితా 15 ప్రాంతాలను పేర్కొంటూ 2021లో విడుదలచేసింది. ఆదివారం 11 ప్రాంతాల అధికారిక పేర్లను మంత్రిత్వశాఖ విడుదలచేసింది. గతంలో కూడా భారత్ ఇదేవిధంగా చైనా పేర్లను తీవ్రంగా వ్యతిరేకించి భారత్ తిరస్కరించింది. భూటాన్‌రాజు భారత్‌లో పర్యటిస్తున్న తరుణంలోనే చైనా ఇలా ప్రాంతాలపేర్లుప్రకటించడం కావాలనే చేసిందన్న అంచనాలున్నాయి. చైనా భూటాన్‌లు కూడా ఇటీవలే వారి సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న 500 కిలోమీటర్ల సరిహద్దు సమస్యపై చర్చలుజరుపుతున్నాయి. థింపు ప్రాంతం తమదేనని చైనా ఇప్పటికీ వాదిస్తోంది. భారత్ భూటాన్ సంబంధాలను ప్రభావితంచేసేవిధంగా ఇపుడు చైనా వ్యవహరిస్తోంది.


# పెళ్లి కానుకలో హోమ్ థియేటర్ బాంబ్?

## ఆన్ చేయడంతో పేలుడు - పెళ్లి కొడుకు సహా ఇద్దరు మృతి



**ఛత్తీస్‌గఢ్, ఏప్రిల్ 4:** రెండు రోజుల క్రితం పెళ్లి ఘనంగా జరిగింది. ఏమేం కానుకలు వచ్చాయోనని కుటుంబసభ్యులంతా కలిసి గిఫ్ట్ ప్యాక్‌లను విప్పి చూస్తున్నారు. ఇంతలో హోమ్ థియేటర్ కనిపించింది. ఎలా పని చేస్తుందో చూద్దామని అనుకున్నారు. దాని సెట్ చేసి, ఆన్ చేయగానే పెద్ద శబ్దంతో పేలిపోయింది. ఈ ఘటనలో పెళ్లి కొడుకు, అతడి సోదరుడు చనిపోయాడు. ఛత్తీస్‌గఢ్‌లోని కబీర్‌ధామ్ జిల్లా చమరి గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. చమరి గ్రామానికి చెందిన యువకుడు హేమేంద్ర మేరవి, అంజానా గ్రామానికి చెందిన యువతికి శనివారం అంగరంగ వైభవంగా పెళ్లి జరిగింది. బంధుమిత్రులు రకరకాల కానుకలు సమర్పించారు. అయితే సోమవారం ఉదయం కుటుంబసభ్యులంతా కలిసి పెళ్లి గిఫ్టులను ఓపెన్ చేస్తూ సంతోషంగా ఉన్నారు. అంతా సందడిగా ఉంది. కానీ హోమ్ థియేటర్ పేలడంతో ఒక్క క్షణంలో పరిస్థితి మారిపోయింది. పేలుడు ధాటికి ఇంటి పైకప్పు, గోడలు మొత్తం కూలిపోయాయి. హేమేంద్ర ఘటనా స్థలిలోనే చనిపోయాడు. అతడి సోదరుడు రాజ్‌కుమార్‌తో పాటు మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ రాజ్‌కుమార్ చనిపోయాడు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డ వారిలో ఏడాదిన్నర చిన్నారి కూడా ఉన్నాడు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హోమ్ థియేటర్ ప్రమాదవశాత్తు పేలిందా? లేక ఇందులో ఏదైనా కుట్ర దాగి ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తపాకు గన్ పౌడర్ వాసన వచ్చిందని, స్పీకర్లలో పేలుడు పదార్థాలను ఉంచారని కుటుంబసభ్యులు చెప్పారు. స్పీకర్ బాక్సుల్లో పేలుడ ు పదార్థాలను కూడా పోలీసులు గుర్తించారు. అయితే ఫోరెన్సిక్ రిపోర్టు రాకముందే స్పందించేందుకు పోలీసులు నిరాకరిస్తున్నారు. కొన్ని పేటుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాం.

# ఆంగ్లంలో మాట్లాడితే రూ.89 లక్షల జరిమానా!



**రోమ్, ఏప్రిల్ 4:** అధికారిక వ్యవహారాల్లో ఆంగ్ల భాషను పూర్తిగా నిషేధించే దిశగా ఇటలీ అడుగులు వేస్తోంది. దీనికి సంబంధించిన బిల్లును ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ నేతృత్వంలోనీ బ్రదర్స్ ఆఫ్ ఇటల్లీ పార్టీ తీసుకొచ్చింది. ఇది చట్టంగా అమలులోకి వస్తే అధికారిక కార్యకలాపాలన్నీ ఇటలీ భాషలోనే కొనసాగించాలి. ఆంగ్లంగానీ ఇతర భాషల్ని గానీ అధికారిక కార్యకలాపాల్లో వినియోగిస్తే లక్ష యూరోల(సుమారు రూ.89 లక్షలు) వరకూ జరిమానా విధిస్తారు. ఈ బిల్లుకు ప్రధాని మద్దతు తెలిపారు. అయితే, దీనిపై ఇంకా పార్లమెంట్‌లో చర్చ జరగలేదు. విదేశీ భాషల వాడకం వల్ల తమ మాతృభాష ఇటాలియన్ అంతరించిపోయే ప్రమాదమున్నదని ఆ బిల్లులో పేర్కొన్నారు. కొత్త బిల్లు ప్రకారం ప్రభుత్వ అధికారులకు ఇటాలియన్ భాషపై పట్టుండాలి. రాయడం, చదవడం రావాలి. అన్ని కార్యాలయాల్లో విదేశీయులతో మాట్లాడేటపుడు ప్రాథమిక భాషగా ఇటాలియన్‌ను ఉపయోగించాలి. దేశంలో వస్తు, సేవల ప్రచారం కోసం ఇటాలియన్ భాష తప్పనిసరి. ఈ నిబంధనలను అతిక్రమిస్తే ఐదువేల యూరోల నుంచి లక్ష యూరోల వరకూ జరిమానా విధించే వీలుంది.

# హింస చెలరేగిన ప్రాంతాల్లో పశ్చిమ బెంగాల్ గవర్నర్ పర్యటన



**కోల్‌కతా, ఏప్రిల్ 4:** శ్రీరామనవమి సందర్భంగా హింసాకాండ జరిగిన ప్రాంతాల్లో పశ్చిమబెంగాల్ గవర్నర్ డాక్టర్ సివి ఆనంద్‌బోస్ పర్యటించారు. హుగ్లీ జిల్లాలోని రిష్ర, సేరంపూర్‌లలో పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పరిస్థితిని అదుపు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తాయన్నారు. హింసాత్మక చర్యలకు పాల్పడిన వారిపై దర్యాప్తు సంస్థలు కఠిన చర్యలు తీసుకుంటాయని చెప్పారు. దుండగులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడానికి అనుమతించబోమన్నారు. మూకుమ్మడి దాడులను నిరోధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, మీడియా, ప్రజలు చేతులు కలుపుతాయన్నారు. అన్ని దర్యాప్తు సంస్థలు కఠిన చర్యలు తీసుకుంటాయన్నారు. బెంగాల్ చాలా కాలం నుంచి ఇబ్బందులు పడుతోందని, దీనికి తెర దించుతామని చెప్పారు. పోలీసు ఉన్నతాధికారులతోనూ, స్థానికులతోనూ మాట్లాడిన గవర్నర్ ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జి20 సమావేశంలో పాల్గొనేందుకు డార్జిలింగ్ వెళ్లిన గవర్నర్ అక్కడి నుండి నేరుగా కోల్‌కతా విమానాశ్రయానికి వచ్చారు. విమానాశ్రయం విమానాశ్రయం నుంచి నేరుగా హుగ్లీ జిల్లాలోని రిష్రాకు చేరుకున్నారు. హింసాత్మక సంఘటనలు జరిగిన రైల్వే గేట్ నెం.4కు వెళ్లారు. రిష్రాలో శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా ఘర్షణలు జరిగాయి. ఈ శోభాయాత్రలో బిజెపి జాతీయ ఉపాధ్యాక్షుడు దిలీప్ ఘోష్, బిజెపి ఎమ్మెల్యే బిమన్ ఘోష్ పాల్గొన్నారు. ఈ ఘర్షణల్లో బిమన్ గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సెరంపూర్‌లో కూడా ఘర్షణలు జరిగాయి. ఈ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. సెక్షన్ 144 అమలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా బీహార్, పశ్చిమబెంగాల్‌లో ఇటీవల జరిగిన అల్లర్లు, హింసాకాండ వెనుక బిజెపి కుట్ర ఉందని శివసేన నేత సంజయ్‌రౌత్ ఆరోపించారు. బిజెపి బలహీనంగా ఉన్న ప్రాంతాల్లోనే అల్లర్లు చెలరేగాయని చెప్పారు.

# బ్రిటిష్ పాకిస్థానీలపై బ్రిటన్ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు




లండన్, ఏప్రిల్ 4: బ్రిటిష్ హోం సెక్రటరీ సువెల్లా బ్రేవర్మన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పాకిస్తానీ పురుషులు ఇంగ్లీష్ అమ్మాయిలపై అత్యాచారాలు చేస్తున్నారని ఆరోపించారు. బాలికలపై లైంగిక దాడులు చేస్తున్న గ్రూమింగ్ గ్యాంగ్స్ ఆగడాలు పెరిగిపోయాయని, ఇందులో బ్రిటిష్ పాకిస్తానీ పురుషులు కూడా ఉన్నారని చెప్పారు.

పిల్లలపై లైంగిక వేధింపులను అంతం చేయడానికి కొత్త ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఇంగ్లీష్ బాలికలను వెంబడించడం, అత్యాచారం చేయడం, మత్తు పదార్థాలు ఇవ్వడం, హాని చేయడం వంటి వాటికి పాల్పడే గ్రూమింగ్ గ్యాంగ్‌లలో సభ్యులుగా బ్రిటిష్ పాకిస్తానీ పురుషులు ఉంటున్నారు అని చెప్పారు. స్కైన్యూస్ సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. తన వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత వచ్చినా ఆమె వెనక్కి తగ్గలేదు. ఇంగ్లీష్ అమ్మాయిలు టార్గెట్ అవుతున్నారు. లైంగిక దాడికి గురవుతున్నారు. ఇందులో బ్రిటిస్ పాకిస్తానీ ముఠాల హస్తం ఉంది అని ఆరోపించారు.

బ్రిటిష్ పాకిస్థానీ మగవారు బ్రిటిష్ విలువలకు పూర్తిగా విరుద్ధమైన సాంస్కృతిక విలువలను కలిగి ఉంటారు. స్త్రీలను అవమానకర రీతిలో చూస్తారు. హేయమైన విధానాలను అనుసరిస్తారు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# నాటో కూటమిలోకి ఫిన్లాండ్

**బ్రస్సెల్స్, ఏప్రిల్ 4:** నాటో కూటమిలోకి 31వ సభ్యదేశంగా ఫిన్లాండ్ చేరింది. ఈ విషయాన్ని కూటమి సెక్రటరీ జనరల్ జెన్స్ స్టొల్టెన్‌బర్గ్ అధికారికంగా ప్రకటించారు. ఫిన్లాండ్ చేరికకు తొలుత అభ్యంతరం చెప్పిన తుర్కియే, తర్వాత సుముఖత వ్యక్తం చేయడంతో ఈ ఐరోపా దేశానికి మార్గం సుగమమైంది. ఉక్రెయిన్‌పై రష్యా ప్రత్యేక సైనిక చర్య అనంతరం భవిష్యత్తులో తమపైనా దాడులు జరగొచ్చన్న భయంతో ఫిన్లాండ్, స్వీడన్‌లు నాటోలో చేరేందుకు దరఖాస్తులు చేసుకున్నాయి. స్వీడన్ సభ్యత్వ ప్రక్రియ కూడా రానున్న నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉంది. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని ఓ కేఫ్‌లో సైనిక బ్లాగర్ తతాస్కీపై జరిగిన బాంబు దాడి వెనుక ఉక్రెయిన్ హస్తం ఉందని రష్యా ఆరోపించింది. దీన్ని ఉగ్రవాద చర్యగా పేర్కొంది. దాడిలో క్రెమ్లిన్‌కు అనుకూలంగా సైన్యంపై విశ్లేషణలు చేసే 40 ఏళ్ల తతాస్కీ మృతి చెందారు. మరో 30 మందికి గాయాలయ్యాయి. రష్యా ఆరోపణలను ఉక్రెయిన్ ఖండించింది. మరోవైపు బాంబు పేలుడుకు కారణమైన నిందితురాలిని రష్యా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆమె పేరు దార్యా త్రోపోవా అని తెలిపారు. తతాస్కీకి దార్యా ఓ బాంబు ఉన్న ఓ బొమ్మను బహుమతిగా ఇచ్చిందని, అది పేలడంతోనే బ్లాగర్ మృతి చెందారని అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని దార్యా ధృవీకరించిందని, అయితే ఆ బొమ్మను తనకు ఎవరు ఇచ్చారన్న విషయాన్ని తర్వాత వెల్లడిస్తానని ఆమె పేర్కొందని చెప్పారు.



# ప్రతిష్టను పెంచండి - రీసర్వేలో మొదటి స్థానం సాధించాలి

## జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

## సివిల్ సర్వీస్ రూల్స్‌పై సచివాలయ సిబ్బందికి శిక్షణ



**విజయనగరం, ఏప్రిల్ 4 (ప్రభాత వార్త) :** సమర్ధవంతమైన పనితీరుతో రెవెన్యూ సర్వేశాఖల ప్రతిష్టను పెంచాలని, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ కోరారు. రీసర్వేలో జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. ఏపీ సివిల్ సర్వీసెస్ కాండక్ట్ రూల్స్‌పై సర్వేయర్లు, విఆర్ఓలు, సచివాలయ సిబ్బందికి కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన జెసి మయూర్ అశోక్ మాట్లాడుతూ రీసర్వే రాష్ట్రంలో జరుగుతున్న అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమంగా పేర్కొన్నారు. రీసర్వేలో జిల్లా 60 శాతం పూర్తి చేసుకొని ఇప్పటికే ముందంజలో ఉందని, మొత్తం ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని కోరారు. దాదాపు వందేళ్ల తరువాత చేపట్టిన రీసర్వే ప్రక్రియలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం ఎంతో ముందుందని చెప్పారు. దీనికి సచివాలయ వ్యవస్థే కారణమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో కూడా ఉన్నత విద్యార్హతలతో కూడిన సుశిక్షితులైన సిబ్బంది అందుబాటులో ఉండడం వల్ల ఏ ప్రభుత్వ కార్యక్రమాన్ని అయినా విజయవంతంగా అమలు చేయగలుగుతున్నామన్నారు. ఇంత గొప్ప నెట్‌వర్క్ ఏ రాష్ట్రంలోనూ లేదని, అందుకే సచివాలయ వ్యవస్థ ఇతర దేశాలకు సైతం ఆదర్శంగా నిలిచిందని చెప్పారు.

ఎన్నో వివాదాలకు భూములే కారణమని, రీసర్వే పూర్తయితే చాలా వివాదాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. చట్టాల ఆధారంగా ప్రభుత్వ పాలనా వ్యవస్థ పనిచేస్తుందని, అందువల్ల చట్టాలు, ప్రభుత్వ నిబంధనల పట్ల సిబ్బంది సంపూర్ణ అవగాహన ఏర్పరచుకోవాలని సూచించారు. సర్వేయర్లు ఒకరకంగా లీగల్ అసిస్టెంట్లుగా పేర్కొన్నారు.

రెవెన్యూ, సర్వే శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మనకు ఎంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉందని, దానిని వినియోగించుకోవాలని జెసి కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కెఆర్ఆర్‌సి ప్రత్యేక ఉప కలెక్టర్ సూర్యనారాయణ, సర్వేశాఖ ఎడి టి.త్రివిక్రమరావు, జిల్లా శిక్షణా కేంద్రం మేనేజర్ ఎన్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం

## - భారీ ఎత్తున గంజాయి రవాణా, విక్రయించే 20 మంది అరెస్టు - సుమారు 22 కేజీల గంజాయి స్వాధీనం - తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి

**తిరుపతి క్రైం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తి - బుచ్చినాయుడు కండ్రిగ రోడ్‌కి ఆనుకుని వున్న రామచంద్ర మిషన్ వద్ద భారీగా సుమారు రూ. 9,00,000 విలువ గల గంజాయిని స్వాధీనం చేసుకుని 20 మందిని అరెస్ట్ చేసారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో అక్కడకక్కడ గంజాయి సరఫరా జరుగుతున్నదని ముఖ్యంగా నార్త్ ఇండియా నుంచి వచ్చిన కూలీలు అక్కడకక్కడ వాడుతున్నారు. వీరికి ఎక్కడ నుంచి వస్తోంది, ఎలా వస్తోంది అనే విషయాలపై తెలుసుకుని వాటిని అరికట్టడానికి ఎస్ఈబి అడిషనర్ ఎస్పీ రాజేంద్ర, ఎల్అండ్ఓ అడిషనల్ ఎస్పీ కులశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లాలోకి ఎక్కడ నుండి వస్తోంది, ఎవరెవరు సరఫరా చేస్తున్నారనే విషయాలపై పూర్తిగా నిర్ధారణ చేసుకున్న తరువాత జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగా శ్రీ కాళహస్తికి చెందిన నాగేంద్ర అనే వ్యక్తి పట్టుబడ్డాడు. ఇతను అరకు నుంచి గంజాయి తెప్పించుకుని పరిసర ప్రాంతాలలో సరఫరా చేస్తున్నాడు. అలాగే ఇతర రాష్ట్రాలు చెన్నై, కేరళ కూడా పంపిస్తున్నాడని తెలిపారు. ఇతని ద్వారా దీనిలో సంబందపడిన ప్రతి ఒక్కరిని పట్టుకోవడం జరిగింది. ఇంకా చాలా మంది ఉన్నారు. విచారణ జరుగుతున్నదని వీరి వద్ద నుంచి 22 కేజీల గంజాయితో పాటు 20 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇందులో పాత నేరస్తులు కూడా ఉన్నారని వీరి పైన పిడి యాక్ట్ ఓపెన్ చేయడం జరుగుతున్నారు. ఈ కేసులో అక్రమ రవాణాకు పాల్పడిన 8 మంది పైన పిడి యాక్ట్ ఓపెన్ చేయడం జరిగిందన్నారు. వీరు ఇది వరికే పలు కేసులలో ముద్దాయిలుగా ఉన్నారు. అవసరమైతే వీరిని జిల్లా బహిష్కరణ కూడా చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఈ గంజాయిని అక్రమ రవాణా చేసిన, కొన్న వాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తిరుపతి ఒక ఆధ్యాత్మిక నగరం ఇక్కడ ఎక్కడ కూడా గంజా అన్నది ఉండకూడదని వంద శాతం అరికట్టాలనే ఉద్దేశంతో గట్టిగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా గంజాయి అక్రమ రవాణా గురించి, అమ్మే వాళ్ల గురించి సమాచారం ఇవ్వదలచిన వారు 14500 నెంబర్‌కు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వవచ్చుఅని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.



అనంతరం ఈ కేసులో ముద్దాయిలను పట్టుకుని పెద్ద మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకోవడంతో ప్రతిభ కనబరచిన శ్రీకాళహస్తి టూ టౌన్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, రూరల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్, బిఎన్ కండ్రిగ ఇన్స్పెక్టర్ ఎన్. విక్రమ్, ఎస్ఐ మహేష్ బాబు, సిబ్బంది శ్రీనివాసులు, పూర్ణచంద్ర, బాబు రావు, నాగభూషణం, కిషోర్, మహేష్, నంద కుమార్, చటర్జీ, సుధాకర్, బాబులను అభినందిస్తూ ప్రశంశా పత్రాలు జిల్లా ఎస్పీ అందజేసారు.

# ట్యాబ్‌లను పూర్తిస్థాయిలో వినియోగించాలి

## కెజిబివిని తనిఖీ చేసిన కలెక్టర్ ఎ.సూర్యకుమారి

**నెల్లిమర్ల, ఏప్రిల్4 (ప్రభాత వార్త):** ఎంతో విలువైన కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందజేసిందని, వాటిని పూర్తిస్థాయిలో వినియోగించేలా చూడాలని ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. ఈ కంటెంట్‌లో ఉన్న ప్రతీ సబ్జెక్టుకు సంబంధించిన క్లాస్ టెస్టును విద్యార్థులు చేత చేయించాలని సూచించారు. మండలంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులతో మాట్లాడారు. ఉన్నత విద్యపట్ల వారి భవిష్యత్ ప్రణాళికలను తెలుసుకున్నారు. కేవలం ఇంజనీరింగ్, మెడిసిన్ లాంటి కోర్సులే కాకుండా, సిఏ, లా తదితర ఎన్నో ప్రత్యామ్నాయ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలని, ఉపాధ్యాయులకు సూచించారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను తనిఖీ చేశారు.

వాటి వినియోగం, సబ్జెక్టు టెస్టుల నిర్వహణ, టెస్టుల్లో వచ్చిన మార్కులపై ఆరా తీశారు. ట్యాబ్ ద్వారా అందిస్తున్న కంటెంట్ అర్థం



అవుతుందా లేదా అని విద్యార్థులను ప్రశ్నించారు. డిక్షనరీ వినియోగించే విధానాన్ని పరిశీలించారు. బాగా చదువుకొని, మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో ఎంపిడిఓ జి.గిరిబాల, ఎంఈఓ ఎ.కృష్ణారావు, కెజిబివి ప్రిన్సిపాల్ బి.ఉమ పాల్గొన్నారు.

# మెహిని అలంకారంలో కోదండరాముని దర్శనం



**ఒంటిమిట్ట ఏప్రిల్4 ప్రభాత వార్త:** ఒంటిమిట్టలోని కోదండరామస్వామి బ్రహ్మోత్సల్లో బాగంగా ఐదవరోజుమంగళవారం ఉదయం మెహిని అలంకారంలో స్వామి వారు ఆలయ నాలుగు మాడ వీదుల్లో భక్తులకు ధర్శనం ఇచ్చారు. ఉదయం 8 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగాజరిగింది. భక్తజన బృందాలు కేరళ వాయిద్యాలు, చక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తీసు ఒడగా మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు ఆడుగడుగునా కర్పూర హారతులు సమర్పించిస్వామివారిని దర్శించుకున్నారు. మెహని ఆవతారం వృత్తాంతం బాగవతంలో రమణీయంగా వర్ణింపబడింది.దేవతలు రాక్షసుల ఆమృతం కోసం క్షీరసాగరాన్ని మదిస్తారు.చివరికి వారు కోరుకున్న ఆమృతం లభిస్తుంది. దానిని పంచుకోవడంలో కలహం ఏర్పడుతుంది. ఆ కలహాన్ని నివారించి దేవతలకు ఆమృతాన్ని పంచడానికి శ్రీహరి మెహనీ రూపంతో సాక్షాత్కరిస్తాడు. కాక తప్పదని తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరనీ ఈ మెహీని రూపంలో రాముల వారు ప్రకటి స్తున్నారు. ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు.ఇందులో పాలు,పేరుగు,తేనె,చందనం తోస్వామి ఆమ్మవార్లకు ఆభిషేకం చేశారు. సాయంత్రం 5గంటల నుండి 6 గంటలవరకు ఊం జల్‌సేవ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేష్‌బాబు,ప్రత్యేక ఆది కారి విజయలక్ష్మి, ఏఈఒ, వెంకటేశ్వయ్య, సుబ్రమణ్యం, ధనుంజయలు పాల్గోన్నారు.

# వాటర్ ట్యాంకర్ ఢీకొని పదవ తరగతి విద్యార్థిని మృతి

**తణుకు - ప్రభాతవార్త:** వాటర్ ట్యాంకర్ ఢీకొని పదవ తరగతి విద్యార్థిని మృతి చెందిన సంఘటన పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం దువ్వ వెంకయ్య - వయ్యేరు కాలువ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో అందే నాగపుష్ప(15) అక్కడికక్కడే మృతి చెందింది. పుష్ప తన అమ్మమ్మ గ్రామమైన గణపవరం మండలం కొమ్మరలో ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతుంది. సోమవారం పదవ తరగతి పరీక్షరాసిన పుష్ప రెండ్రోజులు సెలవు రావడంతో మంగళవారం తన స్వగ్రామం పెరవలి మండలం ఖండవల్లి తన తాతయ్యతో ద్విచక్రవాహనంపై బయల్దేరింది. దువ్వ వెంకయ్య - వయ్యేరు కాలువ సమీపంలో డివైడర్‌లో మొక్కలు తడుపుతున్న వాటర్ ట్యాంకర్ వారు వెళ్తున్న మోటారు సైకిల్‌ను ఢీకొంది. దీంతో వెనుక కూర్చున్న పుష్ప తన వెనుక వచ్చిన లారీ టైరు కింద పడటంతో ఆమె పొట్ట భాగం నుంచి లారీ వెళ్ళడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కాగా, బాలిక తాతయ్యకు స్వల్పగాయాలయ్యాయి దీంతో ఇటు కొమ్మర, అటు ఖండవల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాలిక తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం కావడం చూపరులను కంట తడి పెట్టించింది. తణుకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# ముత్యాలమ్మ ఆలయంలో జాతర సంబరాలు

## శ్రీకాళహస్తీశ్వరాలయంచే సారె బహూకరణ

## మూడు రోజుల జాతరకు శ్రీకారం



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**
దక్షిణ కైలాసంలో శక్తి నిలయాలుగా బాసిల్లుతున్న ఆలయాల్లో ఒకటైన ముత్యాలమ్మ ఆలయంలో సాంప్రదాయ పద్ధతుల్లో జాతర ఉత్సవం ప్రారంభమైంది. ప్రతి ఏడాది ఎంతో అనందోత్సాహాలతో నిర్వహించే ముత్యాలమ్మ జాతరను రెండేళ్ళు కోవిడ్ నిబంధనలతో ఏకాంతంగా నిర్వహించారు.ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు. ఆదివారం రాత్రి చాటింపుతో జాతర ప్రారంభం అయ్యింది. మంగళవారం ఉదయం గెరిక ఉత్సవంతో అమ్మవారి జాతరకు శ్రీకారం చుట్టారు. మూడు రోజుల పాటు సాంప్రదాయ పద్ధతుల్లో అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహించనున్నారు. స్థానికంగా గ్రామ దేవతగా శక్తి స్వరూపిణిగా భక్తజన కొంగుబంగారంగా ముత్యాలమ్మ కొలువు దీరి భక్తజనాలను అనుగ్రహిస్తున్నారు. ఏడు గంగమ్మల్లో ఒక గంగమ్మగా కొలువుదీరి అమ్మవారి భక్తజనాన్ని కటాక్షిస్తున్నారు. శక్తిస్వరూపిణి అయిన అమ్మవారిని మంగళ, శుక్ర, ఆదివారాల్లో ఉపవాస దీక్షలతో మహిళలు కొలుస్తూ తమ కోర్కెలను నెరవేర్చుకుంటున్నారు. భక్తజనాల కోర్కెలను అమ్మవారు మన్నిస్తూ కోరిన కోర్కెలను తీర్చే కల్పవల్లిగా బాసిల్లుతుంది. భక్తజన బాంధవిగా బాసిల్లుతున్న అమ్మవారి ఆలయంలో జాతర ఉత్సవాలను వైభవంగా ప్రత్యేక సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత. అన్ని చోట్ల జాతర ఉత్సవం అంటే మూలవిరాట్టుకు అభిషేకం చేసి ఉత్సవ మూర్తిని మూలస్థానంలో నిలిపి జాతర నిర్వహించడం ఆనవాయితీ. అయితే ఇందుకు భిన్నంగా ముత్యాలమ్మఆలయంలో అమ్మవారి మూలవిరాట్టుకు ఎదురుగా అమ్మవారి వివిధ రూపాల్లో ముగ్గుగా తీర్చిదిద్ది పూజలు నిర్వహించి జాతర జరపడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. గ్రామీణ కులవృత్తుల మేళవించిన విభిన్న వారసత్వపు సాంప్రదాయాలకు ఈ జాతర అద్దం పడుతుంది. నేటి తరానికి సాంప్రదాయ వారసత్వపు చరిత్ర తెలియడం లేదు. నాటి ఈ సాంప్రదాయాలు నిగూఢమైన ఎన్నో విశేషాలతో కూడిన విజ్ఞానానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

**గెరిక ఉత్సవం:**
ముత్యాలమ్మ జాతరను పురస్కరించుకొని అమ్మవారి ఆలయాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. ఆలయమంతా అరటి,మామిడి తోరణాలతో పచ్చగా కళకళలాడే విధంగా అలంకరించారు. విద్యుత్ దీపాలంకరణలతో కన్నులపండువగా ముస్తాబు చేశారు.పూల ముస్తాబులతో ఆకట్టుకునే రీతిలో తీర్చి దిద్దారు. మంగళవారం ఉదయం మూలవిరాట్టు శక్తిస్వరూపిణి ముత్యాలమ్మకు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో విశేష అభిషేక పూజలను నిర్వహించారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వరాలయం నుండి సారెను తీసుకొచ్చి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఓ పెకె సాగర్‌బాబు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు సమర్పించారు. అనంతరం ఆలయం నుండి గెరిక తీసుకొని ఉత్సవంగా పట్టణ పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయా మూలస్థానాల్లో విశేష పూజలను నిర్వహించారు.

**మైలు ముగ్గులో అమ్మవారి దర్శనం:**
ముత్యాలమ్మ ఆలయంలో మంగళవారం మధ్యాహ్నం అమ్మవారి విశ్వరూప దర్శనాన్ని మైలుముగ్గుగా తీర్చిదిద్దారు. ఈ మైలుముగ్గుకు విశేష పూజలను సాంప్రదాయపద్ధతుల్లో నిర్వహించారు. అనంతరం కుంభం వేసి బలిప్రసాదాలు సమర్పించి విశేష హారతులిచ్చారు. అనంతరం పెద్దఎత్తున స్థానిక భక్తులు అమ్మవారి విశ్వరూప మైలుముగ్గును దర్శించుకొని పూజలు నిర్వహించుకున్నారు. కాగా అమ్మవారి జాతరను పురస్కరించుకొని స్థానిక మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఆలయ ఆవరణంలో పొంగళ్ళు పెట్టి సాంప్రదాయపద్ధతుల్లో మొక్కులు చెల్లించుకోవడంతో పాటు ఆలయం ఆవరణలో విచ్చేసిన భక్తులకు అంబళ్ళు పోసారు.

పట్టణ నలుమూలల నుండి భక్తజనాలు తరలి వచ్చి అమ్మవారి దివ్యదర్శనాన్ని దర్శించుకొని పూజలు జరిపించుకున్నారు. కాగా మంగళవారం రాత్రి అమ్మవారు శేషపాన్పు ముగ్గులో భక్తజనానికి దర్శనమిచ్చారు. సాయంత్రం సాంప్రదాయ పద్ధతుల్లో గంగపెట్టె ఊరేగింపు నిర్వహించి అనంతరం అమ్మవారి మూలవిరాట్టుకు ఎదురుగా శేషపాన్పు ముగ్గును తీర్చిదిద్దారు. సాంప్రదాయపద్ధతుల్లో కుంభం వేసి విశేష పూజలు నిర్వహించి హారతులిచ్చారు. అమ్మవారి విశ్వరూప దర్శనాన్ని భక్తజనాలు దర్శించుకొని పూజలు జరుపుకున్నారు.

# హరిహర క్షేత్రంలో ఆరంభమైన వార్షిక ఉత్సవాలు

## - విచ్చేసిన స్వాత్మానందేంద్ర స్వామి

**చీమకుర్తి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త** చీమకుర్తిలోని హరిహర క్షేత్రంలో 17వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అట్టహాసంగా ఆరంభమయ్యాయి. శారదాపీటం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్రస్వామి హరిహర క్షేత్రంకు చేరుకోగా మాజీ మంత్రి శిద్దారాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులు, శిద్దా సుధీర్‌కుమార్, శృతి దంపతులు వేదపండితులతో కలిసి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు, హోమాలు చేపట్టారు. హరిహర క్షేత్రం ప్రతిష్టించి 16సంవత్సరాలు పూర్తి చేసుకుని సప్తాదశవ వార్షికోత్సవంలోకి అడుగుపెట్టిన సందర్భంగా విశాఖశారధా పీఠాధిపతి స్వరూపానందేంద్రసరస్వతి, స్వాత్మానందేంద్ర స్వామి ఆశీస్సులతో తొలి రోజు వేడుకలకు అంకురార్పణ పలికారు. ప్రాతఃకాలంలో జ్యోతి ప్రజ్వలన, మహాగణపతి పూజ, దేవతామూర్తులకు పంచవింసతి, కలశస్థాపన హోమాలు నిర్వహించారు. అర్చకులు శారదాపీఠం వేదపండితులు వేదమంత్రోచ్ఛరణల మధ్య క్షేత్రంలో కొలువైన మూలవిరాట్‌లకు విశేష పూజలు చేపట్టారు. హరిహర క్షేత్రం సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా దేవతామూర్తులకు విశేష పూల అలంకారాలు, విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ వేడుకలను పురస్కరించుకుని శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్‌కుమార్ దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమం శబరిమల సన్నిధానాన్ని తలపించే రీతిలో భక్తిశ్రద్దలతో నిర్వహించారు. బుధవారం నాడు అనేక విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మహాపూర్ణాహుతి, మహాకుంభాభిషేకం, క్షేత్ర దేవతలకు అభిషేకాలు, ఉత్సవ మూర్తుల నగరోత్సవం, శివపార్వతుల శాంతి కళ్యాణం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా హనుమంతరావు, శిద్దా సూర్యప్రకాష్‌రావు దంపతులు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, శిద్దా పెద్దబాబు, శిద్దా సురేష్, శిద్దా సాయిబాబా, బొమ్మిశెట్టి కిరణ్, గోల్డెన్ మేనేజర్ ఏ.గిరి, దేవకి వెంకటేశ్వర్లు, డాక్టర్ సుబ్రహ్మణ్యం దంపతులు, ఉదయ్, పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేశారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో బక్తులకు అన్నదాన సంతర్పణ చేశారు.



# బిఆర్ఎస్‌పార్టీతోనే దేశరాజకీయాల్లో నూతన అధ్యాయం

## - ఎంపి కవిత, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్

**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** దేశరాజకీయాల్లో బిఆర్ఎస్ పార్టీతోనే నూతన అధ్యాయానికి దృఢ సంకల్పంతో కెసిఆర్ కృషి చేస్తున్నారని తెలంగాణా ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్ తెలిపారు. దేశరాజకీయాల్లో కెసిఆర్ తనదైన చక్రం తిప్పుతారని ,అందుకు కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్న ఎంపి మాలోతు కవిత,ఎమ్మెల్సీ రవీందర్‌లు విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం వేదాశీర్వచనం అందుకుని,స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# వెంకన్న సేవలో బిలాస్పూర్‌స్వామి

**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీచక్రమహామేరు పీఠాధిపతి బిలాస్పూర్ స్వామి చాతుర్మాస్యస్వామి తన శిష్యులతో కలసి మంగళవారం ఉదయం ఏడుకొండల వెంకన్నను దర్శించుకున్నారు. ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి, శిష్యులకు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభం మొక్కారు. ఆనంద నిలయంలోని శ్రీవేంకటేశ్వరుని ఆశీస్సు లందుకున్నారు.

# పోలీసు వాహనాన్ని ఢీకొట్టిన ఎర్రచందనం స్మగ్లర్లు

## ఘటనలో ఎస్ఐకి గాయాలు - స్మగ్లర్లు రాపూరు వాసులుగా అనుమానం

**రాపూరు(నెల్లూరు) ,ఏప్రిల్04 ప్రభాతవార్త** ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న స్మగ్లర్‌లు స్మగ్లింగ్‌ను అడ్డుకున్న పోలీసులను సైతం ఢీకొట్టి పరారైన ఘటన ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని డక్కిలిలో (ప్రస్తుతం తిరుపతి జిల్లా)లో మంగళవారం జరిగింది. రాపూరు నుండి ఎర్రచందనం రాపూరు అటవీ ప్రాంతం నుండి ఎర్రచందనం కారులో తిరుపతి వైపు తరలి స్తున్నారన్న సమాచారం అందుకున్న డక్కిలి ఎస్ఐ నాగరాజు తన సిబ్బందితో కలసి అనుమానం వున్న కారును వెంబడించారు. దీంతో స్మగ్లర్‌లు తమ వాహనాన్ని ఛేజ్ చేస్తున్న పోలీసు వాహనాన్ని తమ వాహనంతో ఢీ కొట్టారు. దీంతో ఎస్ఐ నాగరాజుకు గాయాలయ్యాయి. వెంటనే స్మగ్లర్లు కారును రోడ్డుపక్కనే వదిలి పరారయ్యారు. ఈ ఘటనలో ఎస్ఐ నాగరాజుకు ముఖంపై గాయాలయ్యాయి. ఆయనను చికిత్స నిమిత్తం నెల్లూరు తరలించారు. స్మగ్లర్‌లు వదిలి పరారైన కారును పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. అక్రమ రవాణాకు వినియోగించిన ఈ కారులో మొత్తం 6 మంది వున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతుంది. ఈ స్మగ్లింగ్‌లో రాపూరు మండల వాసుల ప్రమేయ వున్నట్లు అనుమానిస్తున్నారు. రెండు రోజులుగా ఈ కారు రాపూరులో తిరుగుతున్నట్లు తెలుస్తుంది.



పోలీసులు స్వాధీనం చేసుకున్న కారు

# విఆర్వోలకు కారుణ్య నియామక ఉత్తర్వులు

## మొదటి కారుణ్య నియామకం ఏలూరు జిల్లావాసి అయినవిల్లి ఇందిర, రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు

**విజయవాడ, ఏప్రియల్ 4, ప్రభాతవార్త** అయినవిల్లి శ్రీనివాస్ గత ఏప్రిల్‌లో గుండెపోటుతో మరణించడంతో అతని భార్య నాగ ఇందిరకు మంగళవారం కలెక్టర్ చాంబర్లో కారుణ్య నియామకాల క్రింద జూనియర్ అసిస్టెంట్‌గా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతుల మీదుగా రాష్ట్ర గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు ఆధ్వర్యంలో మంగళవారం నియామక ఉత్తర్వులు అందించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్ కారుణ్య నియామకాలు జీవో 658 ప్రకారం పెదవేగి మండలంలో అయినవిల్లి శ్రీనివాస్‌కు అందించారు. ఏపి విఆర్వో అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయం నుండి రాష్ట్ర విర్వోల సంఘ అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అలాగే నూతన ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన క్రమంలో భూపతిరాజు రవీంద్రరాజు మాట్లాడుతూ కారుణ్య నియామకాల జీవో 658తో ఏలూరు జిల్లాలో మొట్టమొదటి జూనియర్ అసిస్టెంట్‌గా అయినవిల్లి ఇందిరకు కారుణ్య నియామకాలు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. 658 జీవోకు గాను హర్షం వ్యక్తం చేస్తూ సిఎం జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్, రిటైర్డ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉషారాణి, ఏపి రాష్ట్ర రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అప్పలనాయుడు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జోషి, నూతనంగా ఏర్పడిన ఏలూరు జిల్లా సంఘ జిల్లా అధ్యక్షులు ఆర్‌సి రామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి సిరిగినీడి సుబ్బారావు, అసోసియేట్ అధ్యక్షులు ఎస్‌కె అక్బర్, కోశాధికారి డి.రవికుమార్, కెడికె ప్రసాద్, ఝాన్సీ రాణి, డి.వీరభద్రరావు, ఏలూరు డివిజన్ అధ్యక్షులు, వెంకటేశ్వరరావు, కార్యదర్శి, సింహాచలం పాల్గొన్నారు.

# పోరాటాలతోనే హక్కుల సాధన - రైతుకూలీసంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ

**నెల్లూరు,ఏప్రిల్31 ప్రభాతవార్త:** కంద్రంలోని మోదీ ప్రభుత్వానిది పూర్తిగా రైతు వ్యతిరేఖ పాలన అని, పేదలను కొట్టి కార్పోరేట్ శక్తులకు పెంచి పోషిస్తున్న ప్రధానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గునపాఠం చెప్పాలని రైతుకూలీసంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్.ఝాన్సీ పిలుపునిచ్చారు. మంగళవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని స్థానిక ఏనుగుసుందరరామిరెడ్డి ఆడిటోరియంలో రైతుకూలీసంఘం ఉమ్మడి నెల్లూరుజిల్లా మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్రమమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వ పాలనలో అన్నీ రంగాలు సంక్షోభంలో ఉన్నాయన్నారు.బీజేపీ ప్రవేశ పెట్టిన మూడు వ్యవసాయ వ్యతిరేఖ చట్టాలకు నిరసనగా రైతులు దేశ రాజధాని సరిహద్దుల్లో ఏడాది పాటూ ఆందోళనచేసి చివరికి విజయం సాధించారని, ఎవ్వరికి



లొంగని మోదీ ప్రభుత్వం తొలిసారి రైతులకు క్షమాపణలు తెలిపి చట్టాలను ఉపసంహరించుకుందన్నారు. హక్కులను పోరాటాల ద్వారానే సాధించుకోవాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. రైతుకూలీసంఘం జిల్లా కార్యదర్శి జి.సునీత, ఏఐఎఫ్‌టియూ న్యూ రాష్ట్రకార్యదర్శి జే.కిషోర్‌బాబులు మాట్లాడుతు 75 సంవత్సరాల స్వతంత్ర దేశంలో నేటికీ వ్యవసాయ, పారిశ్రామీక రంగాల్లో మౌళిక మార్పులు పూర్తిస్థాయిలో రాలేదన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరు పేదలను కొట్టి కార్పోరేట్ శక్తులను పెంచి పోషిస్తున్నట్లు ఉందన్నారు. నల్లధనం వెలికి తీతలో మోదీ విఫలం చెందారని ఆరోపించారు. రైతులకు అన్యాయం జరిగే ఏ చర్యలు ప్రభుత్వం తీసుకున్నా దానిని తాము వ్యతిరేఃస్తామన్నారు. అనంతరం సంఘ నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆర్.సుబ్బరాయుడు, ఉపాధ్యక్షులుగా వి.రవీంద్ర, కార్యదర్శిగా జి.సునీతలు ఎంపికైయ్యారు. తొలుత రైతు కూలీ సంఘం నాయకులు ఎ ర్రజెండాలను చేతబూని నగరంలో భారీ ర్యాలిని నిర వ్హహించారు.

# ప్రతి ఇంటి గడప తొక్కనున్న వైఎస్సార్సీనాయకులు



**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికి స్టిక్కర్లు అందించే కార్యక్రమానికి వైకాపా శ్రీకారం చుట్టబోతోంది. ఈ క్రమంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా ప్రతినిధులను నిత్యం ప్రజలలో ఉండే రీతిలో ఎప్పటికప్పుడు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటికి స్టిక్కర్లతో పాటు, ప్రజలు వాడుతున్న సెల్‌ఫోన్లకు స్టిక్కర్లు అతికించే కార్యక్రమాన్ని మొదలు పెట్టబోతోంది. గృహ సారథులు, గ్రామ వార్డు వాలంటీర్ల ప్రజా ప్రతినిధులు ప్రతి ఇంటికి తిరగనున్నారు. ఈ మేరకు మంగళవారం కడప నగరంలోని అపూర్వ సమావేశ మందిరంలో కన్వీనర్లు, కార్పొరేటర్లు, వైసీపీ నాయకులతో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, కడప నగర మేయర్ కె.సురేష్‌బాబులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్దేశించి వారు మాట్లాడుతూ వాలంటీర్లు, గృహసారథులు, వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు ఇంటింటికి వెళ్లి గృహస్థులను కలవనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలపై వివరాలు తెలుసుకుంటటారు. ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకుంటారు. ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకుంటారు. మా నమ్మకం నువ్వే జగన్ అని రాసి ఉన్న స్టిక్కర్‌ను ఇంటికి అంటిస్తారన్నారు. ఆ స్టిక్కర్‌పై సీఎం జగన్ బొమ్మ ఉంటుంది. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరిస్తారని తెలిపారు.

అలాగే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరిస్తామని కూడా చెప్పారు. ఈనెల 7వ తేదీ నుంచి 14 రోజుల పాటు కడప నగరంలో ప్రతి ఇంటికి వెళ్లనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకుడు అఫ్జల్‌ఖాన్, వైకాపా నగర అధ్యక్షుడు సుబ్బారెడ్డి, కార్పొరేటర్లు, కోఆప్షన్ మెంబర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేను.. మీ జగన్‌ను మాట్లాడుతున్నా..

## బెంగాల్ ఫార్ములాతో వస్తున్న సీఎం

**విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** కార్పొరేట్ కంపెనీలు కస్టమర్ల సమస్యను పరిష్కరించినట్లుగానే ప్రజల సమస్యలను పరిష్కరించే కొత్త స్కీమే జగనన్నకు చెప్పకుందాం ఇవిగో ఎక్స్ క్లూజివ్ డీటైల్స్....జగనన్నకు చెప్పుకుందాం అనే కొత్త స్కీమ్‌ను 13వ తేదీ నుంచి ప్రారంభించాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారు. ఇది కొత్త పథకం అయితే ఇది సీఎం జగన్మోహన్‌రెడ్డి డీబీటీ స్కీం కాదు., ప్రజల సమస్యలను అదే పద్ధతిలో నీట నొక్కి పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన వ్యవస్థ అనుకోవచ్చు సీఎం జగన్మోహన్‌రెడ్డి తన సమస్యలు చెప్పుకోవాలనుకునేవాళ్లు లక్షల మంది ఉంటారు కారణాలు ఏమైనా సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజాదర్బార్ లాంటివి పెట్టలేకపోయారు. ప్రజలకు అందుబాటులో ఉండటం లేదన్న విమర్శలను విపక్షాల నుంచి ఎదుర్కోంటున్నారు. స్పందన కార్యక్రమం ప్రభావంతంగా లేదన్న విమర్శలను విపక్షాల నుంచి ఎదుర్కొంటున్నారు. స్పందన కార్యక్రమం ప్రభావంతంగా లేదన్న విమర్శలూ ఉన్నాయి. వీటిన్నింటికి చెక్ పెట్టేందుకు జగనన్న కు చెప్పుకుందాం కార్యక్రమాన్ని డిజైన్ చేసినట్లుగా తెలుస్తోంది.



నేరుగా జగన్ వాయిస్‌తోనే సమస్యలు వినేలా ప్రోగ్రామింగ్! జగనన్నకు చెప్పుకుందాం కార్యక్రమం కోసం ముందుగా ఓ నెంబర్ ప్రకటిస్తారు ఆ నెంబర్‌కు ఫోన్ చేసి సీఎం జగన్మోహన్‌రెడ్డి సమస్య చెప్పుకోవచ్చు ఈ వ్యవస్థ ఎలా పని చేస్తుందంటే మనం ఫ్లిప్ కార్డులేదా అమెజాన్ లోనే లేకపోతే ఇంకో ఆన్‌లైన్ వ్యవస్థలో సేవలు పొందినప్పుడో మనకు సమస్య వస్తే...వెంటనే వారి కాల్ సెంటర్ కు ఫోన్ చేస్తాం వారు ఐవీఆర్ఎస్ పద్ధతిలో సమస్యను వర్గీకరించి...నమోదు చేసుకుని ఓ టిక్కెట్ నెంబర్ కేటాయిస్తారు. ఆ టిక్కెట్‌ను ఫలానా సమయంలోపు పరిష్కరిస్తారు. అచ్చంగా ఇదే పద్ధతిని ప్రభుత్వంలోకి తీసుకు వస్తున్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి సమస్య చెప్పుకునేందుకు ఎవరైనా కాల్ చేయగానే, ఫస్ట్ జగన్ వాయిస్ వస్తుంది. మీ సమస్య ఏంటో చెప్పమని జగన్ చెప్పే ఇంటారాక్టివ్ వాయిస్ ఉంటుంది. వాళ్ల ఐవీఆర్ఎస్‌లో విభాగాల వారీగా సమస్యను వర్గీకరించుకున్న తర్వాత మళ్లీ జగన వాయిస్ లో దీన్ని మా విభాగం వాళ్లకి పంపుతున్నాను అనే వాయిస్ ఉంటుంది. వాళ్ల ఐవీఆర్ఎస్ లో విభాగాల వారీగా సమస్యను వర్గీకరించుకున్న తర్వాత మళ్లీ జగన్ వాయిస్ లో దీన్ని మా విభాగం వాళ్లకి పంపుతున్నాను అనే వాయిస్ వస్తుంది. ఆ తర్వాత టిక్కెట్ రైజ్ అవుతుంది. ఇందు కోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమిస్తున్నందున ఫిర్యాదు చేసే వారికి నమ్మకం కల్పించేందుకు వారితో ఫోన్‌లో మాట్లాడే అవకాశాలు కూడా ఉన్నాయి. వీరిని నేరుగా సీఎం వో మానిటర్ చేస్తుందని చెబుతున్నారు.

సమస్యను పరిష్కరిస్తామనే భరోసా ఇవ్వడమే లక్ష్యం ప్రభుత్వం తరుపున సమస్యల పరిష్కరం కోసం ఎంతో మంది సీఎం జగన్‌కు వినతిపత్రాలు ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తూ ఉంటారు వారందరికీ ఈ వ్యవస్థ మేలు చేస్తుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయిజ అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించకపోతే మాత్రం కొత్త ఇబ్బందులు వస్తాయన్న అనుమానాలు ఉన్నాయి. ఇప్పటికే స్పందనలో లక్షల సంఖ్యలో ఫిర్యాధులు పెండింగ్‌లో ఉన్నాయి చాలావరకూ పరిష్కరించకపోయినా పరిస్కరించినట్లుగా మెసెజులు వచ్చాయి. ఇలా జగనన్నకు చెప్పుకుందాం కార్యక్రమంలోనూ జరిగితే ప్రజలు నమ్మకం కోల్పోయే అవకాశం ఉంటుంది. ఇలాంటివి జరగకుండా అధికారులు జ్గాత్తలు తీసుకోవాల్సి ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

బెంగాల్‌లో దీదీకో బోలో-ఇక్కడ జగనన్నకు చెప్పుకుందాం: అయితే ఇది కొత్త స్కీమ్ ఏమి కాదు. ఇప్పటికే బెంగాల్‌లో అమల్లో ఉంది అక్కడ దీదీకి బోలో డబ్లు ్యడబ్ల్యుడబ్లు ్య.డిడ్కిబోలో.కమ్ పేరుతో ప్రత్యేకంగా వెబ్ సైట్ కూడా నిర్వహిస్తున్నారు. కాల్ సెంటర్ కూడా ఉంది. అక్కడి ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లడానికి ముందు ఈ కార్యక్రమాన్ని తెచ్చింది. ఓ నెంబర్‌కు విస్తృతంగా ప్రచారం చేసింది. వాటికి ప్రజలు తమ సమస్యలు చెప్పుకున్నారు. అక్కడ తర్వాత ఎన్నికల్లో మమతా బెనర్జీ విజయం సాధించారు. దీంతో ఇది బాగుందని ఏపీలో అమలు చేయాలనుకుంటున్నారు. జగన్ పుట్టిన రోజు నాటికే సిద్ధం చేయాలనుకుంటున్నారు. కానీ ఆలస్యం అయింది. దీనిద్వారా పబ్లిక్‌తో నేరుగా కనెక్ట్ అవ్వొచ్చుని వైసీపీ ప్రభుతవ ం భావిస్తోంది. ముఖ్యమంత్రే నేరుగా మాట్లాడుతూ భరోసా కలి ్పంచిన భావన ప్రజలకు కలుగుతుందని భావిస్తున్నారు.

మొత్తం ఐ ప్యాక్ పర్యవేక్షణే ; మొత్తంగా ఐ ప్యాక్ పర్యవేక్షణలోనే ఈ స్కీమ్ అమలవుతుందని చెబుతున్నారు. బెంగాల్ దీదీకో బోలోను ప్రశాంత్ కిషోర్ డిజైన్ చేశారు. ఇప్పుడు దాన్నే ఏపీకి తీసుకువస్తున్నారు. అక్కడ ఐ ప్యాక్ పర్యవేక్షణ అమలు చేస్తారని భావిస్తున్నారు.

# తలసరి ఆదాయంలో 'ఫోర్త్'

## అప్పులపై వడ్డీ 22-23లో రూ.25,754కోట్లు - రుణభారం రూ.4,36,522 కోట్లు - ఖర్చు చేసే ప్రతి రూపాయికి లెక్క ఉంది - రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన

**సచివాలయం. ఏప్రిల్ 4. ప్రభాతవార్త.** రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నవరత్నాలలో భాగంగా 26 సంక్షేమ పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసి, పేద, మధ్యతరగతి ప్రజల ఖాతాలకు డీబీటీ ద్వారా నేరుగా రూ.2,05,109 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. దేశంలోనే కనీవినీ ఎరుగని విధంగా జగన్ ప్రభుత ం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. దీంతో ప్రతిపక్షాలు కడుపు మంటతో అర్థం లేని అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. వాస్తవానికి మే నెల 2019లో టీడీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి ఆంధ్రప్రదేశ్ అప్పు రూ.2,71,797 కోట్లు అన్నారు. మార్చి 31. 2023 నాటికీ రా ష్ట్ర అప్పు రూ.4,36,522 కోట్లు. ఈ నాలుగేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పులు అక్షరాల రూ.1,64,725 కోట్లు మాత్రమే అన్నారు. వైపీపీ ప్రభుత ్వం చేసిన అప్పు కూడా కరోనా లాంటి మహమ్మారిని ఎదుర్కొంటంతో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అపకుండా ఇవ్వడానికే అన్నారు. తలసరి అప్పు రూ.5.5 లక్షలని, అప్పులపై సంవత్సరానికి లక్ష కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తుందని మాజి ఆర్థిక మంత్రి యనమల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇది ముమ్మాటికి పూర్తి అసత్యమన్నారు. సెన్సస్-2011 ఆంధ్రప్రదేశ్ జనాభా 4.96 కోట్లు. ఈ జనాభా ప్రకారం తలసరి అప్పు రూ.88,008 మా త్రమే, అలాగే అప్పులపై వడ్డీ చూస్తే 2022-23కి రూ.25,754 కోట్లు మాత్రమే అన్నారు. మాజీ ఆర్థిక మంత్రి చేసిన ఆరోపణల్లో రాజకీయ ప్రయోజనాలు మినహా నిజాలు లేవన్నారు. భారతీయ రిజర్వు బ్యాంకు రాష్ట్రాలకు రోజు వారీ నగదు నిర్వహణకు గాను వేస్ అండ్ మీన్స్, ఓవర్ డ్రాఫ్ట్ వసతిని కల్పించిందని, దీనిని వాడుకోవడమనేది ఏ ప్రభుత్వానికైనా సర్వ సాధారణమైన విషయమన్నారు. వేస్ అండ్ మీన్స్, ఓవర్ డ్రాఫ్ట్ అనేవి తాత్కాలిక అప్పు మాత్రమేనని, వీటి కింద మన రా ష్ట్ర అప్పు సున్నా అన్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో టీడీపీ ప్రభుత్వం కూడా రూ.59,729 కోట్లు వేస్ అండ్ మీన్స్‌గా పొందడం వాస్తం కాదా..అందులో రూ.139 కోట్లు తిరిగి చెల్లించకుండా వెళ్లి పోయిన మాట వాస్తవం కాదాని మంత్రి బుగ్గన ప్రశ ్నించారు. ఇదేదో ఇప్పుడే వైసీపీ ప్రభుత్వమే తొలిసారి చేస్తున్నట్లుగా వాస్తవాలను మరుగున పరిచి అబద్దాలను ఎందుకు ప్రచారం చేస్తున్నారో ప్రతిపక్షాలకే తెలియాలన్నారు. ఉదాహరణకు కోవిడ్ లాంటి పరిస్థితుల్లో పేద వారిని కష్టాల నుండి కాపాడుకోవడం కోసం నియమిత గడువులోపల ఒక సంక్షేమ పథకానికి నిధులు విడుదల చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వం దగ్గర నిధులు ఉండకపోవచ్చు, అలాంటి సమయంలో ఆర్బీఐ వద్దకు వేస్ అండ్ మీన్స్‌కు వెళ్లడం పరిపాటి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రాబడి అధికంగా వచి ్చనప్పుడు అది మిగులు బ్యాలెన్స్‌గా కూడా మార్చ వచ్చునన్నారు. ఇది తెలిసి కూడా అదేదో పెద్ద విషయమైనట్లు టీడీపీ నేతలు చిత్రీకరించే ప్రయత్నం చేస్తునా ్నరని మంత్రి బుగ్గన విమర్శించారు. ప్రస్తుత ధరల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2,19,518 (2022-23 ఏఇ), భారతదేశం యొక్క తలసరి ఆదాయం రూ.1,72,000 (2022-23 ఏఇ), అంటే 2022-23లో రాష్ట్ర తలసరి ఆదాయం కంటే 27.6 శాతం ఎక్కువ అన్నారు. తలసరి ఆదాయంలో ఆంధ్ర ప్రదేశ్ 4వ స్థానంలో మెరుగ్గా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయికి లెక్క ఉంది, ప్రతి పైసా కూడా డీబీటీ ద్వారా నేరుగా ప్రజల ఖాతాలకు జమ అవుతుందని మంత్రి బుగ్గన రాజేంధ్రనాథ్ ప్రకటనలో తెలిపారు.

# ఆర్టీసీ కార్గో సర్వీసులపై పూర్తి నిఘా ఉంచాలి

## ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావు

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఆర్టీసీ కార్గో సర్వీసులతో నిమిత్తం లేకుండా బస్సు డ్రైవర్లు ,కండెక్టర్లు పార్శిళ్ళు,ఇతర వస్తువులు రవాణా చేస్తే తీవ్ర పరిణమాలు ఉంటాయని ఆ సంస్ద ఎండి ద్వారకా తిరుమలరావు ఇచ్చారు.బెంగుళూరు నుంచి విజయవాడకు వచ్చిన వస్త్రాల బ్యాగులో డ్రగ్స్ ఉన్న విషయం బయటపడింది.ఇందులో ఓ జీన్ ఫా ్యంట్‌లో అనుమానం రాకుండా ఎండిఎంఎ డ్రగ్‌ను ఉంచారు. బెంగుళూరులో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఈ బ్యాగు ఇచ్చాడు.ఒక ఫోన్ నెంబరు ఇచ్చి వారికి బ్యాగు అప్పగించమన్నాడు, డ్రైవరు బ్యాగును విజయవాడకు తీసుకుని వచ్చి,విజయవాడలోని ఆ వ్యక్తికి ఫోన్ చేసాడు. ఆ వ్యక్తి వచ్చి బ్యాగు తీసుకునే లోపలే వారిని యాంటీ డ్రగ్ స్వ్కాడ్ పట్టుకుంది.ఈ కేసులో ముగ్గురు యువకులకు లింకులున్నాయి,వారిని పోలీసులు విచారిస్తే పలు నిజాలు బయటపడ్డాయి..ఆ పరిధిలో ఆర్టీసీ డ్రైవరును అదుపులోకి తీసుకున్నారు.అతని పా త్రపై విచారణ జరుగుతుంది. బెంగుళూరు నుంచి డ్రగ్స్ తెలివిగా బస్సుల్లో తెప్పించి విక్రయించాలనే ఈ కేసులో నిందితులుగా ఉన్న ముఠా భావించింది.వీరందరిని పోలీసులు విచారణ అనంతరం అరెస్ట్ చేసారు.ఈ ఘటన తీవ్ర సంచలనం కలిగించింది.ఈ నేపథ్యంలో కార్గో సర్వీసులపై నిఘా పెట్టాలని ఆదేశించారు.రవాణా చేసే ప్రతి వస్తువును,పార్శిళ్ళను లోతుగా పరిశీలించిన తరువాతనే అనుమతించాలని ఆదేశించారు.



# ఆర్‌డిటి కార్యాలయాన్ని సందర్శించిన నారా లోకేష్

## - ఆర్డిటి సేవలని అభినందించిన లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాఘంగా అనంతపురం శివారులోని ఆర్‌డిటి కార్యాలయాన్ని మంగళవారం ఉదయం సందర్శించారు. ఆర్డిటి వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాల వేసి నారా లోకేష్ నివాలులు అర్పించారు. అలాగే విన్సెంట్ ఫెర్రర్ సతీమణి అన్నే ఫెర్రర్‌కి నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఆర్డిటి కార్యాలయంలోకి లోకేష్‌ని ఆహ్వానించిన విన్సెంట్ ఫెర్రర్ కుమారుడు మాంచు ఫెర్రర్, ఆయన సతీమణి విశాల ఫెర్రర్. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి సమాంతరంగా ఆర్డిటి అందిస్తున్న సేవలు స్ఫూర్తి దాయకం అన్నారు. 1969 లో ఎన్నో అనుమానాలు ఎదురైనా పేదలకు సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో విన్సెంట్ ఫెర్రర్ చేసిన కృషి చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని చెప్పారు. ఆర్డిటి రాయలసీమ వ్యాప్తంగా 3 వేల గ్రామాల్లో సేవలు అందిస్తుంది. ఆసుపత్రులు నిర్మాణం, ఆర్థిక సహాయం, ఇళ్ల నిర్మాణం, విద్య, వైద్యం, చెక్ డ్యాంల నిర్మాణం, గ్రామాల్లో త్రాగునీటి సదుపాయం ఇలా ఆర్డిటి అనేక సేవలు అందిస్తుంది. అనంతపురం జిల్లాలో ఆర్డిటి సహాయం పొందని కుటుంబం అంటూ ఉండదు అని, టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆర్డిటి సేవలు మరింత విస్తరించే విధంగా కలిసి పని చేస్తాం నారా లోకేష్ చెప్పారు. గ్రామస్తులకు ఉపాధి కల్పన, స్వయం ఉపాధి కల్పన కోసం ఆర్డిటి సేవలు వినియోగించుకుంటే మెరుగైన ఫలితాలు వస్తాయి అని చెప్పారు. యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, ఫారిన్ లాంగ్వేజెస్ నేర్పడం ద్వారా ఇతర దేశాల్లో ఉద్యోగ అవకాశాలు పొందడానికి అనేక అవకాశాలు ఉన్నాయి అన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకుని ప్రత్యే కార్యక్రమంరూపొందిస్తాం.

ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళల అభివృద్ధి కోసం ఆర్డిటితో కలిసి పని చేయాలి అనుకుంటున్నాం అని నారా లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పరిటాలసునీత, కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి తదితరులు ఉన్నారు.



# ఎస్‌ఆర్‌ఎంకు ఉత్తమ విద్యా నైపుణ్య విశ్వవిద్యాలయ పురస్కారం

## - న్యూ ఢిల్లీలో జరిగిన ఆసియా ఎడ్యుకేషన్ సదస్సులో అవార్డు ప్రదానం

**మంగళగిరి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివరి ్సటీకి ఉత్తమ విద్యా నైపుణ్య విశ్వవిద్యాలయ పురస్కారం లభించింది.ఇండియాలో అతు ్యత్తమమైన విద్య నైపుణ్యాన్ని కనబరుసు ్త వేగంగా అభివృద్ధి చెందుతున్న విశ్వవిద్యాలయంగా గుర్తింపు లభించింది.సోమవారం రాత్రి న్యూఢిల్లీలోని అశోక హోటల్లో ఆసియా టుడే రీసెర్చ్ అండ్ మీడియా సంస్థ నిర్వహించిన ఆసియా ఎడ్యుకేషన్ సమ్మిట్ 2023వేడుకల్లో ఈ అవార్డును ప్రధానం చేశారు.కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రి డాక్టర్ రాజ్‌కుమార్ రంజన్‌సింగ్,పార్లమెంట్ సభ్యుడు రమేష్ పోక్రియాల్ చేతుల మీదుగా ఏపి ఎస్‌ఆర్‌ఎం వర్సిటీ వైస్ చాన ్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా,కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పంకజ్ బల్వేరియాలు పురస్కారాన్ని అందుకున్నారు.న్యూ ఢిల్లీలో ఉన్న ఆసియా టుడే రీసెర్చ్ అండ్ మీడియా సంస్థ ఏటా దేశంలోని వివిధ ఉన్నత విద్యాసంస్థల పనితీరును విశ్లేషించి వాటికి పలు కేటగిరిలో ్ల జాతీయ స్థాయి పురస్కారాలను ప్రధానం చేస్తుంది.మౌలిక వసతుల కల్పన,ఫ్యాకల్టీ,ప్లేస్‌మెంట్,పరిశోధన,వార్షిక వృద్ధి వంటి అంశాలను ప్రామాణికంగా తీసుకొని ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీను ఉత్తమ విద్యానైపుణ్య విశ్వవిద్యాలయంగా ఎంపిక చేసింది.ఐదేళ్ళ క్రితం ఏర్పాడ్డ యూనివరి ్సటీ అన్నింటా ప్రతిభను చూపుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు ఆసియా టుడే రీసెర్చ్ అండ్ మీడియా సంస్థ విశ్లేషించినట్లు ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ వీఎస్ ప్రసాధ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేదికపై అంతర్జాతీయంగా విద్యావ్యాప్తి,విదా ్య సాంకేతిక అంశంపై జరిగిన బృంద చర్చలో ఏపి ఎస్‌ఆర్‌ఎం వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా పాలో ్గన్నారు.వ్యక్తిగత,సామాజిక బాధ్యత కోసం విద్యను అందించే బహుముఖ పరిశోధన విద్యాసంస్థగా ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ ప్రగతి సాధించడం తనకెంతో సంతోషంగా ఉందని వర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణన్ పేర్కొన్నారు.యూనివర్సిటీ ఎదుగుదలకు కృషిచేస్తున్న ప్రొఫెసర్లు,ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలిపారు.

# బిజెపి కుట్రలో భాగమే..రాహుల్‌పై అనర్హత వేటు

## - ఈనెల 15 నుండి జై భారత్ సత్యాగ్రహం కార్యక్రమం

## - రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్‌రెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పన్నిన కుట్రలో భాగంగానే రాహుల్‌గాంధీపై లోక్‌సభలో సభ్యత్వం రద్దుచేస్తూ అనర్హత వేటు ప్రకటించడమని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సభ్యుడు,రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్‌రెడ్డి మండిపడ్డారు.మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ గత 2019 మార్చి 13న ఎన్నికల సందర్భంగా కర్ణాటక రాష్ట్రంలోని కోలార్‌లో జరిగిన బహిరంగసభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు.ఈ క్రమంలో దొంగలందరికీ పేరు చివరన మోడీ ఉంటుంది ఎందుకో అర్థం కాదని రాహుల్ అన్నారు.దీనిపై గుజరాత్ బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్ మోడీ సూరత్ జిల్లా కోర్టులో రాహుల్‌పై పరువు నష్టం దావా వేయడం జరిగింది.అదే పూర్ణేష్ మోడీ 2022 మార్చి 7న గుజరాత్ హైకోర్టులో కేసు వేసి,తాను వేసిన కేసు విచారణను నిలుపుదల చేయాలని స్టే ఆర్డర్ తేవడం జరిగిందన్నారు.2023 ఫిబ్రవరి 7న పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోడీ,కార్పొరేట్ దిగ్గజం అదానీల సంబంధంపై రాహుల్ చర్చించారు.వెంటనే 16వ తేదీ పూర్ణేష్ మోడీ రాహుల్‌పై స్టే ఉన్న కేసును ఉపసంహరించుకున్నారు.తిరిగి 27వ తేదీన గతంలో సూరత్‌లో వేసిన కేసు విచారణను మొదలెట్టారన్నారు.మార్చి 23న సూరత్ కోర్టు రాహుల్‌కు రెండేళ్ల జైలు శిక్ష విధించింది.24వ తేదీ లోక్‌సభ సెక్రటేరియట్ రాహుల్‌పై అనర్హత వేటు వేయడం చూస్తుంటే..ఇందులో కేవలం కుట్రకోణం మాత్రమే కనబడుతోందన్నారు.కారణం పార్లమెంట్‌లో అదానీ అక్రమాలపై రాహుల్ గాంధీ సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము,ధైర్యం బిజెపి ప్రభుత్వానికి లేక,అతను సభలో ఉంటే తమ బతుకులు బట్టబయలు అవుతాయనే భయంతో మూలనపడిన కేసును తిరగదోడి రాహుల్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు.

అదే కాకుండా రాహుల్ గాంధీ,ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలు పార్లమెంట్‌లో మాట్లాడిన మాటలను రికార్డుల నుండి తొలగించారని ఆగ్రహం వ్యక్తంచేశారు.రాహుల్ లోక్‌సభ అనర్హత వేటుకు నిరసనగా ఈనెల 15 నుండి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా 'జై భారత్ సత్యాగ్రహం' కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్టీ సెల్ ఛైర్మన్ సిద్ధయ్య,బిసి సెల్ అధ్యక్షుడు చిరంజీవి,సీనియర్ నేత రామచంద్ర,రాష్ట్ర అధికార ప్రతినిధి నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# సింహావాహనంపై శ్రీ స్వామి అమ్మవార్ల నగరోత్సవం

## - 5వ రోజు చైత్రమాస బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి

**ఇంద్రకీలాద్రి, ఏప్రియల్ 4, ప్రభాతవార్త :**

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో చైత్రమాస బ్రహ్మోత్సవాల్లో 4వ రోజు సందర్భంగా మంగళవాయిద్యాలు కోలాటాలు, టక్కు టమార గోకర్ణ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ సింహ వాహనంపై శ్రీ గంగా సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్లు మల్లికార్జున మహా మండపం నుండి బయలుదేరి రథం సెంటర్, బ్రాహ్మణ వీధి, శ్రీనివాస మహల్, కోమల్ విలాస్ సెంటర్, సామారంగం చౌక్, మెయిన్ రోడ్డు, రథం సెంటర్ మీదుగా రథం ఊరేగింపు మహా మండపాన్ని చేరుకున్నది. చైత్రమాస బ్రహ్మోత్సవాల్లో 5వ రోజు బుధవారం ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి, ధాన్యకొట్నోత్సవం, వసంతోత్సవం, అవభృత స్నానం, మూకబలి, ధ్వజారోహనం, బ్రహ్మోత్సవాల సమాప్తి, సాయంత్రం 5 గంటలకు శ్రీ గంగా దుర్గామల్లేశ్వర స్వామివార్ల వెండి రథోత్సవం నిర్వహించబడుతుంది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు ఆలయ వైదిక మరియు అర్చక సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

- 6న శ్రీ దుర్గామల్లేశ్వరుల పౌర్ణమి గిరి ప్రదక్షిణ :

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ గంగ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివారలు ప్రతి పౌర్ణమికి లోక కళ్యాణార్థం నగర విహారానికి కొండదిగి వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యముల నడుమ ప్రచార రథములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా



పూజలు నిర్వాహణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి, పూలు, పండ్లు సమర్పించి రథయాత్ర ప్రారంభమై శ్రీ కామధేను అమ్మవారి ఆలయము నుండి బయలుదేరిన గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూబొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లిఖార్జున మహా మండపమునకు చేరుకుంటుంది. గిరిప్రదక్షిణకు భక్తులు విరివిగా పాల్గొనవలసినదిగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు హైకోర్టు న్యాయమర్తి జస్టిస్ ఎం.రంగారావు దంపతులు ఆలయానికి రాగా, వారిని ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతించి, స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

# రామోజీకి నిజాయితీ ఉంటే.. డిపాజిటర్ల వివరాలు వెల్లడించాలి

## - మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్



**రాజమహేంద్రవరం బ్యూరో, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:** మార్గదర్శి చిట్ ్స వ్యాపారంలో అనేక నిబంధనలను ఉల్లంఘించిందని, ఇప్పుడు అవే అక్రమాలు బయట పడుతున్నాయని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఉదయం తూరు ్ప గోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రకాశం నగర్‌లో ధర్మంచర కమ్యూనిటీ హాలులో మార్గదర్శి వ్యవహారంపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్గదర్శి నిబంధనలను ఉల్లంఘించిందనే విషయాన్ని తాను ఏనాడో చెప్పానని నష్టాల్లో నడుస్తోందని కూడా చెప్పానని, దానిపై ఆ సంస్థ ద్వారా తప్ ్పలు బయటకు తీసినందుకు తనపై రామోజీరావు కేసులు పెట్టించారన్నారు. కాగా ప్రస్తుతం ఏపీ సీఐడీ విచారణలో అందుకు తగ్గట్లే చిట్ అక్రమాలు జరిగినట్లు ఇప ్పడు తేలుతోంది. మార్గదర్శిని రామోజీ తన ఇష్ట్టమొచ్చినట్లు నడిపిస్తూ డిపాజిటర్ల సొమ్మును సొంత వ్యాపారాలకు వినియోగిసు ్తన్నారన్నారు. చిట్ ఫండ్ వ్యాపారం చేసేవారు వేరే వ్యాపారాఆలు చేయకూడదని ఉండవల్లి స్పష్టం చేశారు. బ్రహ్మయ్య అండ్ కంపెనీకి చెందిన సీఏను అరెస్ట్ చేస్తే.. తరువాయి డిపాజిటర్ల వివరాలు వెల్లడించాలి.. అది అందరు సీఏలపై దాడి ఎలా అవుతుంది? తప్పు ఎవరు చేసినా తప్పే? చట్టానికి ఎవరూ అతీతులు కాదని ఉండవల్లి వెల్లడించారు. రామోజీ అయినా ఇంకెవరైనా చట్టం ముందు అంతా సమానమేనన్నారు. సాక్షాత్తూ వెంకటేశ్వర సా ్వమికే రూ.10కోట్లు ఫైన్ వేశారని వెంకటేశ్వరస్వామి కంటే కూడా అతీతుడిననీ రామోజీ అనుకుంటారని కానీ, విజయ్ మాల్యా, రామోజీరావు ఈ ఇద్దరూ చేసింది ఒక్కటే అని ఉండవల్లి అన్నారు. సెక్షన్ 477 - ఏ ప్రకారం అకౌంట్స్ తారుమారు చేస్తే శిక్ష తప్పదన్నారు.

# రూ.4,121 కోట్ల డివిడెండ్ ప్రకటించిన ఎన్టీపిసి

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** గత 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) 4,121.08 కోట్ల రూపాయల మేర మధ్యంతర డివిడెంట్‌ను ప్రకటిచింది. ఈ మేరకు ఈ మొత్తాన్ని తన వాటాదారులకు చెల్లించింది. ఈ విధంగా చెల్లించిన డివిండెండ్ కంపెనీ యొక్క పెయిడ్ అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో (వాటాధనం) 42.50 శాతం అని ఎన్టీపీసీ ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్టీపీసీ డివిడెండ్ చెల్లించడం ఇది వరుసగా 30వ సంవత్సరం కావడం విశేషం. కాగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కింద ఎన్టీపీసీ దేశంలోనే అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తిదారునిగా ఉంది. దేశంలోని మొత్తం విద్యుత్‌లో 24 శాతం వాటాను అందిస్తూ ఎన్టీపీసీ కీలక పాత్ర పోషిస్తోంది. ఎన్టీపీసీలో ఉత్పత్తి అయ్యే 71594 మెగావాట్ల విద్యుత్‌లో దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలకు 18251.32 మెగావాట్లు, పాశ్చాత్య ప్రాంతాలకు 16298.5 మెగావాట్లు, దక్షిణాది రాష్ట్రాలకు 9925.18 మెగావాట్లు, తూర్పు రాష్ట్రాలకు 13691 మెగావాట్ల మేర సరఫరా చేస్తోంది.

అదే విధంగా దేశ వ్యాప్తంగా ఎన్టీపీసీకి 63 స్టేషన్లు ఉండగా, ఇందులో 26 బొగ్గు ఆధారిత, 7 గ్యాస్ ఆధారిత, ఒక హైడ్రో,
ఒక చిన్న హైడ్రో, 27 సోలార్ పివి, ఒక విండ్ ఆధారిత స్టేషన్లు ఉండగా, వీటన్నింటి ప్రస్తుత సామర్థ్యం 71594 మెగావాట్లు కాగా, మరో 25 జాయింట్ వెంచర్ స్టేషన్లు 8 బొగ్గు, 4 గ్యాస్ ఆధారిత స్టేషన్లు కాగా, 8 హైడ్రో, ఒక చిన్న హైడ్రో, 2 విండ్, 2 సోలార్ పివి స్టేషన్లు ఉన్నాయి.

# మెగాస్టార్‌తో స్టార్ దిగ్గజాలు

మెగాస్టార్ చిరంజీవి తాజాగా భోళాశంకర్ చిత్రంలో నటిస్తున్నారు. ఈచిత్రానికి మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్నారు. తమన్నా హీరోయ ఇన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో కీర్తి సురేష్ మెగాస్టార్‌కు సోదరిగా కన్పించనుంది.. ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏకేఎంటర్‌టైన్‌మెంట్స్, క్రియేటివ్ కమర్షియల్స్ సంయుక్తంగా భారీగా ఎంతోప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాయి.. అన్ని కార్యక్ర



మాలను పూర్తిచేసి ఈచిత్రాన్ని ఈ ఏడాది ఆగస్టు 11న విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మొదటి నుంచి టాలెంట్‌ను ప్రోత్సహించే చిరంజీవి తనకు ఎంతో ఇష్టమైన డాన్సర్ ప్రభుదేవా టాలెంట్ గురించి పలు సందర్భాల్లో ప్రస్తావించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనతో కలిసి ఓ పిక్ దిగారు మెగాస్టార్ విషయం ఏంటంటే మంగళవారం ప్రభుదేవా పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు స్పెషల్‌గా తన సోషల్‌మీడియా అకౌంట్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలను తెలియజేసిన దర్శకుడు మెహర్ రమష్, తనతోపాటు మెగాస్టార్, ప్రభుదేవా కలిసి దిగిన ఫొటోను పోస్ట్‌చేశారు. ఈ ఫొటోఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది.


# జీవితకాల జ్ఞాపకం: 'మీటర్' భామ స్పందన



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం తాజా చిత్రం 'మీటర్'మూవీతో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతున్నారు. ఈచిత్రానికి రమేష్ కడూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఏప్రిల్ 7న విడుదలకు సిద్ధమైంది.. ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి నటి అతుల్య ఎంట్రీ ఇవ్వబోతోంది.. తాజాగా ఆమె మెగాస్టార్ చిరంజీవిని కలిశారు.. తన ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్ ద్వారా ఫొటోలను షేర్ చేసింది.. ఇది కాస్తా ఇపుడు వైరల్ అయ్యింది.. అత్యంత సంతోకరమైన క్షణం మీటర్‌సమయంలో జరిగింది.. నన్నుఆశీర్వదించినందుకు, పాజిటిక్ వర్డ్స్‌తో చిరంజీవికి ధన్యవాదాలు అని పేర్కొంది. ఇది నాకు జీవితకాల జ్ఞాపకం అని పేర్కొంది. ఈసినిమాలో పవన్, పోసాని, సప్తగిరి తదితరులు నటిస్తున్నారు.. చిరంజీవి (చెర్రీ), హేమలత ఈచిత్రాన్ని నిర్మించారు. మైత్ర మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ సమర్పిస్తున్నారు.

# 'బలగం'కు మోహన్‌బాబు అభినందన

ప్రముఖ కమెడియన్ వేణు దర్శకత్వంలో విడుదలైన చిత్రం 'బలగం'.. ఎలాంటి అంచనాలు లేకుండా ఒక చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీసు వద్ద కాసుల వరషం కురిపస్తోంది.. విడుదలైన రోజు నుంచి పాజిటివ్‌టాక్‌తో ప్రేక్షకుల ఆదరణ పొందింది. అంతేకాన్ని కొన్ని అవార్డుల



ను కూడ సొంతం చేసుకుంది.. తాజాగా ఈచిత్రాన్ని ప్రముఖ నటుడు మోహన్‌బాబు, ఆయన తనయుడు హీరో మంచు విష్ణు వీక్షించారు.. అద్భుతంగా ఉందని అభినందనలుతెలిపారు. చిత్రంలో నటించిన నటీనటులను , దర్శకుడు వేణును ఈసందర్భంగా అభినందించారు.

# సెన్సార్ కార్యక్రమాల్లో 'సూర్యాపేట జంక్షన్'

ఈశ్వర్ నయన సర్వర్ జంటగా ముఖ్యపాత్రలో అభిమన్యసింగ్ ఐటమ్‌సాంగ్‌లో పూజా నటిస్తున్న చిత్రం సూర్యాపేట్ జంక్షన్.. ఇప్పటికే ఈచిత్రం ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్ టీజర్, ఐటమ్ నంబర్ మ్యాచింగ్ లిరికల్ సాంగ్ విడుదలయ్యాయి.. వాటికి మీడియాలోప్రేక్షకుల్లో మంచి స్పందన వచ్చింది.. త్వరలో ట్రైలర్‌ను రిలీజ్ చేయబోతు న్నామని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని, వారంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఏప్రిల్ నెలాఖరులోనే విడుదల చేయనున్నామని తెలిపారు.. కాగా మ్యాచింగ్ మ్యాచింగ్ ఐటమ్ సాంగ్ సోషల్ మీడియాలో మేం అనౌన్స్ చేసిన రీల్స్ కాంటెస్ట్‌కి మంచి స్పందన వచ్చిందని, ఈ కాంటెస్ట్ విన్నర్‌ను త్వరలో ప్రకటిస్తామని ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నగదు బహుమతి అందిస్తామని తెలిపారు. విజేతకు రూ.లక్ష, మరో పదిమందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు, మరో 10 మందికి రూ.వేలు ఇవ్వనున్నామన్నారు. ఈ కాంటెస్ట్‌లో ఏప్రిల్ 25వరకు పాల్గొనవచ్చున్నారు.



'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' లో

# చెర్రీ స్పెషల్ అప్పియరెన్స్

బాలీవుడ్ బాయిజాన్ సల్మాన్‌ఖాన్ సినిమా 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' లో మెగాపవర్‌స్టార్ స్పెషల్ అప్పియరెన్స్ ఇస్తారన్నప్పటి నుంచి అభిమానుల

## వెండితెరపై మర్చిపోలేని క్షణాలు: రామ్‌చరణ్



అంచనాలు మామూలుగా లేవు.. పాటను ఎపుడెపుడు చూద్దామా అని ఆతృతగా వెయిట్ చేస్తున్నారు. ఆ అంచనాలన్నింటినీ ఒక స్టెప్‌తో ఒక్క సాంగ్‌తో బీట్ చేసేలా మన ముందుకు తీసుకొచ్చింది యూనిట్... బాలీవుడ్ స్టార్ సల్మాన్‌ఖాన్, విక్టరీ వెంకటేష్, పూజా హెగ్డే కలిసి డాన్స్ చేసిన ఈ పాట అభిమా నులను, ప్రేక్షకులను ఉర్రూతలూగించేలా ఉంది. ఇందులో రామ్‌చరణ్ ఎంట్రీ ఇచ్చిన తీరు, ఆయన ఎనర్జీ పాటకు మరింత అందాన్ని తెచ్చిపెట్టింది.. మెరిసిపోయేలా పసుపుచొక్కా, తెలుగు లుంగీలో రామ్‌చరణ్ స్టైలిష్ ఎంట్రీ , ఆయన రిల్ లైఫ్ ఫ్రెండ్ సల్మాన్‌ఖాన్, టాలీవుడ్ స్టార్ వెంకీతో చేసిన డాన్స్ వావ్ అన్పిస్తోంది. గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ వేసిన స్టెప్పులు అదిరిపోయేలా ఉన్నా యి. ఏంటమ్మా..పాటలో ముగ్గురు హీరోలు పక్కపక్కన షేక్ చేసే స్టెప్పు లేస్తుంటే చూడటానికి రెండు కళ్లూ సరిపో వట్లేదని అభి మానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా వెండి తెరపై మర్చిపోలేని క్షణాల్లో ఇవి కూడ ఉన్నాయంటూ గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది.. లవ్ యూ బాయ్ అంటూ సల్మాన్‌పై తనకున్న ప్రేమను ఈ ట్వీట్‌లో ఆయన ప్రస్తావించారు.. ఇద్దరు లెజెండ్స్‌తో స్టెప్పు లేయటం మర్చిపోలేని అనుభూతి అంటూ రామ్‌చరణ్ పేర్కొన్నారు. కాగా ఈద్ కానుకగాఈచిత్రం విడుదల కానుంది..



అందాల భామ మృణాల్ ఠాకూర్ స్టార్ హీరో హృతిక్ రోషన్ 'సూపర్ 30'తో ప్రేక్షకులకు పరిచయమైంది. ఆ తర్వాత ఆమె తెలుగు హట్ జర్సీ హిందీ రీమేక్‌లో కన్పించింది.. ఆమె టాలీవుడ్ డెబ్యూ మూవీ 'సీతారామం'తోనే స్టార్‌డమ్‌ను సొంతం



## 'సీతారామం' బ్యూటీ ఫొటోలు వైరల్

చేసుకుంది..ఈచిత్రంలో ఆమె ఎంతో అందంగా కన్పిం చింది.. ఇపుడు తన నటన తో చాలా మంది హృద యాలను గెలుచుకుంది.. ఇపుడు కాస్త గ్లామర్ డోస్ పెంచింది.. ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో కొన్ని ఫొటోలను షేర్ చేసింది.. అందులో బికినీ ధరించి ఉన్న ఫొటోలు కూడ ఉన్నారు. అల్ట్రా హాట్‌గా కన్పిస్తుందనే కామెంట్లు వస్తున్నాయి.. ఇవి ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.. కెరీర్ విషయానికొస్తే ఈ శుక్రవారం విడుదల కానున్న 'గుమ్రాలో' లో కన్పించ నుంది.. శౌర్యువ్ దర్శకత్వంలో నాని 30వ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది.

# విక్రమ్ 'జాన్‌విక్'



స్టార్‌హీరో విక్రమ్ నటించిన తాజా భారీపాన్‌ఇండియా మూవీ పొన్నియిన్ సెల్వన్2 రిలీజ్‌తో సిద్ధంగా ఉన్నారు. తదుపరి తన చిత్ర దర్శకుడు పా రంజిత్‌తో 'తంగలాన్' సినిమా షూట్‌కు సిద్ధంగా ఉన్నారు. ఇపుడు ఆయన ఈ రెండు సినిమాల పనుల్లో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం తంగలాన్ మేకోవర్‌లోనే ఆయన ఉన్నారు. తాజాగా ఇదే లుక్ హాలీవుడ్ సెన్సేషనల్ ఫ్రాంచైజ్ క్యారెక్టర్ 'జాన్‌విక్' లాక్ అయిన మారిపోయి కొన్ని ఫొటోలు షేర్ చేశారు.. వీటిలో తాను సూపర్‌స్టైలిష్‌గా కన్పిస్తూ అలరించారు,.ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి..

**టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా తెరకెక్కిన చిత్రం 'మీటర్'.. నూతన దర్శకుడు రమేష్ కడూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది.. నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పణలో చిరంజీవి (చెర్రీ), హేమలత నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో అతుల్య రవి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఏప్రిల్ 7న ఈచిత్రం విడుదల కానుంది. ఈసందర్భంగా నిర్మాత చెర్రీ మీడియాతో మాట్లాడారు.**



## 'మీటర్' స్ట్రాంగ్ కంటెంట్

**బాక్సాఫీసుకి ఏ రేంజ్ 'మీటర్' సెట్ చేశారు?**

టీజర్, ట్రైలర్ చూసే ఉంటారు. వంద మీద స్టార్ అవుతుందని చెబుతున్నాం సినిమా బాగా వచ్చింది.. కాబట్టి చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం.. మీటర్ హై స్పీడ్‌లో ఉంటుంది.

**ఇంతకుముందు మీరు కొంచెం ప్రయోగాత్మక చిత్రాలు చేశారు కదా?**

అవునండి... గోపీచంద్ గారితో ఒక్కడున్నాడు చేశాం. ఇది ప్రయోగాత్మక చిత్రం మత్తు వదలరా.. హ్యాపీబర్త్‌డే చిత్రాలు కూడ ప్రయోగాత్మక చిత్రాలే.. తొలిసారి కమర్షియల్ ఎంటర్‌టైనర్ ఫార్మెట్‌లోకి వెళితే బావుంటుందని మీటర్ చేశాం.. కమర్షియల్ ఎంటర్‌టైనర్ అంటే సాంగ్స్ ఫైట్స్ కామెడీ అన్నీ ఉన్నప్పటికీ బలమైన కథ ఉండాలి... అలాంటి బలమైన కథ మీటర్‌కు కుదిరింది... రమేష్ చాలా మంచి కథతో వచ్చాడు.. కంటెంట్ పరంగా మీటర్ చాలా స్ట్రాంగ్ ఉంటుంది.. మంచి కథని ప్రయోగాత్మకంగా చెప్పొచ్చు.. కమర్షియల్‌గా కూడ ప్రజెంట్ చేయొచ్చు.. దర్శకుడు రమేష్, బాబీ, గోపీచంద్ మలినేని దగ్గరోపనిచేశాడు. కాబట్టి ఆ స్టయిల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది.

**కిరణ్ అబ్బవరం ఎలా చేశారు?**

ఏపాత్రనైనా చేసే యీజ్ ఉన్న నటుడు కిరణ్ అబ్బవరం. ఇప్పటికే చాలా సినిమాలు చేశారు.. ఈపాత్ర కూడ ఆయనకి సరిగ్గా నప్పింది.. మేనరిజం ఎనర్జీ స్టయిల్, ఇలా దర్శకుడు ఏం అనుకున్నాడో దాన్ని కిరణ్ అద్భుతంగా చేశాడు..

**మీ కొత్త ప్రాజెక్టులు?**

రితేష్ రానాతో ఒక ప్రాజెక్టు ఉంది. ఓ కొత్త దర్శకుడితో మరో సినిమా ఉంటుంది

**రవితేజ తాజా చిత్రం 'రావణాసుర' సమ్మర్ స్పెషల్‌గా ఈనెల 7న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సుధీర్‌వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టీ టీమ్ వర్క్స్ పతాకాలపై అభిషేక్ నామా, రవితేజ నిర్మిస్తున్నారు. హీరో సుశాంత్ కీలకపాత్రలో కన్పించనున్నారు. ఈనేపథ్యంలో దర్శకుడు సుధీర్‌వర్మ ఈచిత్రం విశేషాలను మీడియాతో పంచుకున్నారు.**



**'రావణాసుర' ఎలా ఉండబోతుంది?**

సూపర్ ఎక్సయిటెడ్‌గా ఉంటుంది.. సినిమాలో థ్రిల్స్, షాకింగ్ ఎలి మెంట్స్

## సర్‌ప్రైజ్, షాక్, థ్రిల్ ఎలిమెంట్స్

ప్రధానంగా ఉంటాయి.. అందులో ఏది రివీల్ చేసినా సిని మా చూసినపుడు ఆ థ్రిల్ ఉండదు. ప్రేక్షకుడికి థ్రిల్లింగ్ అనుభూతిని ఇవ్వటానికి దాన్ని హోల్డ్ చేస్తున్నాం.

**రవితేజతో థ్రిల్లర్ జోనర్ సినిమా చేయాలని ఆలోచన ఎలా వచ్చింది?**

రవితేజగారికి పలానా జోనర్ సినిమా చేయాలని ముందుగా ఏమీ అనుకోలేదు. అయితే శ్రీకాంత్ కథ చెప్పినపుడు రవితేజగారికి నచ్చి, నేనైతే బావుటుందని నా దగ్గరకి పంపారు.. కథ విన్నపుడు నాకు ఎక్సయిటింగ్‌గా అన్పించింది.. ఇలాంటి థ్రిల్లర్‌ని ఓ పెద్దహీరో చేయటం ఇంకా ఎక్సయి టింగ్‌గా ఉంది.. రావణాసుర వందశాతం కొత్త జోనర్‌మూవీ. ఇలాంటి కథ.. ఇప్పటి వరకు తెలుగులోరాలేదు.. సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నాం.

**తెలుగు సినిమాల్లో ఒక హ్యాపీ ఎండింగ్, హీరో పాజిటివ్ షేడ్ ఉంటుంది కదా..కానీ ఇందులో మీకు ఫ్లిప్ చేసినట్టుగా ఉన్నారు?**

మీరు మళ్లీ కథలోకి వెళ్తున్నారు.. మీరు అన్నట్లుఆ ఆ ఫ్లిప్ ఏంటో మీరు వందశాతం తృప్తి పడతారు. సినిమా చూసిన తర్వాత మన సెన్సిబిలిటీస్ మిస్ అయిన ఫీలింగ్ మీకు రాదని నా నమ్మకం.

**రావణాసుర పాత్ర మణిరత్నం 'రావణ్'ను గుర్తుచేస్తుంది?**

మణిరత్నంగారు ఎగ్జాట్‌గా రామాయణం తీశారు. అయితే ఇందులో నా పేరు పాత్రకి రావణాసుర పేరు సరిగ్గా నప్పుతుంది.. అలా అని నేను రామాయంలోకి వెళ్లలేదు. అయితే రావణాసుర అనే పేరు పెట్టిన తర్వాత దానికి తగ్గట్టు కొన్ని డైలాగులు యాప్ట్ అయ్యాయి. కొన్ని వాడుకున్నాం తప్ప రామాయణంతో సంబంధం లేదు.

**రవితేజ పెర్ఫామెన్స్ గురించి?**

రవితేజగారి పెర్ఫామెన్స గురించి మనందరికీ తెలుసు..నా విజన్‌కు బెటర్‌గానే ఆయన పెర్ఫామెన్స్ చేస్తారు. ఇది కంప్లీట్ రవితేజగారి సినిమా.. పెర్ఫామెన్స్ వారీగా ఆయన సినిమాల్లో టాప్3లో ఉంటుంది

**మీరు ఎక్కువగా థ్రిల్లర్స్ చేయటానికి కారణం?**

నాకు క్రైమ్ జోనర్ మీద సినిమా రన్ చేయటం ఇష్టం.. నాకుహోల్డింగ్ పాయింట్ కావాలి.. తర్వాత ఏం జరుగుతుందని ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురుచూసేలా చేయటం నాకు బాగా ఇష్టం.

**పవన్‌కల్యాణ్‌తో సినిమా గురించి చెప్పండి?**

అది త్రివిక్రమ్‌గారి కథతో ఉంటుంది.. అయితే అది ఎపుడు ఏంటి అనేది త్వరలో తెలుస్తుంది.

# బేబీ సాంగ్‌పై ప్రశంసల జల్లు

మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్కేఎన్‌నిర్మాణంలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ ప్రధానపాత్రలో నటించిన చిత్రం బేబీ.. ఈచిత్రం నుంచి గతంలో విడుదల చేసిన ఫస్ట్‌లిరికల్ సాంగ్‌కు అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. తాజాగా సెకండ్ రిలీజ్ సాంగ్‌ను విడుదలచేశారు.. విడుదలైన వెంటనే ఆడియెన్స్ నుంచి అద్భుతమైన స్పందన



వచ్చింది.. ఎఫ్‌హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో నాటి, నేటి సంగీత దర్శకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.. ఈసందర్భంగా ఈపాటను పాడిన ఆర్య దయాళ్ మాట్లాడుతూ, ఈ పాటను రికార్డింగ్ చేస్తున్నపుడు చాలా చాలెంజింగ్‌గా ఉంది.. పాటలో చాలా స్వరాలు ఉన్నాయి.. కార్యక్రమంలో సీనియర్ సంగీత దర్శకులు రాజ్‌కోటి, ఆర్పీపట్నాయక్, ఎంఎం శ్రీలేఖ, బీమ్స్ మార్క్‌కే రాబిన్, ప్రశాంత్ ఆర్ విహారి, చైతన్ భరద్వాజ్, కమ్రాన్‌తో పాటు పలువురు సంగీత దర్శకులు మాట్లాడారు. కార్యక్రమంలో దర్శకుడు మారుతి, చిత్ర దర్శకుడు సాయి రాకేష్, గీత రచయిత కళ్యాణ్‌చక్రవర్తి, సంగీత దర్శకుడు విజయ్, హీరోయిన్ వైష్ణవిచైతన్య, నిర్మాత ఎస్కేఎన్ తదితరులు మాట్లాడారు.

# వంటనూనె వాడకంలో జాగ్రత్తలు



సాధారణంగా అందరూ ఆరోగ్యకరమైన ఆహారం గురించే మాట్లాడతారు. కానీ, ఆరోగ్యకరంగా ఆహారం వండడం గురించి ఎక్కువగా మాట్లాడరు. ఈ క్రమంలో హెల్దీ కుకింగ్‌లో ప్రధానంగా చెప్పుకోవాల్సింది నూనె వాడకం. సాధారణంగా మన వంటల్లో నూనె కొంచెం ఎక్కువగానే ఉంటుంది. మనకు తెలియకుండానే తీసుకునే ఈ ఆయిల్ వల్ల ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. ఈ క్రమంలో ఆయిల్ వాడకానికి సంబంధించి కొన్ని జాగ్రత్తలు పాటించక తప్పదు.

**నూనె నీళ్లలా వాడితే అంతే....** నూనెలేని వంటలు ఆరోగ్యానికి మంచివని తెలిసినా.. వంటకానికి మంచి రుచి కావాలంటే గిన్నెలో ఆయిల్ పడాల్సిందే. అయితే నూనెను ఎలా పడితే అలా నీళ్లలా వాడితే మాత్రం భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. మనం వినియోగించే అన్ని రకాల నూనెల్లోనూ ఎసెన్షియల్ ఫ్యాట్స్ ఉంటాయి. వీటిని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో కొవ్వుల శాతం పెరిగిపోతుంది. ఇవి ధమనుల్లోని రక్త ప్రవాహానికి అడ్డుపడతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్, గుండెపోటు, బ్రెస్ట్, ఒవేరియన్ క్యాన్సర్, డయాబెటిస్, హైపర్‌టెన్షన్, ఊబకాయం, కీళ్ల నొప్పులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఈ క్రమంలో నూనె వాడకంలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే రుచికరమైన ఆహారంతో పాటు ఆరోగ్యమై సొంతమవుతుంది.



**నూనెను తగ్గిద్దామిలా....** ▸ వేపుళ్ల బదులు తాలింపు, బేకింగ్, గ్రిల్లింగ్, స్టీమింగ్‌కు ప్రాధాన్యమివ్వండి. దీంతో ఎ,డి,కె-విటమిన్లు శరీరానికి పుష్కలంగా అందుతాయి.
▸ ఫ్రైడ్ స్నాక్స్‌కి బదులు రోస్ట్ చేసిన, లేదా స్టీమ్ చేసిన స్నాక్స్‌ను తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది.
▸ నూనెలు కాస్త తక్కువగా వాడేవారు.. వంటలో పొరపాటున కాస్త ఎక్కువైతే తినడానికి ఇబ్బంది పడతారు. ఇలాంటప్పుడు నూనెను కొలత ప్రకారం వాడుకోవడమే అందుకు సరైన పరిష్కారం. ఇందులో భాగంగా డైరెక్ట్‌గా బాటిల్‌లో నుంచి నూనెను పోసే బదులు టీస్పూన్ లాంటి వాటితో ఆయిల్ వేయండి. అప్పుడు ఎంత నూనె వాడుతున్నారో మీకు తెలుస్తుంది.
▸ ఎల్లప్పుడూ ఒకే నూనెను కాకుండా కాంబినేషన్ ఆయిల్స్‌ను వాడితే మంచిది. సన్‌ఫ్లవర్, రైస్ బ్రాన్, నువ్వులు, వేరుశెనగ, కొబ్బరి నూనెల్లో ఉండే మోనోశ్యాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్, పాలీ అన్‌శ్యాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ మన బాడీకి చాలా అవసరం. మన శరీరం వాటిని స్వయంగా తయారుచేసుకోలేదు. వంట నూనె ద్వారానే అవి శరీరానికి అందుతాయి. అందుకే వేరు వేరు నూనెల్ని కలిపి వాడుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయి. ▸ అప్పడాలంటే అందరికీ ఇష్టమే.కానీ ఇవి వేయించాలంటే చాలా నూనె కావాలి. దీని కారణంగా అందులో ఉండే ఆరోగ్య ప్రయోనాలన్నీ కూడా ఆవిరై పోతాయి. కాబట్టి అప్పడాలనిసన్నటి మంటపైన కాల్చుకుంటే ఆయిల్ వాడాల్సిన అవసరమే ఉండదు.
▸ నూనె వినియోగానికి సంబంధించి నెలకు ఎంత వాడుతున్నామో ఒక లెక్క వేసి చూసుకోండి. అప్పుడు మీకు కూడా ఒక అవగాహన వస్తుంది. దీన్ని బట్టి అవసరం అనుకుంటే ఈ టిప్స్ ద్వారా నూనె వాడకాన్ని తగ్గించవచ్చు. ▸ వేపుళ్లకి వాడిన నూనెని మళ్లీ వేయించడానికి ఉపయోగించ కండి. ఇందువల్ల శరీరంలోని ట్యాక్సిన్స్ చేరే ప్రమాదం ఉంది.

**ఇవి కూడా పాటించండి...**
▸ వంట నూనెను ఎక్కువసేపు వేడి చేస్తే అందులో ఉండే విట మిన్లు శరీరానికి అందవు. అంతే కాదు.. ఏ నూనెనైనా నాలుగు సార్ల కంటే ఎక్కువ వేడి చేసి వాడకూడదు.
▸ ఎట్టి పరిస్థితుల్లోనూ ఇప్పటికే వాడిన నూనెతో తాజా నూనెను కలపకండి. ▸ నూనెను వేడి చేసినప్పుడు వాటి టెంపరేచర్ కూడా మారుతుంది. ఏ టెంపరేచర్ వద్ద నూనె పొగ రావడం మొదలు పెడుతుందో దానిని 'స్మోకింగ్ పాయింట్' అంటారు. దీనిపై కొంచెమైనా అవగాహన కలిగి ఉండాలి. ప్రత్యేకించి ఫ్రై చేయాల్సిన అవసరం వస్తే ఎక్కువ స్మోకింగ్ పాయింట్ ఉన్న నూనెను మాత్రమే వాడాలి. ▸ ఒకసారి వాడిన నూనెను మరోసారి వాడే ముందు పాత్రలో అడుగున ఉన్న ఆయిల్‌ను వదిలేస్తే మంచిది. లేదంటే వడకట్టుకుని వాడాలి.
▸ వంట నూనెపై సూర్యరశ్మి పడకుండా చూడాలి. నేరుగా ఎండ పడడం వల్ల నూనెలో కొన్ని రసాయనిక మార్పులు జరిగే అవకాశం ఉంది.
▸ వంట నూనె కొనే ముందు అందులో ఉన్న కొవ్వు శాతం చూసి మరీ కొనాలి. వంటకు వాడే నూనెలో 8 నుంచి 10 శాతం శ్యాచురేటెడ్ కొవ్వు ఉండాలి. అంతకన్నా ఎక్కువ ఉంటే ఆరోగ్యానికి ప్రమాదకరం. ❑

# కుంగుబాటు మాతృమూర్తుల కోసం ..



బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత తల్లికెదురయ్యే ప్రతి అనుభవమూ, బాధ్యతా కొత్తదే. ఈ క్రమంలో ఎదురయ్యే ఒత్తిడిని నిర్లక్ష్యం చేస్తే క్రమేపీ అది కంగుబాటుగా మారుతుంది. ఈ పరిస్థితే 38 ఏళ్ల ప్రియాంక కపూర్‌కు ఎదురైంది. దీంట్లోంచి బయటపడిన ఆమె తనలా మరో తల్లి కాకూడదని భావించి అవగాహనా కార్య క్రమాలు నిర్వహిస్తున్నారామె. అంతేకాదు, ప్రసవానంతరం తిరిగి కెరియర్ ప్రారంభించేలా ప్రోత్సహిస్తున్నారు.

పుట్టి పెరిగిందంతా ప్రియాంక ఢిల్లీలోనే. 2007లో పెళ్లైన తర్వాత అత్తింటివారుండే వడోదరకొచ్చారు. కొత్తప్రాంతం, వాతావరణంలో సెటిల్ అవడానికి మూడునాలుగేళ్లు పట్టింది. 2012లో పాపకు జన్మనిచ్చిన తర్వాత ప్రియాంకకు కొత్త బాధ్యతలు మొదలయ్యాయి. 'ప్రసవం తర్వాత పాపతోనే ఎక్కువ సమయం గడపాల్సి వచ్చేది. మనసులో ఏదో భయం. ఓ పట్టాన నిద్రపట్టేది కాదు. తిండిపై ఆసక్తి తగ్గి అలసట పెరిగింది. హార్మోన్లలో మార్పుతో బరువూ పెరిగిపోయా. ఎవరినీ కలవలేకపోవడం, బయటికి వెళ్లకపోవడంతో నాలో ఒత్తిడి మొదలయ్యింది. అకారణంగా కోపం, అంతలోనే దుఃఖం వచ్చేవి. నా సమస్యను ఎవరితోనూ చెప్పుకోలేకపోయేదాన్ని. ప్రసవం తర్వాత ఇటువంటి మార్పులు సహజమేనా అనిపించింది. మరింత తెలుసుకోవాలనే ఆసక్తితో దీని గురించి చదివినప్పుడు బాలింతగా నేను కుంగుబాటుకు గురయ్యానని అర్థమైంది. బయటపడటానికి ప్రయత్నించా. పాప నిద్రపోయాక నా కోసం కొంత సమయాన్ని కేటాయించుకొనేదాన్ని. నచ్చిన పుస్తకాలు చదవడం, పోషకాహారం తీసుకోవడం, చిన్నచిన్న వ్యాయామాలు చేయడం మొదలు పెట్టా. పాపను ప్లేస్కూల్‌లో వేసి, నాలాంటి తల్లులున్నారేమో తెలుసుకోవడానికి ఇరుగుపొరుగుని కలిసేదాన్ని. చాలామందిలో ఈ సమస్య కనిపించింది. కొందరు తామే స్థితిలో ఉన్నామో కూడా గుర్తించలేకపోవడం బాధనిపించింది. దాంతో వడోదర అంతా తిరిగి వందలాదిమంది తల్లులను కలుసుకుని ఓ సర్వే చేశా. తర్వాతే అందరికీ అవగాహన కలిగించాలనిపించింది' అంటారు ప్రియాంక.

**అమ్మలను చేర్చి....** 2018 'మామ్స్ ఆఫ్ వడోదర' పేరుతో 15 మంది సభ్యులతో ఫేస్‌బుక్ గ్రూపుని ప్రారంభించారు ప్రియాంక. 'తల్లులందరికీ ఇందులో సభ్యత్వం ఉంటుంది. అమ్మలెవరైనా సరే.. తాము ఎదుర్కొనే సవాళ్లు, వాటికి పరిష్కారాలు వంటివన్నీ ఇందులో చర్చించొచ్చు. వాటిని తెలుసుకున్నప్పుడు తమలాంటి సమస్య చాలామందికి ఉందనే భావన ఆ తల్లిని ఒంటరితనం, కుంగుబాటు వంటివాటి నుంచి బయటపడేస్తాయి. తల్లీబిడ్డకొచ్చే అనారోగ్యాలు. హెల్త్ చెకప్‌లు, ఫిట్‌నెస్ వంటి చర్చలు వారిని ఎన్నో కొత్త విషయాలు తెలుసుకునేలా చేస్తాయి. అంతేకాదు, సాహసక్రీడల్లాంటివి ఏర్పాటు చేసి అందులో మాతృమూర్తులు పాల్గొనేలా ప్రోత్సాహాన్ని అందిస్తున్నా. 'మ టైం' పేరుతో స్వయం ఉపాధి అవకాశాలపై సందేహాలూ, సూచనలు అందిస్తున్నా. ఈ బృందంలో వేలమంది తల్లులు సభ్యులుగా ఉన్నారు. ఇందులో అయిదువేలమందికిపైగా మహిళలు ప్రసవం తర్వాతవ్యాపారవేత్తలు, ఉద్యోగినులుగా మారారు. ❑



# ఇలా చేస్తే సమయం ఆదా ..

ప్రాజెక్టు డెడ్‌లైన్లు, ప్రజెంటేషన్ ఒత్తిడి ఇలాంటి వాటితో నిత్యం సతమతమవుతాం. వీటి మధ్య ఇంటికొచ్చాక వంట గురించి ఆలోచించేందుకు ఓపిక ఉండదు. ఇంత తీరిక లేకుండా ఉన్నా కొన్ని చిట్కాలు పాటించి ఇంటినీ, ఆఫీసుని చక్కగా మేనేజ్ చేయొచ్చంటున్నారు నిపుణులు.



వారంలో ఏం వండా అనుకుంటున్నారో దానికి తగ్గట్లు సామగ్రినంతా ఒకేసారి కొనుగోలు చెయ్యాలి. ఇలా ప్రణాళిక వేసుకోవడం వల్ల సమయం ఆదా అవుతుంది.

**ఎక్కువగా..** ఇడ్లీ, దోసె లాంటి వాటికి వారానికి సరిపడా పిండి సిద్ధం చేసి పెట్టుకుంటే సరి. అలా అయితే ఉదయాన్నే కంగారు లేకుండా టిఫిన్ చేయొచ్చు. సాయంత్రం వేళ పిల్లలు ఆకలి వేస్తుందన్నా తేలికగా స్నాక్స్ చేసి పెట్టొచ్చు.

**స్టాక్ ఉండేలా..** నూడుల్స్, మసాలా ఓట్స్, పోహా వంటి వాటిని డబ్బాల్లో ఉండేలా చూసుకోవాలి. ఆరోగ్యంగా ఉంచే కార్న్‌ఫ్లేక్స్, పండ్ల సలాడ్‌లు, డ్రైఫ్రూట్ షేక్‌లవంటి వాటిని ఉదయం అల్పాహారంగా ఎంచుకుంటే పని తేలిక అవుతుంది.

**టెక్నాలజీతో...** కొత్త సాంకేతికతతో ఎన్నో ఆవిష్కరణలు వస్తున్నాయి. వాటిని ఉపయోగించి తొందరగా పని ముగించేయొచ్చు. చాకుతో కూరగాయలు తరిగితే కొంత ఆలస్యమవచ్చు. బదులుగా చాపర్‌ని వాడితే పని సులువతుంది. ❑

# వేసవిలో.. స్టైల్‌గా..

ఎండలు మొదలయ్యాయి. వేసవికి తగ్గట్లు వార్డ్‌రోబ్‌లో ఏ దుస్తులుండాలో ఫ్యాషన్ నిపుణులు సూచిస్తున్నారిలా... ఆఫీస్ వేళల్లో రోజంతా ధరించినా సౌకర్యంగా ఉండాలి. సాయంకాలం స్నేహితులను కలవడానికీ, పెళ్లిళ్ళ, పార్టీ లంటూ ఆయా సందర్భాల్లోనూ సౌకర్యాన్నిస్తూనే ఆకర్షణీయంగా కనిపించాలి. వార్డ్‌రోబ్ ఇలా ఉండేలా చూసుకోవాలి. ముందు చలికాలం ధరించిన ఊలు కోట్లు, సిల్కు దుస్తులు వంటివన్నీ పై అరకు పంపేయాలి. ఇక అవసరం లేవనే వాటిని ఓ అట్టపెట్టెలో సర్దితే సరి. పేదవారికిస్తే వాళ్లకి ఉపయోగపడుతాయి. వార్డ్‌రోబ్ ఖాళీ అవుతుంది. మనసుకీ తృప్తి. జీన్స్‌కు విడిగా.. ఎండాకాలంతో పూల అందాలు వచ్చేసినట్లే. ఆర్గంజా, సాదా కాటన్ లేతవర్ణాలపై పూల డిజైన్ల ప్రింట్లున్న మాక్సీ డ్రెస్సులు సాయంకాలాలకు నప్పుతాయి. ఆఫీస్‌కి కాటన్ కుర్తీలు, సల్వార్, చూడీదార్, వదులైన పలాజోలు సౌకర్యంగా ఉంటాయి. వీటికి మ్యాచింగ్‌గా పెన్సిల్ లేదా కాటన్ జీన్స్, లినెన్ ప్యాంట్లు, లెగ్గింగ్స్ సరిపోతాయి.

వీటన్నింటినీ విడివిడిగా అలమరలో సర్దుకోవాలి. వారాంతాలకి తెలుపు, గులాబీ, నీలం వర్ణాల్లో కాటన్ టీ షర్ట్‌లు, వాటిపై వదులైన జాకెట్ ఉంటే. షాపింగ్, స్నేహితులను కలవడానికి అనువుగా ఉంటాయి. పార్టీ అయితే కాటన్ బ్లేజర్ ఆహా అనిపిస్తుంది. లేత, ముదురు వర్ణాల్లో నాలుగైదు కాటన్ బ్లేజర్లు, అయిదారు టీ షర్టులను కొని పెట్టుకోండి. టై డై బనియన్లు మరీ ప్రత్యేకం. స్టైల్‌గా కనిపించాలంటే టాంక్ టాప్స్ రెండు మూడు ఉండాల్సిందే. వదులుగా వేసవి వేడిని తట్టుకొంటూ హాయిగా అనిపిస్తాయి. ఇవి జీన్స్ లేదా స్కర్టుల పైనా బాగుంటాయి. మెరిసి.. మెత్తగా, మృదువైన లినెన్ చీరలు రోజంతా హాయి నిస్తాయి. లేత వర్ణాల్లో కొత్త ఆకర్షణనూ తెచ్చిపెడతాయి. అందరిలో మెరిసి పోవడం మీ వంతు అవుతుంది. బాందినీ కుర్తాలూ వేసవికి సరైన ఎంపికే! ఫ్యాన్సీగా కనిపించాలనుకున్నా మృదుత్వానికీ ప్రాధాన్యమివ్వాలి. అప్పుడే సౌకర్యంగా అనిపిస్తుంది. చివరగా స్కార్ఫ్‌లకీ చోటివ్వండి. అన్ని వర్ణాలవీ తెచ్చుకుంటే ఆయా దుస్తులకు తగినట్లు ధరించొచ్చు. ❑



# అరటికాయ కోఫ్తా కర్రీ

**కావాల్సినవి :**
అరటికాయలు-నాలుగు, అల్లంవెల్లుల్లి ముద్ద-రెండు చెంచాలు, సెనగపిండి-రెండు పెద్ద చెంచాలు, కొత్తిమీర-పావు కప్పు, ఎర్ర మిరప పొడి-రెండు చెంచాలు, ఉప్పు- తగినంత, నూనె-మూడు పెద్ద చెంచాలు, బిర్యానీ ఆకు-ఒకటి, తరిగిన ఉల్లిపాయ-ఒకటి (పెద్దది), పసుపు-అర చెంచా, తరిగిన టొమాటో-ఒకటి, గరంమసాలా-అరచెంచా.

**తయారీ :**
అరటి కాయలని ముక్కలుగా కోసి కుక్కర్‌లో ఒక కూత వచ్చేవరకు ఉడకబెట్టి, చల్లారిక తర్వాత ఒక్క తీసేసి, పూర్తిగా మెదపాలి. ఈ గుజ్జులో సెనగపిండి, తరిగిన కొత్తిమీర, అల్లంవెల్లుల్లి ముద్ద, కారం, ఉప్పు కలపాలి. ఈ మిశ్రమాన్ని పది, పన్నెండు ఉండలుగా చేసుకోవాలి. కడాయిలో సరిపడా నూనెవేసి వేడయ్యాక ఉండలుగా చేసిన కోఫ్తాలను మీడియం మంట మీద బంగారు రంగు వచ్చేవరకు వేయించుకుని పక్కకు పెట్టుకోవాలి. పెద్ద చెంచా నూనె వేడి చేసి, బిర్యానీ ఆకు, తరిగిన ఉల్లిపాయ ముక్కలను వేసి రెండు నిమిషాలు వేయించుకోవాలి. ఆ తర్వాత మిగిలిన అల్లం , వెల్లుల్లి ముద్దు వేసి, వేయించాలి. మిగిలిన కారం, పసుపు, టొమాటో ముక్కలను వేసి తక్కువ మంట మీద ఉడికించాలి. రెండు కప్పుల నీళ్లు, రుచికి సరిపడా ఉప్పు వేసి నూనె పైకి తేలే వరకు గ్రేవీని మరిగించాలి. ఆ తర్వాత మంటను తగ్గించి కోఫ్తాను వేయాలి. అయిదు నిమిషాలు చిన్న మంటపై ఉడికించుకోవాలి. అందులో గరం మసాలా వేసికొత్తిమీరతో అలంకరించి వేడి వేడిగా సర్వ్ చేయాలి. ❑



# చెలి చిట్కా

దానిమ్మ తొక్కల్ని ఎండబెట్టిపొడి చేసుకోవాలి. ఈ పొడికి నాలుగు చుక్కలునిమ్మరసం కలిపి ముఖం మీద ఉన్న మచ్చలపై రాయాలి. అరగంట తరువాత చల్లని నీళ్లతో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల మచ్చలు తగ్గిపోతాయి. ❑

# త్వరగా మర్చిపోతున్నారా?

కొంత మంది పిల్లలు చదువు మీద శ్రద్ధ తీసుకుంటారు. కానీ రాత్రి చదివిన పాఠాలు మరునాడు అడిగితే గుర్తు లేదని అంటారు. పరీక్షల్లో కూడా సరిగా రాయలేకపోతారు. వారికి మతిమరుపు సమస్య ఉంటుందా? రాత్రి చదివిన విషయాలను మరునాడు అడిగితే మర్చిపోయానని చెబుతున్నారు. సాధారణంగా బాగా చదివే విద్యార్థులు చదువుకున్న విషయాలను గుర్తు పెట్టుకోవడానికి వారికంటూ కొన్ని ప్రత్యేక పద్ధతులను పాటిస్తుంటారు. కొంతమంది విషయాలను బట్టీ పడితే, ఇంకొంతమంది విషయాలను కోడ్ రూపంలో గుర్తు పెట్టుకుంటారు. మరికొంతమంది అసలు విషయాన్ని అర్థం చేసుకుంటారు. కానీ, చాలామంది విద్యార్థులు వారి ప్రతిభ గురించి వారికే తెలియక ఇబ్బంది పడుతుంటారు. కాబట్టి ఈ విషయంలో తల్లిదండ్రులుగా తల్లిదండ్రులు వారికి అవగాహన కల్పించాలి. దీనికంటే ముందుగా మీ పిల్లల ప్రతిభపై మీరు ఒక అంచనాకు రావాలి. మొదటగా ఎన్నిసార్లు చదివితే తిరిగి చూడకుండా, తప్పులు లేకుండా రాయగలుగుతున్నారో తెలుసుకోవాలి. ఆ తర్వాత తను నేర్చుకున్న విషయాలను అవతలి వారికి వివరించగలుగుతున్నారో అన్న విషయాన్ని కూడా తెలుసుకోండి. ఒకవేళ కొన్ని సబ్జెక్టుల్లో మాత్రమే ఇలా మర్చిపోతుంటే వాటిపై ఆసక్తి కలగడానికి బొమ్మల రూపంలో పాఠాలు చెప్పడం వంటివి చేయాలి. అలాగే ఏ పద్ధతిలో చెబితే తను విషయాలను ఎక్కువగా



గుర్తు పెట్టుకుంటుందో ఆ పద్ధతిలో పాఠాలు చెప్పే ప్రయత్నం చేయాలి. ప్రతి ఒక్కరిలో స్వీయ నమ్మకం ఎంతో అవసరం. తనపై తనకు నమ్మకం కలిగేలా చేయండి. దీనివల్ల ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది ❑

# లక్ష్మీనారాయణులు



పాల సముద్రాన్ని మధించినప్పుడు తొలుత పుట్టిన హాలాహలాన్ని శివుడు తన కంఠంలో ఉంచుకొని లోకాలను రక్షించాడు. అందుకే ఆయన్ని గరలకంఠదు అంటారు. గరళం పుట్టిన తరువాత కామధేనువు కల్పవృక్షం , ఉచ్చైశ్రవము, ఐరావతం, కైస్తుభం, లక్ష్మీదేవి ఇలా పదకొండు ఉద్భవించాయి లక్ష్మీదేవి చక్కదనాన్ని చూసి మునులు, దేవతలు దిగ్భ్రాంతులైనారు. మునులు అదేవిని శ్రీ సూక్తంలో సుత్తించారు. విష్ణువు తప్ప తక్కిన దేవతలంతా రెప్పవాల్చకుండా లక్ష్మీదేవిని చూడసాగారు. లక్ష్మీదేవి చేతిలో పూలమాల ధరించి ఉంది. ఆమె తగిన భర్తను వరించడానికి సిద్ధంగా ఉంది. దేవతలందరూ ఆమె తననే వరించాలని ఆశ పెట్టుకున్నారు. విష్ణువు మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా ఓ మూల నిల్చొని ఉన్నాడు. లక్ష్మీదేవి ఉత్తమ గుణాలున్న వారినే వరించాలని సంకల్పించుకుంది. అక్కడ ఉన్న దేవతలకు ఏదో ఒక లోపం కనిపిస్తూనే ఉంది. కొందరిలో గొప్ప తపశ్శక్తి ఉంది. కాని కోపాన్ని నిగ్రహించే శక్తి వారిలో కనబడలేదు. కొందరిలో గొప్ప జ్ఞానం ఉంది. కాని వారు ఏదో ఒక సమస్యలో చిక్కుకొని ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. కొందరిలో గొప్ప జ్ఞానం ఉంది. కాని వారు ఏదో ఒక సమస్యలో చిక్కుకొని ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. కొందరకి భక్తి ఉన్నదే కాని కరుణ ఏకోశాన కానరాలేదు. కొందరిలో త్యాగగుణం ఉంది. కాని త్యాగం చేయడానికి వారికి స్వాతంత్ర్యం లేదు. ఇలా ఆలోచించి సమస్త గుణాలకు నిలయమై ఉన్న విష్ణువు మెడలో పూలమాల వేసి ఆయనను వరించడంతో లక్ష్మీ నారాయణులయ్యారు.

**- కాయల నాగేంద్ర**

ఆధ్యాత్మికం

# అమ్మకి.. ఆరోగ్యంగా ..

కడుపుతో ఉన్నప్పుడు సాధారణంగానే నీరసంగా అనిపిస్తుంటుంది. దీనికి తోడు ఏవేవో రుచులు తినాలనిపిస్తుంది. ఆరోగ్యకరమైనవైనా కొన్ని సహించవు. అలాగని అశ్రద్ధ వహిస్తే ఆమెకే కాదు. కడుపులోని బిడ్డకీ పోషకాలు అందవు. మరెలా.. వీటిని ప్రయత్నించేయండి.

● తాజా పండ్లు కావాల్సిన పోషకాలను అందివ్వమే కాదు.. నీరసాన్నీ తరిమేయగలవు. అరటి, యాపిల్, ఆరెంజ్.. అన్నింటినీ కొద్దికొద్దిగా సలాడ్‌లా చేసుకొని తీసుకోండి. ఒకటే తింటున్నా మన్న భావన ఉండదు. కాసత్త మిరియాలపొడి కానీ తేనె కానీ జతచేస్తే అదనపు రుచి కూడా.

● పెరుగు నుంచి పోషకాలే కాదు క్యాల్షియం, ప్రోబయాటిక్స్ అందుతాయి. ఈ సమయంలో ఏర్పడే అజీర్తికీ



చక్కని మందు, బెర్రీస్, మామిడి, స్ట్రాబెర్రీ ఇలా నచ్చినవి తెచ్చేసుకొని మిక్సీ పట్టుకొని తీసుకోండి. తాజాగానూ ఉంటుంది. అనారోగ్య సమస్య ఉండదు.

● కడుపుతో ఉన్నప్పుడు ప్రతి చిన్న వాసనా ఇట్టే తెలుసిపోతుంది. సగం ఆహారంపై విరక్తికి ఇదీ కారణమే! అయిష్టం కలుగుతోన్న జాబితాలో పాలు ఉన్నాయా? క్యాల్షియం అందాలంటే పాలు తీసుకోక తప్పదు. కాబట్టి, దానిలో తేనె, వేయించిన నట్స్ పొడి, పండ్లు.. ఇలా ఏవో ఒకటి కలుపుకొని తాగి చూడండి. రుచికి రుచి.. ఆరోగ్యానికి ఆరోగ్యం. ● టిఫిన్, ఆహారం.. అరగడానికి సమయం పడుతుంది. చిరుధాన్యాలతో చేసిన అటుకుల్లాంటివి దొరుకుతున్నాయి. వీటిని నేరుగానో, కాస్త నూనెలేకుండా వేయించో, పాలల్లో వేసుకొనో తింటే సరి. నట్స్, సీడ్స్, డ్రై ఫ్రూట్స్‌తో చేసిన ట్రయల్ మిక్స్‌లూ దొరుకుతున్నాయి. వీటిని పాలతో కలిపి తీసుకున్నా మంచిదే.

● ఈ సమయంలో కూరగాయలు, ఆకుకూరల్ని ఎక్కువగా తీసుకోవాలి. ఏదైనా ఒక ఆకుకూర, రెండు మూడు కూరగాయలు కలిపి సూప్‌లా చేసుకొని తీసుకున్నా సరే. పొట్ట బరువనిపించదు. విటమిన్లూ అందుతాయి. అరుగుదల సమస్యా ఉండదు. ❑

# అలా బౌలింగ్‌చేస్తే కెప్టెన్సీ వదిలేస్తా

## సిఎస్కే బౌలర్లకు ధోనీ హెచ్చరిక

**చెన్నై:** సుదీర్ఘ విరామం తర్వాత సొంతగ్రౌండ్‌లో బరిలోకి దిగిన సిఎస్కే బ్యాటర్లు చెలరేగి ఆడటంతోనే విజయం సాధించింది. భారీ స్కోరుచేసినా బౌలర్లు ఆకట్టుకోలేకపోవడంతో ఎల్ఎస్జీపై కేవలం 12 పరుగుల తేడాతో గెలిచి హమ్మయ అని ఊపిరి పీల్చుకుంది. అయితే మ్యాచ్‌లో పేసర్ల తీరుపై కెప్టెన్‌ధోనీ అసంతృప్తి వ్యక్తంచేసాడు. తరచుగా ఎక్స్‌ట్రాలు ఇస్తుండటంపై బౌలర్లకు కెప్టెన్ సీరియస్ వార్నింగ్ ఇచ్చాడు. చేపాక్ వేదికగా లక్నోతో జరిగినమ్యాచ్‌లో బౌలర్లు ఏకంగా 13 వైడ్లు, మూడు నోబాల్స్‌వేసారు. ఈ మూడు నోబాల్స్‌ను తుషార్‌పాండే వేసాడు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ రెండు మ్యాచ్‌లు ఆడిన చెన్నై 17 వైడ్లు, ఏడు నోబాల్స్‌వేయడం గమనార్హం. బౌలర్లు వైడ్లు, నోబాల్స్‌వేయడం ధోనీకి ఆగ్రహం రప్పించింది. మ్యాచ్ అనంతరం మహీ మాట్లాడుతూ బౌలర్లు సరిగ్గా బౌలింగ్‌చేయకపోతే తాను జట్టునుంచి బయటకు వెళ్తానని హెచ్చరించాడు. ఫాస్ట్‌బౌలింగ్‌లో మెరుగవ్వాలని పరిస్థితులకు అనుగుణంగా బౌలింగ్‌చేయాలని ప్రత్యర్థి బౌలర్లు ఏంచేస్తున్నారో గమనించడం ముఖ్యం అని ధోనీ చెప్పాడు. బౌలర్లు నోబాల్స్, లేదా ఎక్స్‌ట్రాలు వేయవద్దు. లేదంటే వాళ్ల కొత్తకెప్టెన్‌కింద ఆడాల్సి ఉంటుంది. ఇది నారెండో వార్నింగ్. ఆ తర్వాత నేను వైదొలుగుతాను. మేం అన్నిపరుగులుచేయడానికి పిచ్ బాగుంటమే కారణం అని ధోనీ తెలిపాడు. స్లో ఓవర్‌రేటింగ్‌కారణంగా కెప్టెన్‌పై ఓమ్యాచ్ నిషేధం పడే అవకాశం ఉండటంతో కొత్తకెప్టెన్‌కింద ఆడాల్సి ఉంటుంది జాగ్రత్త అని మిస్టర్‌కూల్ తన బ్యాటర్లను హెచ్చరించాడు.



# వాంఖడే స్టేడియంలో ఒక సీటుకు ధోనీపేరు

**ముంబయి:** సిఎస్కే కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీకి అరుదైన గౌరవం లభిస్తోంది. ముంబయి క్రికెట్ అసోసియేషన్ టీమిండియా మాజీ క్రికెటర్ అయిన ధోనీకి ఈ అపూర్వ గౌరవం ఇస్తోంది. 12 ఏళ్లక్రితం శ్రీలంకతోజరిగిన వన్డేప్రపంచకప్ ఫైనల్ స్మారకార్థం స్టాండ్స్‌లోని ఒక సీటుకు ధోనీ పేరుపెట్టాలనినిర్ణయించింది. 91 పరుగులు నాటౌట్‌గా నిలిచిన ధోనీ సిక్సర్‌తో విన్నింగ్‌షాట్‌కొట్టి 28 ఏళ్ల నిరీక్షణకు తెరదించాడు. శ్రీలంకతో ఫైనల్‌లో దోనీ కొట్టిన విన్నింగ్ షాట్ సిక్స్ స్టేడియంలో ఒకసీటుపై పడింది. ఆ సీటుకు ఇపుడు ధోనీపేరుపెట్టాలని ఎంసిఎ నిర్ణయించినట్లు ముంబయి క్రికెట్‌సంఘం అద్యక్షుడు అమోల్‌ఖేల్ వెల్లడించారు. వాంఖడే స్టేడియంలో కొన్ని స్టాండ్స్‌కు ఇప్పటికే సచిన్ గవాస్కర్, విజయ్ మర్చంట్‌లపేర్లు ఉన్నాయి. ప్రస్తుతం క్రికెట్‌చరిత్రలోనే తొలిసారి వినూత్నంగా సీటుకు ధోనీ పేరుపెడుతున్నారు.

# వెన్నునొప్పి బ్యాటర్‌కు సర్జరీ



**ముంబయి:** భారతక్రికెటర్ శ్రేయస్ అయ్యర్ సర్జరీకి మొగ్గుచూపించాడు. గత కొంతకాలంగా వెన్నునొప్పితో బాధపడుతున్న ఈ మిడిలార్డర్ బ్యాటర్ ఐసిసి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆడాలనే తలంపుతో సర్జరీకి దూరంగా ఉండాలని భావించాడు. కానీ ఫిట్‌నెస్ సాధించేక్రమంలో నొప్పి తీవ్రత పెరగడంతో శాశ్వత పరిష్కారంగా నర్జరీచేయించుకోవాలని ఆతడు నిర్ణయించుకున్నాడు. దాంతోకనీసం మూడునెలలు ఆటకి శ్రేయస్ అయ్యర్ దూరం కానున్నాడు. ఐపిఎల్ 2023కి దూరం అయిన అయ్యర్ సర్జరీ కారణంగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌కుసైతం దూరం అవుతోంది. ఈ ఏడాదిచివరిలో భారత్ వేదికగానే వన్డేప్రపంచకప్ 2023 జరుగుతుంది. అప్పటికి పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్‌సాధించాలనేది అయ్యర్ టార్గెట్‌గా కనిపిస్తోంది. ఇంగ్లండ్ వేదికగా జూన్ 7నుంచి 11వరకూ భారత్‌ఆస్ట్రేలియా మధ్య డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే గాయంతో జస్‌ప్రీత్‌బుమ్రా యాక్సిడెంట్‌కారణంగా రిషబ్‌పంత్ డబ్ల్యుటిసికి ఫైనల్‌కు దూరం అయిన సంగతి తెలిసిందే. ఐపిఎల్ గతసీజన్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ జట్టుకు శ్రేయస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈసారి దూరం కావడంతో కెప్టెన్సీని నితీష్‌రాణాకు అప్పగించారు. ఇప్పటికే ఒక మ్యాచ్‌లో ఆడిన కోల్‌కత్తా టీమ్ ఏడు పరుగుల తేడాతో డక్వర్త్‌లూయిస్ పద్ధతిలో పంజాబ్‌కింగ్స్‌చేతిలో ఓడిపోయింది. ఆదివారం గుజరాత్ టైటాన్స్‌తో అహ్మదాబాద్ వేదికగా కోల్‌కత్తా ఆడుతుంది.



# ఐపిఎల్ కామెంటేటర్‌కు కరోనా

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో వ్యాఖ్యాతగా ఉన్న భారత మాజీ క్రికెటర్ ఆకాశ్‌చోప్రా కరోనా బారినపడ్డాడు. హిందీ కామెంట్రీ ప్యానెల్‌లో ఉన్న ఆకాశ్ తనకు కరోనా పాజిటివ్ వచ్చినట్లు మంగళవారం వెల్లడించాడు. దాంతో కొన్ని రోజులు కామెంట్రీకి దూరంగా ఉంటున్నట్లు తెలిపాడు. ఐపిఎల్ హిందీ కామెంట్రీ ప్యానెల్‌లో జహీర్‌ఖాన్, సురేష్‌రైనా, వీరేంద్ర సెహ్వాగ్, అనిల్‌కుంబ్లే, రాబిన్ ఊతప్ప, ఆర్పీసింగ్; పార్థీవ్‌పటేల్ తదితర భారత మాజీ క్రికెటర్లు ఉన్నారు. వీరు ఆకాశ్‌చోప్రాతోకలిసి ఐపిఎల్ మ్యాచ్‌లకు కామెంట్రీ చెపుతున్నారు. కరోనా స్వల్ప లక్షణాలుకనిపించడంతో టెస్టులుచేయించుకోగా పాజిటివ్ వచ్చినట్లు ఆకాశ్ వెల్లడించగానే ప్యానెల్‌లోని మాజీ క్రికెటర్లలో టెన్షన్ బయల్దేరింది. నేటిమ్యాచ్ ఢిల్లీ, గుజరాత్ జట్లమధ్యజరుగుతోంది. ఈమ్యాచ్‌లో కామెంటేటర్‌గా ఆకాశ్ వ్యవహరించాలి. కానీ కొన్నిరోజులపాటు ప్యానల్‌నుంచి ఆతడు తప్పుకున్నాడు.



# ఐపిఎల్‌లో ఆర్సీబీనుంచి రజత్‌పటీదార్ ఔట్

**బెంగళూరు:** ఐపిఎల్ 2023లో ఫీల్డింగ్‌చేస్తూ మోకాలి గాయంతో న్యూజిలాండ్‌కువెళ్లిపోయిన కేన్ విలియమ్సన్ తరహాలోనే ఇపుడు ఆర్సీబీ జట్టులో స్టార్‌ప్లేయర్‌రజత్‌పటీదార్ సీజన్‌నుంచి తప్పుకుంటున్నాడు. ఆర్సీబీ ఈ సమాచారం తన అధికారిక ట్విట్టర్‌లో వెల్లడించింది. కోలుకోడానికి కనీసం మరో రెండు నెలలసమయం పడుతుందని, అందువల్ల ఐపిఎల్‌నుంచి తప్పుకున్నట్లు వెల్లడించింది. కాలిమడమ గాయం కారణంగదా రజత్‌పటీదార్ ఐపిఎల్ 2023నుంచి తప్పుకున్నాడు. ఆతడు త్వరగా కోలుకోవాలనిమేం ఆకాంక్షిస్తున్నామని, గాయం నుంచి త్వరగా కోలుకునేందుకు ఆతడికి మేం సహకరిస్తామని, పటీదార్‌స్థానంలో ఎవరిని తీసుకోవాలన్నది కోచ్‌మేనేజ్‌మెంట్ ఇంకా నిర్ణయించలేదని ఆర్సీబీ ట్వీట్‌చేసింది. గత ఏడాది ఐపిఎల్‌లో రజత్ పటీదార్‌మెరిశాడు. తనకు వచ్చిన ప్రతి అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకున్నాడు. గత ఏడాదిజరిగిన ఎలిమినేటర్‌మ్యాచ్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌పై రికార్డుస్థాయిలో సెంచరీచేసాడు. 2022 ఐపిఎల్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన పటీదార్ 333 పరుగులుచేసాడు. ఈ ఏడాది దేశవాళీ టోర్నీలోనూ పటీదార్ మంచి ట్యాలెంట్‌చూపించాడు. సూపర్‌ఫామ్‌లో ఉన్న ఆతడు గాయంతో టోర్నీకి దూరం కావడం విచారకరం. ఆర్సీబీకి ఆసీస్‌స్టార్‌పేసర్ జోష్‌హేజిల్‌వుడ్‌కూడా గాయంతో ఇబ్బందిపడుతున్నాడు. ఆతడు ఆరంభ మ్యాచ్‌లకు దూరం అయ్యాడు.



# వెయిట్‌లిఫ్టర్ సంజితా చానుపై నిషేధం

**న్యూఢిల్లీ:** భారత వెయిట్ లిఫ్టర్, కామెన్వెల్త్‌గేమ్స్ చాంపియన్ సంజితా చానుకు ఎడిఎ షాక్ ఇచ్చింది డోపింగ్ టెస్టులో విఫలం కావడంతో ఆమెపై నాలుగేళ్లపాటు నిషేధం విధిస్తూ నిర్ణయం ప్రకటించింది. భారత వెయిట్‌లిఫ్టింగ్‌సమాఖ్య అధ్యక్షుడు సహదేవ్ యాదవ్‌ధృవీకరించారు. నాడా నిర్ణయంతో సంజితాకు భారీ షాక్ తగులుతోంది. జాతీయ క్రీడల్లో వెండిపతకం గెలిచిన ఆమెనుంచి మెడల్ వెనక్కి తీసుకుంటున్నారు. గత ఏడాదినిర్వహించిన డోపింగ్ టెస్టులో సంజిత పట్టుబడిన విషయం తెలిసిందే. ఆమెనుంచి సేకరించిన శాంపిల్స్‌లో నిషేధిత అనబాలిక్‌స్టెరాయిడ్ డ్రోస్టానోలోన్ మెటాబొలైట్ ఆనవాలు లభించింది. నేషనల్‌గేమ్స్ ఈ సందర్భంగా టెస్టునిర్వహించారు. 49 కిలోల విభాగంలో పోటీపడిన సంజిత రజతం గెలిచింది. ఇపుడు ఆమెను దోషిగా తేలుస్తూ నాడా నిషేధం విదించడంతో ఆమెపతకం వదులుకుంటున్నది. అంతేకాక నాలుగేళ్లపాటునిషేధం కూడా భరించాల్సి ఉంది. గ్లాస్గో కామన్వెల్త్ క్రీడలు 2014లో 48 కిలోల విభాగంలో సంజిత స్వర్ణం గెలిచింది. 2018లో గోల్డ్‌కోస్ట్‌గేమ్స్‌లో 53 కిలోల విభాగంలో ఛాంపియన్‌గా నిలిచింది. కాగా తనపై నిషేధం నేపథ్యంలోసంజితా చాను ఇంతవరకూ స్పందించలేదు.



95 యేళ్ల వృద్ధురాలే కానీ గొప్ప అథ్లెట్.. వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఇండోర్ చాంపియన్‌షిప్స్- 2023లో గోల్డ్ మెడల్ సాధించిన ఆమెకు న్యూఢిల్లీ విమానాశ్రయంలో మంగళవారం ఘనస్వాగతం పలికిన అభిమానులు

# జిడిపి అంచనాలకు ప్రపంచబ్యాంకు కత్తెర..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: ఏప్రిల్ 1** నుంచి ప్రారంభమైన నూతన ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థికం నెమ్మదిస్తుందని ప్రపంచ బ్యాంకు తాజా అంచనాల్లో ప్రకటించింది. అధిక ద్రవ్యోల్బణం కారణంగా డిమాండ్ తరుగుదల ఇందుకు ప్రధాన కారణంగా పేర్కొంది. ఈ క్రమంలో కొత్త యేడాది భారత ఆర్థిక వ్యవస్థలో వృద్ధి 6.3 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది. ఇదే క్రమంలో ప్రస్తుత ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తున్న ద్రవ్యోల్బణం 6.6శాతం నుంచి 5.2శాతానికి తగ్గుతుందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. అలాగే కరెంట్ ఖాతా లోటు 5.2శాతంగా ఉంటుందని వెల్లడించింది. ఆర్థిక సర్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 6.5శాతం వృద్ధిని అంచనా వేయగా, ఆర్‌బిఐ మాత్రం 2024కి వృద్ధి అంచనాలను 6.4శాతానికి పరిమితం చేసింది. ఇదే క్రమంలో ప్రముఖ రేటింగ్స్ సంస్థ క్రిసిల్ ప్రపంచ స్థూ ఆర్థిక వ్యవస్థలో ఉన్న సవాళ్ల వాతావరణం కారణంగా 2024 నూతన ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 6శాతంగా ఉండవచ్చని అంచనా వేసింది. తాజా ప్రకటనకు ముందు ప్రపంచ బ్యాంకు భారత జిడిపి వృద్ధిరేటు 6.6శాతంగా ఉంటుందని అంచనా వేసింది. అయితే మారుతున్న మైక్రో మ్యాక్రో ఎకనమిక్ కారణాల దృష్ట్యా దానికి 30 బేసిస్ పాయింట్ల మేర తగ్గింది. 6.3శాతానికి పరిమితం చేసింది. పెరుగుతున్న రుణ ఖర్చులు, నెమ్మదిగా ఆదాయ వృద్ధి వంటి కారణాలు ప్రైవేట్ వినియోగ వృద్ధిపై ప్రభావం చూపుతుందని ప్రపంచ బ్యాంకు తన రిపోర్టులో పేర్కొంది. కరోనా మహమ్మారి సంబంధిత ఆర్థిక సహాయ చర్యలను ఉపసంహరించుకున్నందున ప్రభుత్వ వినియోగం నెమ్మదిగా పెరుగుతోందని అంచనా వేసింది. మొత్తానికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పాటు భారత ఆర్థికవ్యవస్థ నెమ్మదించడాన్ని చూడవచ్చని తాజా రిపోర్టులు చెబుతున్నాయి.




# టాప్ గేర్‌లో ఆటోమొబైల్ రిటైల్ సేల్స్

**బెంగళూరు, ఏప్రిల్ 4:** ఈ యేడాది మార్చి నెలలో దేశీయ వాహన పరిశ్రమలో వాహనాల రిటైల్ అమ్మకాలు 14 శాతం పెరిగి 20లక్షల యూనిట్లకు చేరుకున్నాయని డీలర్ల సమాఖ్య ఫాడా తెలిపింది. పండుగ డిమాండ్‌తో పాటు కొత్త ఉద్గార నిబంధనల అమలు నేపథ్యంలో కొనుగోళ్లు పుంజుకున్నాయి. ఫాడా గణాంకాల ప్రకారం, టూ-వీలర్లు 12శాతం, త్రీ-వీలర్లు 69 శాతం, ప్యాసింజర్ వాహనాలు 14శాతం, వాణిజ్య వాహనాలు 10శాతం పెరిగాయి. ట్రాక్టర్ అమ్మకాలు మాత్రమే 4శాతంతో సింగిల్ డిజిట్ వృద్ధిని నమోదు చేసింది. సమీక్షించిన నెలలో మొత్తం రిజిస్ట్రేషన్లు 2022లో 17,92,802 వాహనాలతో పోలిస్తే గత నెల 13.89శాతం పెరిగి 20,41,847 యూనిట్లకు చేరుకున్నాయి. గత నెల ట్రాక్టర్లు మినహా అన్ని విభాగాల్లో వాహనాల అమ్మకాలు రెండంకెల స్థాయిలో పెరిగాయి. ఈ యేడాది ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు కొనసాగడం, ఎలక్ట్రానిక్ పరికరాల కొరత, కొత్త ఉద్గార నిబంధనల కారణంగా పెరిగే ధరలు పరిణామాలమధ్య అమ్మకాలు సింగిల్ డిజిట్‌కి పరిమితం అయ్యే అవకాశాలు ఉన్నాయని ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా చెప్పారు. ఈ యేడాది వాతావరణ మార్పుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో అమ్మకాలు నెమ్మదించవచ్చని ఫాడా అభిప్రాయపడింది. ఇప్పటికే మార్చిలో పడిన అకాల వర్షాలు, వడగళ్ల వాన వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వాహన విక్రయాలు ప్రతికూలప్రభావాన్ని ఎదుర్కొన్నాయని మనీష్ రాజ్ పేర్కొన్నారు.



# ఆపిల్ దారిలోనే వాల్‌మార్ట్

**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** ప్రపంచంలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన యుఎస్ సంస్థలు ఒకదాని తర్వాత మరొకటి ఉద్యోగుల తొలగింపులను ప్రకటిస్తున్నాయి. నెలలు గడిచేకొద్దీ ఈ లిస్టులో కొత్త వారి పేర్లు వచ్చి చేరుతున్నాయి కానీ పరిస్థితుల్లో మాత్రం ఎలాంటి మార్పులు రావడం లేదు. ఈ క్రమంలో మాంద్యం ముప్పు మధ్య ఆపిల్, వాల్‌మార్ట్ తాజా తొలగింపులపై కీలక ప్రకటన చేశాయి. అమెరికాకు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం వాల్‌మార్ట్ తమ కేంద్రాలలో పనిచేస్తున్న 2వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించాలని ప్లాన్ చేస్తోంది. ఆన్‌లైన్ కస్టమర్ల అవసరాలకు మెరుగైన సేవలందించేందుకు కంపెనీ తన కార్యకలాపాలను సర్దుబాటు చేయాలని యోచిస్తోందని పేర్కొంది. టెక్సాస్‌లోని ఫోర్ట్ వర్త్‌లో వెయ్యి మంది ఉద్యోగులను, పెన్సిల్వేనియాలో 600 మందిని, ఫ్లోరిడాలో 400 మందిని, న్యూజెర్సీలో దాదాపు 200 మంది ఉద్యోగులను వాల్‌మార్ట్ తొలగించనున్నట్లు తెలుస్తోంది. కంపెనీ గత నెల రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ త్వరలో పెద్ద తొలగింపులను చూడబోతున్నట్లు వెల్లడించింది. అయితే తొలగింపుల వల్ల ప్రభావితమైన ఉద్యోగులకు సంస్థలో ఇతర పాత్రలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని కంపెనీ నొక్కి చెప్పింది. జనవరితో ముగిసిన నాలుగో త్రైమాసికంలో కంపెనీ అంతర్జాతీయ వ్యాపార నిర్వహణ ఆదాయం ఏకంగా 72శాతం తగ్గి 300 మిలియన్ డాలర్లకు పడిపోవడంతో కంపెనీ దిద్దుబాటు చర్యలను ప్రారంభించింది. గ్లోబల్ అనిశ్చిత పరిస్థితుల కారణంగా ఐఫోన్ తయారీదారు ఆపిల్ కూడా తన వర్క్‌ఫోర్స్‌ను తగ్గించుకోవడానికి సన్నాహాలు ప్రారంభించింది. కంపెనీ తన కార్పొరేట్ రిటైల్ టీమ్‌లలోని కొన్ని స్థానాల నుంచి ఉద్యోగులను తొలగించబోతున్నట్లు తాజాగా వెల్లడైంది. అయితే వాస్తవంగా కంపెనీలో ఎంత మంది ఉద్యోగులను తొలగించారనే వివరాలు స్పష్టంగా వెల్లడికాలేదు. ఆపిల్ తాజా చర్యలను తొలగింపుల కంటే క్రమబద్ధీకరించే ప్రయత్నంగా చూస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా స్టోర్ల నిర్వహణను మెరుగుపరచడానికి రూపొందించబడ్డాయని కంపెనీ చెబుతోంది.




# పెట్రో ఉత్పత్తులపై విండ్ ఫాల్ టాక్స్ రద్దు

**ముంబై, ఏప్రిల్ 4:** చమురు ఉత్పత్తి దేశాలు ఆకస్మాత్తుగా తీసుకున్న నిర్ణయంతో ఉత్పత్తిపై విధిస్తున్న విండ్‌ఫాల్ టాక్స్‌ను తొలగించింది. దీనికి ముందు టన్నుకు రూ.3,500 చొప్పున చమురుపై పన్నును కేంద్రం వసూలు చేసింది. డీజిల్‌పై విండ్‌ఫాల్ పన్నును లీటరుకు గతంలో ఉన్న ఒక రూపాయి నుంచి 50 పైసలకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. పెట్రోలియం, ఎటిఎఫ్‌పై విండ్‌ఫాల్ పన్నును పూర్తిగా తొలగిస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. చమురు కంపెనీలు ఊహించని విధంగా భారీ లాభాలను ఆర్జించినప్పుడు విండ్‌ఫాల్ పన్నును కేంద్రప్రభుత్వం విధిస్తుంది. జులైలో కంపెనీలకు అధిక లాభాలు వస్తున్న తరుణంలో ఈ పన్నును విధించింది. బ్రెంట్ క్రూడాయిల్ ధరలను అనుకరిస్తూ జులై 2022లో ముడి చమురుపై విండ్‌ఫాల్ పన్నులు టన్నుకు 23,250రూపాయలుగా అప్పట్లో కేంద్ర ప్రభుత్వం వసూలు చేసింది. ఆ తర్వాత మార్చి 21, 2023న దానిని టన్నుకు రూ.3,500కి తగ్గించింది. అయితే తాజాగా ఒపెక్ దేశాల కూటమి ఉత్పత్తిని తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో సోమవారం చమురు ధర దాదాపు 6శాతం పెరిగి బ్యారెల్‌కు 84.58 డాలర్లకు చేరుకుంది. గత సంవత్సరం రెండవ అర్ధభాగంలో భారత్ బ్యారెల్ చమురును 73.74 డాలర్ల శ్రేణిలో కొనుగోలు చేసింది. ప్రస్తుతం నిపుణుల అంచనా ప్రకారం రానున్న కాలంలో చమురు బ్యారెల్ ధర 100 డాలర్లకు చేరుకుంటుందని తెలుస్తోంది. ఇప్పటికే ద్రవ్యోల్బణం మొండిగా కొనసాగుతున్న తరుణంలో పెరుగుతున్న చమురు ధరలు పరిస్థితులను మరింత క్లిష్టతరంగా మారతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# వాణిజ్యం

# ఐపిఒకు మ్యాన్‌కైండ్ ఫార్మా!

**ముంబై, ఏప్రిల్ 4:** అమ్మకాలపరంగా దేశంలో నాలుగవ అతిపెద్ద ఔషధ సంస్థ. 2022 ఆర్థిక సంవత్సరానికి అమ్మకాల పరిమాణంలో రెండవ అతిపెద్దదిగా రికార్డు సృష్టించింది. తాజాగా కంపెనీ ఈ నెలలో తన ఐపిఒను మార్కెట్లోకి తీసుకొస్తోందని సమాచారం ఉన్నట్లు కూడా తెలిపింది. ఈ క్రమంలో కంపెనీ దాదాపు రూ.4,200 కోట్ల నుంచి రూ.4,700 కోట్లను ఐపిఒ ద్వారా సమీకరించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఈ ప్లాన్ ఆచరణలోకి వచ్చినట్లయితే 2020లో గ్లాండ్ ఫార్మా చేపట్టిన రూ.6,480 కోట్ల ఐపిఒ తర్వాత ఈ విభాగంలో అతిపెద్దదిగా నిలవనుంది. ఢిల్లీకి చెందిన ఫార్మా మేజర్ గతంలో సెప్టెంబర్ 2022లో సెబీకి తన ఐపిఒకు సంబంధించిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ పేపర్లను దాఖలు చేసింది. ప్రస్తుతం మ్యాన్‌కైండ్ ఫార్మా ప్రైవేట్ ఈక్విటీ సంస్థ క్రిస్ కేపిటల్, కేపిటల్ ఇంటర్నేషనల్ మద్దతుతో కొనసాగుతోంది. కంపెనీకి చెందిన మ్యాన్‌ఫోర్స్ కండోమ్‌లు, ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్ ప్రీగా న్యూస్ ఎమర్జెన్సీ కాంట్రాసెప్టివ్ బ్రాండ్ అన్‌వాంటెడ్-72 మార్కెట్లో చాలా పాపులర్ అయ్యాయి. పైగా మ్యాన్‌ఫోర్స్ అత్యధికంగా అమ్ముడైన కండోమ్ బ్రాండ్‌గా నిలిచింది. ప్రస్తుతం కంపెనీ వేగంగా వృద్ధి చెందుతోంది. అయితే ఐపిఒ వార్తలపై ఇప్పటి వరకు కంపెనీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. మ్యాన్‌కైండ్ ఫార్మాను రమేష్ జునేజా స్థాపించారు. సంస్థ 1995లో ఫుల్లీ ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ కంపెనీగా అవతరించింది. కంపెనీ దీర్ఘకాలిక, తీవ్రమైన చికిత్సా రంగాల్లో మెడికల్ ఫార్ములేషన్లను అభివృద్ధి, తయారీ, మార్కెటింగ్ చేయడంలో వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఇదే క్రమంలో కన్స్యూమర్ హెల్త్‌కేర్ ఉత్పత్తులను కూడా మార్కెట్లోకి తీసుకొచ్చింది. 2022 ఆర్థిక సంవత్సరం లెక్కల ప్రకారం కంపెనీ మొత్తం ఆదాయంలో దాదాపు 97.60 శాతం దేశీయ మార్కెట్ల నుంచి వస్తోంది.




# మహావీర్ జయంతికి మార్కెట్లు క్లోజ్

**ముంబై, ఏప్రిల్ 4:** ఏప్రిల్ 4న దేశీయ స్టాక్ మార్కెట్లకు మహావీర్ జయంతి సందర్భంగా సెలవు ప్రకటించడం జరిగింది. ఈ క్రమంలో బాంబే స్టాక్ ఎక్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్‌లు మూతపడ్డాయి. అయితే దేశంలోని ప్రముఖ కమోడిటీ ఎక్ఛేంజ్ ఎంసిఎక్స్ కూడా మొదటి ట్రేడ్ సెషన్ కోసం మూసివేయబడింది. కానీ సాయంత్రం 5 గంటలకు రెండవ సెషన్ కోసం తెరవబడింది. వారాంతపు సెలవును పరిగణలోకి తీసుకుంటే 2023 సంవత్సరంలో దేశీయ స్టాక్ మార్కెట్లు 12 రోజుల పాటు సెలవులను కలిగి ఉన్నాయి. ఈ క్రమంలో ఏప్రిల్ నెలలోని సెలవులను గమనించినట్లయితే బిఎస్‌ఇ వెబ్‌సైట్ ప్రకారం ఏప్రిల్ 4న మహావీర్ జయంతి, ఏప్రిల్ 7న గుడ్‌ఫ్రైడే, ఏప్రిల్ 14న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్రేడింగ్ నిలిపివేయబడుతుంది. ఇవి కాకుండా వారాంతపు సెలవుల్లో కూడా మార్కెట్లు అందుబాటులో ఉండవని ఇన్వెస్టర్లు గమనించాలి. ఈ వారం స్టాక్ మార్కెట్లు చాలా ఓలటాలిటీని ఎదుర్కో నున్నాయి. సోమవారం మార్కెట్లు ప్రారంభానికి ముందుగానే ఒపెక్ దేశాలు తమ క్రూడాయిల్ ఉత్పత్తిని తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో ఆ ఒత్తిడి కనిపించింది. ఇప్పటికే ఉన్న ద్రవ్యోల్బణం ఒత్తిళ్లు, వడ్డీరేట్ల పెంపు వల్ల కొనసాగుతున్న ఆందోళనలకు ఈ నిర్ణం ఆజ్యం పోసింది. దీనికి తోడు రిజర్వ్ బ్యాంకు ఎంపిసి సమావేశాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో వడ్డీరేట్ల పెంపు ప్రకటర ఉంటుందా? లే ఈసారికి రేట్ల పెంపును సభ్యులు వాయిదా వేస్తారా అనే ప్రకటన కోసం మార్కెట్లు ఎదురుచూస్తున్నాయి. ఈ క్రమంలో ఇన్వెస్టర్లకు ఈ వారం పెట్టుబడులు ప్రయాణం కొంత ఆందోళనకరంగానే ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.